# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

**శనివారం, జనవరి 25, 2014**

**13 వ శా. స. XII – III సమావేశం, వాల్యూం -- VIII నంబరు -- 2**

**శక సంవత్సరం – 1935, మాఘం – 5**

**SATURDAY, THE 25th JANUARY, 2014**

**13 L.A. XII - III SESSION, VOL— VIII No. - 2**

**5 - Magha, 1935 - S.E.**

#


శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి ఆర్. వనితా రాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా.( శ్రీమతి) వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవ రావు<br>శ్రీ కె. వెంటేశ్వర రావు<br>శ్రీ డి. జగన్ మోహన్ రావు<br>శ్రీ బి. ప్రభాకర రావు<br>శ్రీమతి కె. భారతి<br>శ్రీమతి డి. విజయ కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(12వ సమావేశపు మూడవ సమావేశము : ఇరవైయ్యొకటవ రోజు)**

**శనివారము, జనవరి 25, 2014**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (కొనసాగింపు)

-------

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**శనివారం, జనవరి 25, 2014**

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(సభ ప్రారంభమైన వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు పోడియం వద్దకు చేరుకొని " జై సమైక్యాంధ్ర.. జై జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలను చేయసాగారు)

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి : (మైక్ లేకుండా) చూడండి సార్ మేము అడిగేదే వాళ్లు అడుగుతున్నారు. మేము రూల్-77 క్రింద చాలా ముందుగా నోటీసు ఇచ్చాము, దాని పైన ఇంతవరకు సమాధానమివ్వలేదు.

MR.SPEAKER: I will consider that. It is under consideration I will tell you. వాయిదా తీర్మానాలు

1. "సమైక్యాంధ్ర, తెలంగాణా ఉద్యమాల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చర్చను కోరుతూ శ్రీ ఎస్.సోమ గారిచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది."

2. "రాష్ట్ర విభజన బిల్లుపై సభ్యుల అభిప్రాయం కోరూతూ వెంటనే ఓటింగ్ నిర్వహించడం గురించి శ్రీమతి వై.ఎస్.విజయమ్మగారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైంది ".

(పోడియం వద్ద నున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు " తీర్మానాన్ని వెంటనే ప్రవేశ పెట్టాలి.. జై సమైక్యాంధ్ర.. జై జై సమైక్యాంధ్ర.. We want voting.. We want voting.. అంటూ నినాదాలను చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: Please go back to your seats. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

ఇతర సభ్యులు కూడా మాట్లాడాల్సి ఉంది, మీ పార్టీ తరపున కూడా మాట్లాడాల్సిన వారు ఉన్నారు. శాసన సభలో అనేక మంది ప్రతి రోజూ సమయం గురించి అడుగుతున్నారు. దయచేసి కూర్చోండి.

(పోడియం వద్ద నున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు " జై సమైక్యాంధ్ర.. జై జై సమైక్యాంధ్ర.. సభ్యుల హక్కులను కాపాడాలి.. అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి.. అంటూ నినాదాలను చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: Please go back to your seats. Your own party members have to speak on the subject. Every time they are asking for time.

(Interruptions)

Please go back to your seats. The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 9.04 am to meet again after 15 minutes.)

ఉ. 9.50/KV/DVL

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉ. 9.50కి సమావేశమైనది.
గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (కొనసాగింపు)**

MR.DEPUTY SPEAKER: Yes, Revanth Reddy Garu.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి (కొడంగల్)ః అధ్యక్షా, చరిత్ర గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చించుకోవాలన్నప్పుడు క్రీస్తు శకము, క్రీస్తు పూర్వము అని ప్రపంచ చరిత్రను మనం ప్రస్తావిస్తుంటాం. అయితే తెలంగాణ విషయంలో 1956 కంటే ముందు 1956 తరువాత అంటే హైదరాబాదు రాష్ట్రం గానీ, నిజాం పాలన గానీ అంతకంటే ముందు తెలంగాణ ప్రాంతంలో పాలన సాగించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఆధిపత్యాల మీద పోరాటం చేసిన వాళ్లందరినీ స్మరించుకోవలసిన అవసరమున్నది.

చరిత్ర అనేది గెలిచినవారు రాసుకునేది కాబట్టి గెలిచినవారు తమకు అనుకూలంగా చరిత్రను రాసుకోవడాన్ని మనం చరిత్రలో చూశాం. అయితే తెలంగాణ ప్రాంతంలో ఆధిపత్యం మీద పోరాటం చేసినవాళ్లు అమరవీరులయ్యారు తప్ప తమ స్వీయచరిత్రను రాసుకునే అవకాశం రాలేదు కాబట్టి తెలంగాణ ప్రాంతంలో పోరాటం చేసినవారు తెరమరుగై పోయారు తప్ప చరిత్రలో ఎక్కడ కూడా వారి గురించి లిఖించలేదు కాబట్టి ఈ సందర్భంగా కొన్ని వందల సంవత్సరాలు తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ ప్రజల హక్కుల కోసం, ఆధిపత్యాల మీద పోరాటం చేసిన వారిని ఈ సందర్భంగా భవిష్యత్ తరాల కోసమైనా మనం చర్చించుకోవలసిన అవసరమున్నది.

నేటి గురించి చర్చించుకోవాలంటే నిన్నటి కోసం వెతకాలి. వందల సంవత్సరాల అరాచకపు రాచరికాన్ని నియంతల పాలనను ఎదిరించి పోరాడిన అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత. అదే విధంగా, తెలంగాణ ప్రాంతంలో పురుషాధిక్య సమాజ విలువలను ధిక్కరించిన రాణి రుద్రమదేవి, ఢిల్లీకి బానిస కావడానికి నిరాకరించిన ప్రతాపరుద్ర చక్రవర్తి, మొగల్ అధికారాన్ని ధిక్కరించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, బ్రిటిష్ పాలకులను సవాలు చేసి ఉరికంభమెక్కిన మా ఆదిలాబాద్ ముద్దుబిడ్డ రాంజీ గౌడ్, జై జమీన్, జై జంగల్ నినాదంతో గోండులపై నిజాం రాజ్యాధికారం చెల్లదన్న కొమరం భీమ్, దేశ్‌ముఖ్‌ల అరాచకంపై నడుం బిగించి పోరాటం చేసిన మా ఆడపడుచు చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, దొడ్డి కొమరయ్య. రజాకారులపై అలుపెరగని పోరాటం చేసిన ఆదినారాయణరెడ్డి, భావప్రకటన స్వేచ్ఛకు ప్రాణమిచ్చిన షోయబుల్లాఖాన్, పత్రికా రచనల ద్వారా పోరాట స్ఫూర్తిని రగిల్చిన మా పాలమూరి ముద్దుబిడ్డ సురవరం ప్రతాప రెడ్డి రజాకారులను, నిజాం నవాబులను, ఢిల్లీ సర్కారును ఎదిరించి భూమి, భుక్తి, విముక్తి కోసం

నేలకొరిగిన వేలాది మంది రైతాంగ యోధులు, వందల ఏళ్ల అవిశ్రాంత తెలంగాణ పోరాటంలో ఏ ఆధిపత్యాన్నీ అంగీకరించని తెలంగాణ మట్టిబిడ్డలు నిజంగానే నిజంగానే తెలంగాణ మాదా అని, అనాదిగా అరుణారుణ వీరులకిది జయగానం. నిరంకుశ రాజరికం, దుర్భర దారిద్ర్యం, తీవ్రమైన అణచివేత, అమానుషమైన మత వివక్షల నడుమ దినదిన గండంగా జీవితాన్ని గడిపిన హైదరాబాదు సంస్థానంలోని ప్రజలు ఎన్నడూ అసహాయులుగా మిగిలిపోలేదు. పాలకవర్గంపై నిరసన, అణచివేతలకు ప్రతిఘటన, దౌర్జన్యాలపై తిరుగుబాట్లను అనేక రూపాలలో వ్యక్తం చేశారు.

చిన్న చిన్న నిరసనలతో ప్రారంభమై సాయుధ సమరం దాకా పరిణమించిన ఈ మహోజ్వల పోరాట చైతన్యానికి ఊపిరిలూదిన సంస్థలు, ఉద్యమాలు అనేకం. వాటి పాత్ర, అవి నిర్వహించిన కార్యక్రమాలు నిత్యస్మరణీయాలు. ఈ భూమి మీద చాలా తెలంగాణలున్నాయి. ఎక్కడైతే అన్యాయం, అణచివేత ఉంటుందో, ఎక్కడైతే దోపిడీ పరపీడన ఉంటుందో ఆ ప్రాంతాన్ని తెలంగాణగా పిలవొచ్చు. అన్ని రకాల ఆధిపత్యాల ధిక్కారమే ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని ఈ సందర్భంగా చెప్పుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది.

1956 కంటే ముందున్న చరిత్రను పరిశీలిస్తే నిజాం నవాబుల మీద, రజాకార్ల మీద సాయుధ పోరాటం చేసిన అమరుల గురించి చర్చించుకోవలసిన అవసరమున్నది. అదే విధంగా, స్టేట్ కాంగ్రెస్‌ను ఏర్పాటుచేసి స్టేట్ కాంగ్రెస్ ద్వారా రజాకార్ల పీడ విరుగడ కోసం ఎవరైతే పోరాటాలు చేసి సమన్వయం చేశారో వారందరి గురించి కూడా చర్చించుకోవలసిన అవసరమున్నది.

జాతీయ కాంగ్రెస్‌ను ఇక్కడ ప్రజలు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి సహకరించాల్సిందిగా స్టేట్ కాంగ్రెస్ విజ్ఞప్తి చేస్తే ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ గారి నాయకత్వంలో పనిచేస్తున్న జాతీయ కాంగ్రెస్ స్టేట్ కాంగ్రెస్‌కు గుర్తింపునివ్వడానికి నిరాకరించింది. దానికి ప్రధాన కారణం సంస్థానాధీశులు మా సహజ మిత్రులు, సంస్థానాధీశులపై పోరాటం చేసేవాళ్లకు మేం సహకరించమని ఆనాడు జాతీయ కాంగ్రెస్ తిరస్కరించడం జరిగింది. అయినప్పటికీ తెలంగాణ ప్రాంత ప్రజలు మొక్కవోని ధైర్యంతో రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా తెలంగాణ పోరాటాన్ని ఒక ఫ్రెంచి విప్లవంతోనో, విముక్తి కోసం ప్రపంచ దేశాలలో ఎక్కడైతే పోరాటాలు జరిగాయో ఆ పోరాటాలకు తగ్గకుండా తెలంగాణ పోరాటం జరిగింది. తెలంగాణ పోరాటానికి ఇంకొక ప్రత్యేకత కూడా ఉన్నది. ప్రపంచంలో పోరాటాలకు ఎక్కడ కూడా మహిళలు నాయకత్వం వహించిన సందర్భాలు లేవు. ఆయుధాలు పట్టుకొని పోరాటాలలో ముందున్న సంఘటనలు కూడా ఎక్కడా లేవు. కానీ తెలంగాణ పోరాటంలో మహిళలు సాయుధులై ముందు వరుసలో నిలబడి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా విముక్తి పొందేవరకు పోరాటం చేశారు.

చాలా మంది  మిత్రులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు కూడా సహకరించారని చెప్పారు, నేను కాదనడం లేదు.  కమ్యూనిస్టు పార్టీలు సంస్థానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి, సంస్థానాలకు విముక్తి కలిగించాలనే ఉద్దేశంతో విధానపరమైన నిర్ణయంలో తెలంగాణ ప్రాంత ప్రజలు చేస్తున్న సాయుధ పోరాటంలో చాలా మందిని ఆ పోరాటానికి మద్దతుగా పంపించడం జరిగింది.

చరిత్రలో ఏ పోరాటాన్ని తీసుకున్నా ఆ పోరాటానికి సహకరించిన వారు చేగువేరా నుంచి మొదలుపెడితే ఎవరైనా ప్రపంచంలో పరపీడనకు గురవుతున్న వాళ్లకు  మద్దతు పలికిన వారెవరైనా కూడా అందులో వాటాలు అడగలేదు.  నేను మిత్రులకు చెప్పేదేమిటంటే తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ పోరాటానికి సహకరించిన సీమాంధ్రకు సంబంధించిన వ్యక్తులెవరైనా ఉంటే వాళ్లను గౌరవిస్తాం, అభిమానిస్తాం, ఆదరిస్తాం తప్ప ఆనాటి పోరాటంలో మేం సహకరించాం కాబట్టి తెలంగాణ ప్రాంతంలో తమకు వాటా ఉన్నదని మాట్లాడటం ఎంత మాత్రం సమంజసం కాదనే విషయాన్ని ఈ వేదిక ద్వారా మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ దేశానికి 15 ఆగస్టు, 1947న  బ్రిటిష్ పాలన నుంచి విముక్తి జరిగింది.  మిగతా భారతదేశంలోని ప్రజలు పండగ చేసుకుంటూ పటాకులు కాల్చుకుంటుంటే తెలంగాణ ప్రాంత ప్రజలు మాత్రం  నిజాం పాలనలో మగ్గిపోయారు.

ఉ. 10.00 mms/kuv.

ఈ రోజు మనం జరుపుకుంటున్న ఆగష్టు 15వ తేదీని స్వాతంత్ర్యం సిద్ధించిన దినంగా మనం పరిగణించి జాతీయ జెండా ఎగురవేసి సందడి చేసుకుంటున్నామో ఆనాడు మా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదు. సెప్టెంబర్ 17వ తేది, 1948వ సంవత్సరం అంటే దాదాపుగా మిగతా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పదమూడు, పద్నాలుగు మాసాల తరువాత తెలంగాణ ప్రాంతానికి విముక్తి కల్గిందంటే, ఆగష్టు 15వ తేదీన మా తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం రాలేదంటే సీమాంధ్ర మిత్రులందరూ అర్ధం చేసుకోవాల్సిన అవసరముంది.  మాకు ఎంతగా తీరని అన్యాయం జరిగిందో ప్రతి ఒక్కరూ అర్ధం చేసుకోవాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.  ఏది ఏమైనా భారత ప్రభుత్వం నిజాం పాలన మీద పోలీస్ యాక్షన్ ద్వారా విముక్తి కల్గిస్తే అంటే స్వాతంత్ర్యం  వచ్చిన తరువాత ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి "రాజ్ ప్రముఖ్" గా అదే  నిజాం నవాబును తిరిగి భారత ప్రభుత్వం నియమించడం జరిగింది.

అధ్యక్షా, "వెల్లోడి" అనే అధికారిని ముఖ్యమంత్రిగా నియమించి ఏదైతే స్వయంపాలన కోరుకున్న తెలంగాణ ప్రజలకు నిజాం పాలన నుంచి విముక్తి కల్గింది. భారత ప్రభుత్వంలో శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు మొట్టమొదటి ప్రధాన మంత్రి నాయకత్వంలో  కూడా మా తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరగలేదు. అదే నిజాం ప్రభువును రాజ్‌ప్రముఖ్‌గా నియమించి,

వెల్లోడి అనే ఒక అధికారిని ముఖ్యమంత్రిగా నియమించి తెలంగాణ ప్రజల స్వయం పాలనకు ఆనాడే చరమగీతం పాడారు. కాబట్టి ఆ రకంగా కూడా మా తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగింది.

అధ్యక్షా, నేను ఈ సందర్భంగా ఒక మాట చెప్పదలచుకున్నాను. ఆంధ్ర ప్రాంతానికి మద్రాస్ రాష్ట్రం నుంచి విముక్తి కల్గడానికి పోరాటం చేసిన స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు గారిని ఈ స్వతంత్ర్య భారత దేశంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరముంది. ఆనాటి పాలకులు నిజమైన ప్రజాస్వామికులు కాబట్టే ఒక వ్యక్తి ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్రుల హక్కుల కోసం ఆంధ్రుల మీద మద్రాసీల ఆధిపత్యాన్ని వ్యతిరేకించి గుంటూరులో ఉన్న ఒక బంట్రోతు ఉద్యోగం కోసం పోరాటం చేస్తే ఆనాటి పాలకులు ప్రజాస్వామ్యవాదులు కాబట్టే ప్రజాస్వామ్యాన్ని మన్నించి ఎవరైతే మైనారిటీ వర్గాలున్నారో వాళ్లు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకుంటే ఆనాడు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అయితే ఈ సందర్భంగా సీమాంధ్ర ప్రజలు గానీ, సహచర మిత్రులు గానీ దయచేసి అర్థం చేసుకోండి. డిశెంబర్ 9వ తేదీని "బ్లాక్ డే"గా పాటిస్తున్నారు. ఈ రోజున ఈ సమైక్య రాష్ట్రానికి డిశెంబర్ 9వ తేదీతో అవినాభావ సంబంధముంది.

అధ్యక్షా, మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రాన్ని విడదీస్తామని చెప్పి, డిశెంబర్ 9వ తేదీ 1952వ సంవత్సరం ఆనాటి భారత దేశ ప్రధాన మంత్రి గారైన శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు పార్లమెంట్‌లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్టుగా ప్రకటించడం జరిగిందనే విషయాన్ని ఈరోజు సీమాంధ్ర మిత్రులు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది. అంటే ఆనాడు ఒక పొట్టి శ్రీరాములు గారు ఆమరణ నిరాహార దీక్ష చేసి మరణిస్తే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తెచ్చుకున్న మీరు ఆయన అమరుడని, త్యాగశీలి అని, గొప్ప వ్యక్తి అని చెబుతున్నారే, వేల మంది తెలంగాణ ప్రాంత విద్యార్థులు, యువకులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మరణిస్తే సీమాంధ్రులు ఎందుకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకిస్తున్నారో ఒకసారి మీరు ఆలోచన చేయాల్సిన అవసరముంది. అంటే ఈరోజున ఒక పొట్టి శ్రీరాములు గారి ప్రాణానికి ఉన్న విలువ మా తెలంగాణలోని వేల మంది ప్రాణాలకు లేదా అనే విషయాన్ని నేను సీమాంధ్ర మిత్రులను సూటిగా ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు(విశాఖపట్నం – దక్షిణం): ఆనాడు పొట్టి శ్రీరాములు గారు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి మరణించారు. ఆ విషయం గురించి కూడా ప్రస్తావించండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: చెబుతాను, కాస్త ఓపిక పట్టండి.

స్పీకర్ సార్, వారు ప్రభుత్వ విప్ గారు. వారు సభ సజావుగా జరగడానికి సహకరించాలే తప్ప, సభకు విఘాతం కల్గించే ప్రయత్నం చేయొద్దు. వారి తండ్రి గారికి మంచి పేరు ఉంది. ఎందుకు వారి తండ్రి గారి మంచి  పేరుకు భంగం కల్గించే విధంగా ప్రయత్నిస్తున్నారో ఒకసారి ఆలోచన చేయమనండి.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు:  పొట్టి శ్రీరాములు గారిని గురించి మీరు ఆ విధంగా మాట్లాడుతుంటే బయటి ప్రజానీకం ఏ విధంగా అర్థం చేసుకుంటారో మీరు ఒకసారి ఆలోచన చేయండి.

శ్రీ ఈటెల రాజేందర్(కమలాపూర్): స్పీకర్ సార్, రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు, ద్రోణంరాజు శ్రీనివాసరావు గారు ఎందుకు ఆటంకం కల్గిస్తున్నారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రేవంత్ రెడ్డి గారూ, రాజేందర్ గారూ మీరు దయచేసి కూర్చోండి. విప్ గారు మాట్లాడుతారు.  శ్రీనివాసరావు గారూ మాట్లాడండి.

(ఆ సందర్భంలో టి.ఆర్.యస్. సభ్యులు శ్రీ టి.హరీష్ రావు గారు  వారి స్థానం నుంచి మాట్లాడుతూ సమయం వృథా చేస్తున్నారని అన్నారు)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు:  అధ్యక్షా, ఒక బాధ్యత కల్గిన సభ్యుడు శ్రీ రేవంత్ రెడ్డి గారు........... సభా సమయాన్ని వృథా చేస్తుంది నేను కాదు. దయచేసి నేను చెప్పేది వినండి. నేను చెప్పే విషయాన్ని వినే ఓపిక కూడా మీకు లేకుంటే ఎట్లా హరీష్ రావు గారూ?

శ్రీ రేవంత్ రెడ్డి గారు సభలో అనర్గళంగా మాట్లాడుతున్నారు. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ అనర్గళంగా మాట్లాడే ముందు శ్రీ పొట్టి శ్రీరాములు గారి  చరిత్రను వక్రీకరిస్తూ మాట్లాడుతున్నాడు.  శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆత్మ త్యాగం చేసుకున్నారని చెబుతూ తరువాత తెలంగాణ బిడ్డలు వెయ్యి మంది ఆత్మబలిదానాలని చెప్పడం జరిగింది. కానీ వెయ్యి మంది తెలంగాణ బిడ్డలు తెలంగాణ నాయకులు రెచ్చగొట్టడం వల్ల, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం వల్లే  మరణించడం జరిగింది.  పొట్టి శ్రీరాములు గారి చరిత్రను వక్రీకరించి సభలో మాట్లాడవద్దని రేవంత్ రెడ్డి గారికి మీరు చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:  రేవంత్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి:  స్పీకర్ సార్, మా మిత్రుడు శ్రీనివాసరావు గారికి మీ ద్వారా ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను.

1948వ సంవత్సరంలో మాకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వారికి చరిత్ర గురించి కొంచెం గుర్తు చేయడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను. కానీ వారికి ఆ చరిత్ర తెలుసు.

శ్రీ ఇ.దయాకర్ రావు(మైక్ లేకుండా): అప్పటికి వారు జన్మించి ఉండలేదేమో?

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: ఒకవేళ జన్మించకపోయినా చరిత్ర చదివి ఉంటారు. వారు చదువుకున్న నేపథ్యం నుంచి వచ్చిన మిత్రుడు కాబట్టి కచ్చితంగా వారు చరిత్రను చదివి ఉంటారని నేను భావిస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Revanth Reddy Garu,. Don't comment against him. If you make comment, then I have to again give mike to them. You are unnecessarily giving chance to them.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, కాంగ్రెస్ పాలనలో ఉన్న ప్రభుత్వాలు, కాంగ్రెస్ పార్టీ తరఫున భారత దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఏ రకంగా తెలంగాణ ప్రాంత ప్రజలకు అన్యాయం చేశారో కూడా చెప్పుకోవాల్సిన సందర్భం ఇప్పుడు ఆసన్నమైంది. మాకు 1948వ సంవత్సరంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నవంబర్ 1947వ సంవత్సరంలోనే నిజాం నవాబు గారితో "స్టాండ్‌స్టిల్ అగ్రిమెంట్" చేసుకున్నారు. భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి గారు 1947వ సంవత్సరం అక్టోబర్-నవంబర్ మాసాల్లో నిజాం నవాబుతో స్టాండ్‌స్టిల్ అగ్రిమెంట్ చేసుకున్నారు. అంటే మీ సంస్థానాల మీద భారత ప్రభుత్వం ఎలాంటి బలప్రయోగం చేయదు, మీ సంస్థానాన్ని మీరే ఏలుకోండని చెప్పి భారత ప్రభుత్వం తరఫున శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ప్రధాన మంత్రిగా నిజాం నవాబు గారితో ఒప్పందం చేసుకున్న మాట వాస్తవం కాదా? తెలంగాణ ప్రజలు, మహిళలు, వేల మంది వీరమరణం పొంది సాయుధ పోరాటం జరుగుతున్న సందర్భంలో శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు భారతదేశ ప్రధాన మంత్రి హోదాలో నిజాం నవాబుతో ఒప్పందం స్టాండ్‌స్టిల్ అగ్రిమెంట్ చేసి తెలంగాణ ప్రజల హక్కులను కాలరాసిన మాట వాస్తవం కాదా అని నేను మీ ద్వారా సహచర మిత్రుడిని ఈ సందర్భంగా అడుగుతున్నాను. నేను చెబుతున్న నిజాలకు సంబంధించిన అఫిషియల్ అగ్రిమెంట్‌తో కూడిన డాక్యుమెంట్స్ నా వద్ద ఉన్నాయి. అవసరమని భావిస్తే మీ ద్వారా మా మిత్రుడికి పంపేందుకు సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు: నా దగ్గర కూడా ఉంది.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు చాలామంది సీమాంధ్ర మిత్రులు ఏం చెబుతున్నారంటే, తెలంగాణ ప్రాంత ప్రజలు, తెలంగాణ ప్రాంత నాయకత్వం సమైక్యరాష్ట్రాన్ని కోరుతున్నారనే విధంగా చెబుతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. నిజాం నవాబుల నుంచి, పటేల్, పట్వారీ వ్యవస్థ నుంచి, జాగీర్దారుల నుంచి, దేశ్‌ముఖ్‌ల పాలన నుంచి, వారి నుంచి విముక్తి కోసం ఆనాడు కొంత మంది ప్రజాప్రతినిధులు ప్రధానంగా శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు మా

మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఈ రాష్ట్రానికి ఉన్న హైదరాబాద్ స్టేట్‌కు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఆనాడు తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి నేను పదవీ త్యాగం చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న ఒక సదుద్దేశంతో తను పదవీత్యాగానికి పాల్పడి సమైక్య రాష్ట్రం కోసం ముందుకు వచ్చారు. మరి 1956వ సంవత్సరంలో ఈ సమైక్యరాష్ట్రం కోసం ఇరు ప్రాంతాల వారు ఒప్పుకున్నారని కొంత మంది చెబుతున్నారు. కానీ ఒప్పుకుని ఉండొచ్చు. ఒప్పుకోలేదనే విషయంలో నేను వితండవాదం చేయదలచుకోలేదు. ఒక మంచి పనిచేయడానికి గాను కొంత మంది త్యాగం చేయాల్సి వస్తుంది. అది సహజమే. "యుద్ధం జరిగినప్పుడు ఆ యుద్ధంలో కొంత మంది అమాయకుల చనిపోతారనే" నానుడి ఏదైతే ఉందో, ఒక మంచి పని చేయాలంటే కొంత మంది త్యాగం చేయాల్సి ఉంటుంది.

ఉ.10.10 KU / KKR.

ఆ త్యాగంలో భాగంగానే శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు ఆనాడు తన పదవిని త్యాగం చేశారు. సమైక్య రాష్ట్రంలో మాకు న్యాయం జరుగుతుందన్న భావన వారిలో ఉండవచ్చు. అటువంటి వారు చాలామంది ఉండొచ్చు, వారందరిని నేను వ్యతిరేకించదలచుకోలేదు. ఆనాటి వారి ఉద్దేశ్యం ఈ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి భవిష్యత్తుతరాల పిల్లల భవిష్యత్తు బాగుపడాలనే ఉద్దేశ్యంతో ఆనాడు ఉన్నటువంటి తెలంగాణ నాయకత్వం భావించి ఉండొచ్చు. అంతమాత్రంచేత మేము వారికి బానిసలుగా బ్రతకాలని ఎక్కడా లేదు. 1956వ సంవత్సరంలో కొన్ని షరతుల మేరకే సమైక్య రాష్ట్రం ఏర్పడినదనే సంగతి వారు ఆలోచన చేయాల్సి ఉంది. షరతులు లేకుండా సమైక్య రాష్ట్రంగా కలవలేదు. This is a conditional merger. కొన్ని షరతుల మేరకు మాత్రమే చిన్న రాష్ట్రాలుగా ఉన్న రెండు ప్రాంతాలను కలిపి ఒక పెద్ద రాష్ట్రంగా ఏర్పడింది. ఈ రోజు ఏ ఆర్టికల్ 3 అయితే దుర్వినియోగం జరిగింది, రద్దు చేయండంటూ మిత్రులు మాట్లాడుతున్నారో అదే ఆర్టికల్3 ద్వారా సమైక్య రాష్ట్రం ఏర్పడిందనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. పెద్దమనుసులుగా ఒప్పందంలో ప్రధానంగా 14 అంశాలను చేర్చి ఇరు ప్రాంతాలనుండి నలుగురు చొప్పున కాంగ్రెస్ పెద్దమషులుగా ఒప్పంద పత్రాలపై కొన్ని షరతుల మేరకు సంతకాలుచేస్తే సమైక్యరాష్ట్రం ఏర్పడింది. అప్పటివరకు ఆంధ్ర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా ఉన్న నీలంసంజీవరెడ్డి గారు మొట్టమొదటి సమైక్యరాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, ఒప్పందంలో ఉన్నట్లుగా ఇతర ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాల్సి ఉండగా, అప్పటి వరకు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నీలం సంజీవరెడ్డి గారు తెలంగాణా ప్రాంతానికి ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వనేలేదు. అంటే, సంతకాలు పెట్టిన ఇంకు తడి ఆరక మునుపే తెలంగాణకు ఉన్న హక్కులను అధికారాల్ని కాలరాసిన మాట నిజం కాదా అని ఈ సందర్భంగా మీద్వారా మా మిత్రులను అడుగుతున్నాను.

అధ్యక్షా, దాదాపుగా 58సంవత్సరాలలో ఆ నాటి పెద్దమనుషుల ఒప్పందంలో పెట్టుకున్న షరతులలో కొన్ని వేల వరకు ఉల్లంఘనలు జరిగాయి. ఏ ఒక్క షరతు కూడా అమలుజరుగక

పోవడం వల్లనే మేము ప్రత్యేక రాష్ట్రం కోరుకుంటున్నాం. అది తప్పు అవుతుందేమో ఒక్క సారి ఆలోచన చేయాల్సిందిగా కోరుకుంటున్నాను. భాషా ప్రయుక్త రాష్ట్రాల గురించి మా మిత్ర సభ్యులు పదే పదే మాట్లాడుతున్నారు, భాషా ప్రయుక్త రాష్ట్రాల మాట నిజమే అయితే, తెలుగు ప్రాంత ప్రజలందరు కలిసిఉండాలని మీరు కోరుకుంటే, కర్నాటక రాష్ట్రంలో–బళ్లారి, ఒడిశా రాష్ట్రంలో–బరంపురం, యానాంలో ఉన్న వారు మన తెలుగు వారు కాదా అధ్యక్షా? గడచిన 58 సంవత్సరాలుగా బళ్లారి, బరంపురం, యానాంలో ఉంటున్న మన తెలుగువారిని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుపుకొనేందుకు ఒక్కరోజైనా ఈ సభలో చర్చ చేశారా అధ్యక్షా. ఒకసారి చెప్పమనండి. అదే విధంగా బాషా సంయుక్త రాష్ట్రాలు అన్న మాట నిజమే అయితే మరాఠీ భాష మాట్లాడుతున్నందున మహారాష్ట్ర అని, కన్నడ భాష మాట్లాడుతున్నందున కర్నాటక రాష్ట్రం అని, తమిళ భాష మాట్లాడుతున్నందున తమిళనాడు రాష్ట్రం అని అంటున్నారు. అదే విధంగా తెలుగు భాష మాట్లాడుతున్న ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగునాడు అని పేరు ఉంచకుండా ఆంధ్రప్రదేశ్ అని ఎందుకు పెట్టారో చెప్పమనండి అధ్యక్షా. తెలుగు భాషకు పర్యాయపదాలలో ఆంధ్ర అని ఉందా? ఆంధ్ర అనేది ఒక ప్రాంతం మాత్రమే అధ్యక్షా. ఆంధ్రా ప్రాంతపు పెత్తనం ఆధిపత్యం నిరూపించడానికి మాత్రమే తెలుగునాడు రాష్ట్రంగా పేరు పెట్టాల్సి ఉండగా, ఈ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అనే పేరు పెట్టారు.

అదేవిధంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఈ దేశంలో నిజమే అయితే 50,60 లక్షల మంది ఉన్న కొంకణి భాషకు గోవా రాష్ట్రాన్ని ఇచ్చిన ఈ భారత ప్రభుత్వం ఈ దేశంలో ఉర్దూ భాషకు ఎక్కడ రాష్ట్రాన్ని ఏర్పరచారో ఒక్కటైనా చూపించండి? హైదరాబాదు రాష్ట్రానికి 1956వ సంవత్సరం వరకు అధికారిక భాష అయిన ఉర్దూకు ఈ దేశంలో ఎక్కడ రాష్ట్రం ఉందో చూపించమని మిత్రులను తమద్వారా కోరుతున్నాను. ఈ రోజు మభ్యపెట్టడానికో, వంచించడానికో, మోసం చేయడానికో, దోచుకోడానికో, పెత్తనం చేయడానికో భాషా ప్రయుక్త రాష్ట్రాలనే వాదనను ముందుకు తీసుకు వస్తున్నారు అధ్యక్షా. భాషా సంయుక్త రాష్ట్రాలు అనే మాటకు కాలం చెల్లిందని చెప్పి ఈ సందర్భంగా నేను మిత్రులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఏ రాష్ట్రాన్ని చూసినా స్థానిక ప్రభుత్వాల పాలన స్థానిక భాషలోనే జరుగుతోంది.

1956వ సంవత్సరం సమైక్య రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటికంటే ముందు అనగా 1920వ సంవత్సరం మద్రాసు ప్రెసిడెన్సీలో ఎన్నికలు జరపడం, ఎన్నికలు ద్వారా ఎన్నుకోవడంలో ప్రభుత్వాల్ని ఏర్పాటుచేసుకొని నడపడంలో మీరు నిష్ణాతులు అయి ఉన్నారు. మాకు 1948వ సంవత్సరంలో స్వాతంత్ర్యం వస్తే 1952వ సంవత్సరంలో ఎన్నికలు జరిగిన నాటికి ప్రజాస్వామ్యంపై మాకున్న పరిజ్ఞానం, అవగాహన చాలా పరిమితమే. మీరు స్కూల్స్, కళాశాలలతో చదువులతో వృద్ధిలో ఉండగా, సీమాంధ్రలో వందల సంవత్సరాల బ్రిటీష్ వారి పరిపాలనలో ఉన్నందు వలన మీరు ఇంగ్లీష్‌లో నిష్ణాతులుగా ఉన్నారు. సమైక్యరాష్ట్రంలో అధికారికంగా ప్రభుత్వ కార్యకలాపాలను సాగించడానికి తెలుగు భాషను అధికారికంగా ఉపయోగించాల్సి ఉంది, లేదా ఉర్దూ భాషను ఉపయోగించాల్సి ఉండేది. కానీ మీరు మాకు రాని ఇంగ్లీషు భాషను పాలనలో ఉపయోగించి

అధికారులుగా ఉండే ఉద్యోగాలన్నీ సీమాంధ్రులకు కట్టబెట్టిన మాట వాస్తవం కాదా అని తమ ద్వారా అడుగుతున్నాను.

ఉర్దూ భాష వచ్చిన మాకు అధికారికంగా ఉన్న ఉర్దూ భాషను తొలగించి, ఇంగ్లీషు భాషను తీసుకొచ్చి మా తలమీదరుద్ది అధికారి ఉద్యోగాలన్నీ మీరు తీసుకొని, అటెండర్స్, చప్రాసీ, లిఫ్ట్‌బాయ్స్ వంటి ఉద్యోగాలు మాకు ఇచ్చిన మాట వాస్తవం కాదా అధ్యక్షా. ఆనాడే సచివాలయపు ప్రభుత్వ పాలన ఉర్దూ భాషలో జరిగి ఉంటే మా వాళ్లు అధికారులై ఉండే వారు. ఉర్దూలో అక్షరం ముక్క రాని ఒక్క అధికారి కూడా సీమాంధ్రపు అధికారి ఉండే వారు కాదు. ఆనాడు నీలం సంజీవరెడ్డి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణ ప్రాంతపు ఉర్దూ భాషకు అన్యాయం చేయడమే కాకుండా మేము చదువుకున్నా ఉర్దూ భాషను అధికార భాషగా ఉపయోగించకపోవడం వలన తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరిగినదన్న మాట వాస్తవం కాదా అధ్యక్షా. ఇదంతా చరిత్ర కాదా ఈ చరిత్ర మిత్రులకు తెలవాల్సిన అవసరం లేదా అని మీద్వారా కోరుతున్నాను.

(ఈ దశలో శ్రీ ఎస్. శైలజానాథ్, శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు తమ స్థానంనుండి లేచి నిలబడి అభ్యంతరం వ్యక్తంచేశారు)

1956 నుండి 1969వరకు ఈ రాష్ట్ర పరిపాలన సీమాంధ్ర వారి చేతుల్లోకి వెళ్లిన తరువాత పెత్తనం వారి చేతుల్లో ఉన్న తరువాత మాకు రావాల్సిన నిష్పక్షికమైన ప్రభుత్వ వాటా మాకు రాకపోవడం వలన ఈ ప్రాంతం విద్యార్థులలో అసహనం పెరిగిపోయింది. ఈ నాడు మిత్రులు చెబుతున్నారు, ముఖ్యమంతి గారు కూడా టెలివిజన్ ప్రసారాల్లో చెబుతుంటారు. ఖమ్మం జిల్లాలో తెలంగాణా వాదమే లేదని, ఖమ్మం ప్రజలు తెలంగాణా కోరుకోవడం లేదని చెబుతున్నారు. తమరు ఆ ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు అధ్యక్షా, 1969వ సంవత్సరంలో మొట్టమొదటి తిరుగుబాటు జరిగింది 10జిల్లాలుగా ఉన్న తెలంగాణాలో భాగమైన ఖమ్మం జిల్లాలోనే అన్న విషయం ఇక్కడున్న మిత్రులందరికి తెలవాల్సిన అవసరం ఉన్నది.

పాల్వంచలో ఒక ఉద్యోగ నియామకానికి సీమాంధ్ర నుండి ఒక వ్యక్తిని తీసుకుని వచ్చి భర్తీ చేయగా, ఖమ్మం జిల్లాలో ఉన్న నిరుద్యోగి తిరుగుబాటు చేసి ధర్నాచేసి, ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ఆపై కాల్పులు జరిగిన తరువాతనే 1969వ సంవత్సరంలో, ఖమ్మం జిల్లాలో మొదలైన తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యానివర్సిటీకి ఎగబాకింది అధ్యక్షా. మొట్టమొదట ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణా ఉద్యమం మొదలు కాలేదు. ఈ రోజు ఖమ్మంలో ప్రత్యేక రాష్ట్రం కోరుకోవడం లేదు అని చెబుతున్నారు. ఆ నాటి ఖమ్మం జిల్లాలో పుట్టిన తెలంగాణ ఉద్యమం ఈ రోజు యావత్తు తెలంగాణా ప్రాంతానికి వ్యాపించి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు, తెలంగాణా రాష్ట్ర సాధనకు ఖమ్మం జిల్లాలోనే పునాదులు పడ్డాయి అని మిత్రులందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

అదే విధంగా ఈ సందర్భంగా 1969వ సంవత్సరంలో తెలంగాణ ఉద్యమాన్ని కాలరాయడానికి ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి గారి హయాంలో 369మంది విద్యార్థులు పోలీసు కాల్పులలో అమరులయ్యారు. ఆ విషయాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా ఒక అంశాన్ని చెప్పదలచుకున్నాను. జలియన్‌వాలాబాగ్‌లో జనరల్ డయ్యర్ అక్కడ జరుగుతున్న ఆనాటి సమావేశంపై దాడిచేసి విచక్షణారహితంగా కాల్పులు జరిగిన సందర్భంలో 379మంది భారత పౌరులు చనిపోయిన విషయాన్ని ప్రపంచ చరిత్రలోనే రాసిపెట్టారు. భగత్‌సింగ్ గారు అక్కడకు వెళ్లి ఆ విషాధ సంఘటలో మరణించిన శవాలను చూసి ఏ రక్తంతో తడిసిపోయిన భూమి ఉందో ఆ భూమి మట్టిని అక్కడ నుండి తీసుకుని వచ్చి ఒక సీసాలో దాచుకొని ప్రతి నిత్యం స్మరించుకుని, ఆ మట్టిని పూజించుకుంటూ 21సంవత్సరాల పాటు అలుపెరుగని పోరాటంచేసి లండన్ వెళ్లి జనరల్ డయ్యర్‌ను కాల్చి చంపి వచ్చిన చరిత్ర ఈ భారతదేశ చరిత్రలో ఉంది అధ్యక్షా. 379మంది చనిపోతేనే భగత్‌సింగ్ బ్రిటన్ వెళ్లి, లండన్‌లో జనరల్ డయ్యర్‌ను కాల్చి చంపేశారే. మా తెలంగాణ కు చెందిన 369మంది విదార్థులను కాల్చి చంపితే ఈ సమైక్య రాష్ట్రంలో మేము ఏమన్నా వాళ్లమీద కక్ష కట్టామా, మా మంచితనాన్ని మీరు ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా మేము కోరుకుంటున్నాము. కాబట్టి ఈ రోజు తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ కూడా ప్రభుత్వాలే హింసకు పాల్పడ్డాయి కానీ తెలంగాణా ఉద్యమంలో ఉద్యమకారులు ఎప్పుడూ హింసక పాల్పడలేదు. 1969వ సంవత్సరంలో వచ్చిన తెలంగాణా ఉద్యమం ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడంవల్ల, ప్రభుత్వాలు ఉద్యమాలను అణచివేయడం వలన, ప్రభుత్వాలు దమనకాండకు పాల్పడడం వల్ల, చదువుల తల్లి అయిన కళాశాలలో, బంగారు భవిష్యత్తుతో యూనివర్సిటీ కళాశాలలో గోల్డ్‌మెడల్ సాధించుకోవాల్సిన మా విద్యార్థులు నక్సల్స్ బరీకి వెళ్లారు అధ్యక్షా. ఈ సందర్భంగా పాత కొత్త వైరుధ్యాల కోసం తపన పడుతున్న క్రమంలోనే నక్సల్స్‌బరీ శ్రీకాకుళం మార్గం చూపించింది. నిన్న వదిలిన సాయుధపోరాటాన్ని ఆనాడు అందుకోక తప్పలేదు అధ్యక్షా. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థి అయిన గద్దర్ నక్సలైట్‌గా ఎందుకు మారారో ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా మిత్రులను మీద్వారా కోరుతున్నాను.

ఉ.10.20 KRR/JNV

ఈ రోజు మిత్రులందరూ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే నక్సలిజం వస్తుందని చెపుతున్నారు, తెలంగాణా ఇవ్వకపోవడం వల్ల నక్సలిజం వచ్చింది. రేపైనా సరే ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతేనే తెలంగాణా యువకులు నక్సలిజం వైపుకు వెళ్లే అవకాశం ఉంది కానీ, రాష్ట్రం ఇస్తే కాదని ఈ సందర్భంగా మిత్రులకు తెలియజేస్తున్నాను.

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, నేను రెండు విషయాల్లో స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు జవహర్‌లాల్ నెహ్రూ గురించి కూడా మెన్షన్ చేశారు, స్వాతంత్ర్యం వచ్చిన మొదటి రోజుల్లో ఎవరు ఒప్పుకున్నా, ఒకప్పుకోపోయినా ఈ దేశంలో 500 పైచిలుకు సంస్థానాలు ఉండేవి, అందులో పెద్ద రాజ్యం నిజాం రాజ్యం. ఆ రోజు డెమోక్రటిక్ విలువలకు కట్టుబడి ఉన్న నెహ్రూ గారి,

కాంగ్రెస్ పార్టీ గొప్పతనం. ఇప్పుడు ఉన్న రాష్ట్రాన్ని భారత ఉపఖండం ప్రయోజనాలను కాపాడే విధంగా అగ్రిమెంట్ చేసుకోవడం, ప్రజలకు వ్యతిరేకంగా మారిన తరువాత ప్రజలు కోరుకున్న తరువాత, భారత సైన్యాలు ఆపరేషన్ పోలో పేరు మీద ఇక్కడకు రావడం జరిగింది, అదంతా చరిత్ర. కాబట్టి లేని దాన్ని జవహర్‌లాల్ నెహ్రూ గారికి ఆపాదించడం మంచి పద్ధతి కాదు. దాన్ని సరిచేసుకోవాలి. రెండవదిగా రాజప్రముఖ్ పదవిని కూడా తొలగించింది కూడా కాంగ్రెస్ పార్టీనే. ఇంతకుముందు మాట్లాడుతూ బహుశా జనరల్ డయ్యర్‌ని మెన్షన్ చేయబోయి, భగత్‌సింగ్ గారి పేరు మెన్షన్ చేశారు, ఆ పేరును సరిచేసుకోవాలి. అక్కడ 300 మంది పైచిలుకు చంపితే, 21 సంవత్సరాలు ఆగి చంపారు, మేము చంపలేదు కాబట్టి మంచివాళ్లం అని ప్రొవొకేటివ్‌గా మాట్లాడడం ....

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

ఒక్క నిమిషం అన్నా.. ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా. ఈ విషయంలో నాకు అర్థం కానిది ఒకటే.. బహుశా వాళ్ల పార్టీ నాయకుడేమైనా, వాళ్ల పార్టీ ఏమైనా 370 మంది చనిపోతే, వాళ్లను చంపింద్రు, మిమ్మల్ని వదిలేశాము, మేము మంచివాళ్లమనే లైనేమన్నా రాత్రికి ఎవాల్వ్ అయిందా? లేక రేవంత్ రెడ్డిగారు వదిలిపెట్టినారు చంపండి అనేమన్నా చెపుతున్నారా? ఈ రోజు రేవంత్ రెడ్డి గారు ఎంత మాట్లాడినా అందులో తెలుగుదేశం పార్టీ యొక్క ప్రమేయం ఉంది, బహుశా ఆయన మాట్లాడేది తెలుగుదేశం పార్టీ లైనేమో నాకు తెలియదు అధ్యక్షా. ఒకవేళ వాళ్ల అధికారిక లైన్ అయితే దాన్ని సరిదిద్దుకోవాలి, ఈ రోజున ఉద్యమాల్లో మరణించారు, కాబట్టి మిమ్మల్ని చంపకుండా వదిలేశాము, మేము మంచి వాళ్లం అనేటువంటి మాటను నేను ఖండిస్తున్నాను. ఇది మంచిది కాదు, అటువంటి భాషను కూడా తగ్గించుకోవాలని కోరుతున్నాను.

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం పార్టీ మహిళా సభ్యులు "ఇదే పనాసార్'' అని అభ్యంతరం వ్యక్తం చేశారు)

MR. DEPUTY SPEAKER : Legislative Affairs Minister garu.. please sit down.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : నేను ఎవరినీ విమర్శించడానికి చెప్పడంలేదు, తెలంగాణా పోరాటం చరిత్రలో అమరులయ్యామే కానీ, గెలిచి మా చరిత్ర రాసుకునే అవకాశం మాకు రాలేదు. ఈ సభ ద్వారా భవిషత్ తరాలకు చరిత్ర తెలియజేయాల్సిన బాధ్యత మన మీద ఉంది. కొంచెం వివరంగా అంశాలను ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది తప్ప, ఎవరినీ రెచ్చగొట్టడానికో, నిందించడానికో, బాధ పెట్టడానికో ఈ చారిత్రాత్మకమైన అంశాలను నేను ప్రస్తావించడం లేదు. మా భవిష్యత్ తరాల పిల్లలు తెలంగాణాలో ఏమి జరిగిందని చదువుకోడానికి ఉపయోగపడే విధంగా ఈ సభలో రికార్డు ఉండాలని ఈ అంశాలను ప్రస్తావిస్తున్నాను. 1969లో ఉద్యమం జరిగినప్పుడు శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఈ భాషా ప్రయుక్త రాష్ట్రాన్ని విభజించడానికి వీలు లేదు, ఇదే ఇట్లే కలిసిండాలని

నిర్ణయం తీసుకోవడం జరిగిందని ముఖ్యమంత్రిగారు పదే పదే ప్రస్తావించడం జరిగింది. అయితే 1969కి సంబంధించిన ఒక సంఘటను, ఆ పుస్తకాన్ని, వాటి వివరాలను నేను ఈ సభముందు ఉంచదలచుకున్నాను, మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి కూడా తరువాత పంపుతాను. అప్పటి భారత ప్రధానికి ఫారిన్ అఫైర్స్ సెక్రటరీగా పని చేసిన టి.ఎన్.కౌల్ గారు తన జీవిత చరిత్రను రాసుకున్న పుస్తకం. Reminiscences discrete and indiscrete—a book written by T.N.Kaul, the Secretary of External Affairs Ministry and published in 1982. He mentioned that in 1969, the Prime Minister Smt. Indira Gandhi wanted to commence the process of formation of separate State of Telangana by instructing Sri P.N.Haq, her senior Secretary in the Prime Minister Office but she had to withdraw it in the last minute due to intervention by Kaul who reminded that Hyderabad case was pending in the Security Council, United Nations drafted the case in 2nd September, 1979.

అంటే.. పోలీస్ యాక్షన్ ద్వారా భారత ప్రభుత్వం ఎప్పుడైతే నిజాం ప్రాంతాన్ని కలుపుకున్నదో, అప్పుడు యునైటెడ్ నేషన్స్‌లో నిజాం గారు కేసు ఫైల్ చేశారు. ఆ కేసు 1969వరకు యునైటెడ్ నేషన్స్‌లో పెండింగ్‌లో ఉన్నది కాబట్టి, కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు రాష్ట్రం ఇస్తే ఆ కేసు తిరిగి చర్చకు వస్తుంది కాబట్టి ఇప్పుడు రాష్ట్రం ఇవ్వవద్దని కౌల్ సలహా మేరకు ఇందిరా గాంధీ గారు చివరి నిముషంలో మనసు మార్చుకున్నారని చెప్పారని కౌల్ తన జీవిత చరిత్రను 1982లో రాశారు. తరువాత 2009 శ్రీమతి సోనియాగాంధీ గారు తెలంగాణా ప్రకటన చేస్తారని వారికి తెలియదు, ముఖ్యమంత్రి గారు ఇందిరాగాంధీ గారిని సమైక్య వాది అంటారని కూడా వారికి తెలయదు. అదే విధంగా ఇంకొక డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఇవ్వదలచుకున్నాను అధ్యక్షా. పాకిస్తాన్ ఎడిటర్‌కి గుర్బుద్దీన్ అజీజ్, నాయిసింగ్ ఎడిటర్, యునైటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ లిమిటెడ్ కరాచి-3, పాకిస్తాన్ 27-9-1979న రాసిన లెటర్‌ను ఈ సందర్భంగా ఈ సభ ద్వారా మీ దృష్టిలో పెట్టదలుచుకున్నాను.

United Nations
27th September, 1979

To The Editor,
United Press of Pakistan Limited, Karachi-3
Pakistan.

Dear Mr. Aziz,

As you know, the case was discussed by the Security Council in 1948. After, the debate, the council received further communication on the subject in October, November, December of that year but the Council discussion was not resumed until May, 1949. On the representation of India and Pakistan, since that date, no further development in the matter has taken place. However, the Hyderabad question is still a matter with the Security Council remains ceased.

Director,
Security Council,
Political Committee Division,

United Nations.

మిత్రులైవరైనా ఈ డాక్యుమెంట్ గురించి పరిశీలించుకోవాలన్నా, యునైటెడ్ నేషన్స్‌లో ఈ కేసు గురించి తెలుసుకోవాలన్నా వారు తెలుసుకోవచ్చని కోరుతున్నాను. యునైటెడ్ నేషన్స్‌లో నిజాం నవాబుగారి కేసు పెండింగ్ ఉంది కాబట్టి ఆయన మరణించిన తరువాత 2-9-1979లో ఆ కేసును క్లోజ్ చేశారు. కాబట్టి అందుకే తెలంగాణా ఉద్యమం వచ్చినా, జై ఆంధ్రా ఉద్యమం వచ్చినా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకుండా వెనక్కుపోయిందనే సంగతి ఇక్కడ ఉన్న మిత్రులు గమనించుకోవాలే తప్ప ఇందిరాగాంధీ గారు 1969 ఉద్యమాన్ని, 1972, 73లో జై ఆంధ్రా ఉద్యమాన్ని అణచివేసింది కనుక ఆమెను సమైక్యవాదిగా చూపిస్తూ ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నిస్తున్నారని, ఈ అధికారిక డాక్యుమెంట్ ముఖ్యమంత్రిగారికి చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మిమ్ములను విజ్ఞప్తి చేస్తున్నాను. ఏది ఏమైనా ప్రభుత్వాలు ఆయా సందర్భాల్లో జరుగుతున్న ఉద్యమాలను బట్టి చర్చించి కొన్ని నిర్ణయాలను తీసుకుంటుంటాయి, ఆ నిర్ణయాలల్లో భాగంగానే ప్రభుత్వం ఈ రోజు ఈ నిర్ణయం తీసుకున్నది. తెలంగాణా ఉద్యమం జరుగుతున్నప్పుడు చర్చల ద్వారా ఆనాడు ఉద్యోగాలు రావాల్సిన తెలంగాణా యువకులకు ఉద్యోగాలు రావడంలేదన్న పోరాటం ద్వారా కాసు బ్రహ్మానందరెడ్డిగారు జి.ఓ.నెం.36ని జారీ చేశారు. అందులో తెలంగాణాకు సంబంధించిన 28 వేల ఉద్యోగాల్లో అక్రమాలు జరిగాయని ఆనాడు అధికారికంగా లెక్కలు తేలాయి.

ఉ. 10.30 కె.ఆర్.ఆర్./వై.ఎం.ఆర్.

వాటిని అమలుచేయకపోగా, తర్వాత ముల్కీ నిబంధనలను అమలుచేయమని తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులను సుప్రీంకోర్టు కాపాడితే, ఆ ప్రాంతంలో 'జై ఆంధ్ర' ఉద్యమం వచ్చింది. 'జై ఆంధ్ర' ఉద్యమాన్ని మేం తప్పు పట్టటంలేదు. వాళ్ల రాష్ట్రాన్ని, వాళ్ల ఆకాంక్షను ఆదర్శంగా తీసు కుని... ఇవాళ మళ్లీ తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకున్నంతగా జై ఆంధ్ర ఉద్యమం జరి గింది. ఆనాడే ఆంధ్ర రాష్ట్రం ఇచ్చినా, వాళ్ల భవిష్యత్ బాగుండేది, మా భవిష్యత్ కూడా బాగుండేది. కానీ ఆనాటి ప్రభుత్వాలు కొన్ని ఇబ్బందుల వల్ల ఆ నిర్ణయం తీసుకోలేదు. అయితే ఏ ఉద్యోగాల కోసమైతే ఉద్యమాలు మొదలయ్యాయే, ఆ ఉద్యోగాల మీద తర్వాత ఎవరూ చర్యలు తీసుకోలేదు. కానీ ₹₹ • పాలనలో ప్రజలు మగ్గిపోతుంటే 1982వ సంవత్సరంలో శ్రీ నందమూరి తారక రామా రావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించి, ఈ దేశానికి ఒక అభినవ అంబేద్కర్ అయ్యారు. రాజ్యాంగాన్ని రాసి అంబేద్కర్‌గారు ఎంత ఆదర్శప్రాయుడు అయ్యారో... ఈ రోజు చాలామంది ప్రజ లకు, మిత్రులకు ఒక అపోహ ఉంది. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ గారు బడుగు, బలహీన వర్గా లకే రిజర్వేషన్ల ద్వారా మేలు చేశారని కాదు అధ్యక్షా, అంబేద్కర్ గారు మాకు ఆదర్శప్రాయుడు. ఈరోజు ఈ రేవంత్ రెడ్డి అనే నేను ఈ సభలో నిలబడి మాట్లాడుతున్నానంటే, ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారం, ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడి, ఈ సభకు వచ్చి ఆ ప్రజల తరపున వాళ్ల

• Expunged as ordered by the Chair

వాదనను వినిపించే విధంగా ఆ మహానుభావుడు అంబేద్కర్‌గారు ఈ రాజ్యాంగం ద్వారా మాకు అవకాశం కల్పించారు. అంబేద్కర్ గారు ఈరోజు బడుగు, బలహీన వర్గాలకే ఆరాధ్య దైవం కాదు. మాకందరికీ కూడా ఆరాధ్యుడు. అయితే, 1982వ సంవత్సరం వరకు పటేల్ పట్వారీ వ్యవస్థలో, పెత్తందారుల వ్యవస్థలో తెలంగాణ ప్రాంతం మగ్గిపోతుంటే, వాళ్లందరి నుంచి విముక్తి కలిగించడానికి ఒక దేవుడిలాగ...

(అధికార పక్షం నుంచి అంతరాయం)

వారిని కాసేపు ఆపండి. పదే పదే అంతరాయం కలిగించడం మంచిది కాదు అధ్యక్షా. 1982వ సంవత్సరంలో శ్రీ నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజలకు పీడితులుగా, పాలకులుగా ఉన్న తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించారు. ఈరోజు అడుగుతున్నాను. ఈ దేశం మొత్తానికి, ఈ రాష్ట్రంలో ప్రధానంగా నాయకత్వాన్ని అందించిన నాయకుడు, మహానుభావుడు ఎవరైనా ఉన్నారంటే మా అభినవ అంబేద్కర్ శ్రీ నందమూరి తారక రామారావు గారు అని ఈ సందర్భంగా చెప్పుకోక తప్పదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

ఆ నందమూరి తారక రామారావు గారు అందించిన నాయకత్వమే ఈరోజు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు, శ్రీ జానారెడ్డి గారు, శ్రీ దేవేందర్ గౌడ్ గారు, శ్రీ కడియం శ్రీహరి గారు, శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావుగారు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, ఇలా చెప్పుకుంటే పోతే శ్రీమతి ప్రతిభాభారతి గారు, శ్రీ ఎనమల రామకృష్ణుడు గారు, శ్రీ ఎర్రన్నాయుడు గారిని, శ్రీ బాలయోగి గారిని, ఎవరిని చెప్పుకున్నా ఈ దేశానికి ఆణిముత్యాల్ని అందించిన నాయకత్వం ఒక్క నందమూరి తారక రామారావు గారిదే. ఈరోజు ఆ నందమూరి తారక రామారావు గారిని కొంతమంది సమైక్యవాదిగా ముద్రవేసే ప్రయత్నం చేస్తున్నారు. నందమూరి తారక రామారావు గారు ప్రత్యేక తెలంగాణవాదీ కాదు, సమైక్యవాదీ కాదు. నందమూరి తారక రామారావు గారు మానవతావాది. ఎక్కడ ప్రజలు కష్టాల్లో ఉంటారో, ఎక్కడ పీడితులు ఉంటారో వాళ్ల పక్షాన నిలబడి, వాళ్ల కోసం పోరాటం చేసిన మహానుభావుడు శ్రీ నందమూరి తారక రామారావు గారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 1985వ సంవత్సరంలో అప్పుడు శ్రీ జానారెడ్డి గారు, మరికొంత మంది సభ్యులు నందమూరి తారక రామారావు గారి నాయకత్వంలో పని చేస్తున్నప్పుడు తెలంగాణ ప్రాంత యువతకు అన్యాయం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్తే, 610 జీ.ఒ. ద్వారా తెలంగాణ ప్రాంతంలో అక్రమంగా నియామకాలకు పాల్పడినవాళ్లను తొలగించి, పంపించి, తెలంగాణ విద్యార్థులకు అవకాశం ఇవ్వమని జీ.ఒ. జారీ చేశారు. దాదాపుగా 58,000 ఉద్యోగాలు అక్రమంగా నియమింపబడ్డాయని ఆనాడు లెక్క తేలింది. 1985వ సంవత్సరం నుండి ఇప్పటివరకు మూడు దశాబ్దాలు అయిపోయినా ఇప్పటివరకు ఆ జి.ఓ.ను అమలు చేయలేదు. వచ్చిన వాళ్లలో కొంచెం తగ్గించుకుంటూ తగ్గించుకుంటూ వచ్చి... 14,000 మందిలో 9,000 మందిని పంపించేశాం, మిగతా వాళ్లని కూడా పంపిస్తామని నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. చివరికి వాటిని పదే అని అంటున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. వారు చెప్పిన పది ఏవో తెలుసా అధ్యక్షా? మొన్న కేంద్ర ప్రభుత్వం సీమాంధ్రకు ఇచ్చిన పది మంత్రి పదవులు. కేంద్రంలో పదమూడు మందికి

మంత్రి పదవులు ఇస్తే, తెలంగాణకు మూడు పదవులు ఇచ్చి, సీమాంధ్రకు పది మంత్రి పదవులు ఇచ్చి, సీమాంధ్రకు కట్టబెడితే, ఒక్క సీమాంధ్ర నాయకుడైనా మాకు ఎందుకు ఇన్ని పదవులు? తెలంగాణ వాళ్లు మా సోదరులు, వాళ్లు విడిపోవాలని అనుకొంటున్నారు, వాళ్లకు అందులో ఒక ఐదు పదవులు ఇవ్వమని ఎవరైనా ముందుకు వచ్చారా అని ఈ సందర్భంగా మిమ్మల్ని అడుగుతు న్నాను. అదే విధంగా ఈ రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు పదవులు అయిన ముఖ్యమంత్రి, పి.సి. సి.అధ్యక్షుడు, అసెంబ్లీ స్పీకర్, కౌన్సిల్ ఛైర్మన్. ఈ నాలుగు పదవులు సీమాంధ్ర ప్రాంతం వాళ్లకే ఇచ్చారు. వాళ్ల మెరిట్ చూసి ఇస్తే, మాకేం అభ్యంతరం లేదు. కానీ, పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం మా ప్రాంతానికి రావల్సిన ఫెయిర్ షేర్ ఇవ్వకుండా, ఉన్న పదవులు అన్నీ సీమాంధ్రకు కట్ట బెడితే తెలంగాణ ప్రాంతానికి కడుపు మండదా అని మీ ద్వారా మిత్రులని అడుగుతున్నాను. అదే విధంగా 1974వ సంవత్సరంలో 'జై ఆంధ్రా' మూవ్‌మెంట్ తర్వాత సిక్స్ పాయింట్ ఫార్ములా వచ్చింది. తర్వాత జోనల్ విధానం వచ్చింది. ఫెయిర్ షేర్ ప్రకారం అందరికీ న్యాయం జరగాలని ఆర్టి కల్ 371-డి ఇచ్చారు. ఇవాళ ఆ ఆర్టికల్ 371-డి కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రతి బంధకం అంటున్నారు. నేను ఒక మాటను సూటిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఆర్టికల్ 371-డి లో ఉన్న 14 (F) ను గౌరవ ముఖ్యమంత్రిగారు ఇలానే విమానంలో ఢిల్లీకి వెళ్లి అలానే రద్దు చేయించుకుని ఇక్కడికి వచ్చినప్పుడు ఈ ఆర్టికల్ 371ను, అందులో ఉన్న క్లాజును రద్దు చేయగలిగినప్పుడు ఆర్టికల్ 371-డి ను రద్దు చేయడం గాని, పునరుద్దరించుకోవడం గాని.. రాష్ట్రపతి పరిధిలోని అంశం కాబట్టి, ఇది రాష్ట్ర విభజనకు ఏమాత్రం అడ్డంకి కాదు, ఆ అంశం కూడా మిత్రులు గుర్తు పెట్టుకోవల్సిన అవసరం ఉంది. అదే విధంగా 1999వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ రెండవసారి అధికారంలోకి వచ్చింది. రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, బడుగు ,బల హీన, మైనార్టీ వర్గాల వేదిక అయిన తెలుగుదేశం పార్టీని రాజకీయంగా ఇక ఏమీ చేయలేమని, ఆనాడు దురుద్దేశమో, సదుద్దేశమో నాకు తెలియదు గాని, తెలంగాణ ప్రాంత ప్రజలకు ఆనాడు ఒక మంచి పని జరిగిందని ఈనాడు అర్థమైంది. ఆనాడు డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు తెలంగాణ కాంగ్రెస్‌కు మళ్లీ మా పాలమూరు బిడ్డ అయిన శ్రీ జి.చిన్నారెడ్డి గారి నాయకత్వంలో 41 మంది శాసనసభ్యులతో సంతకాలు పెట్టించి, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయమని రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో ఆనాడు ఎ.ఐ.సి.సి. అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీగారికే రిప్రజెంటేషన్ ఇవ్వడమే కాకుండా, ఆనాటి గౌరవ రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ గారి దగ్గర అపాయింట్ మెంట్ తీసుకుని ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయమని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. నేను ఈ సందర్భంగా ఏమి చెబుతున్నానంటే చరిత్రలో తాత్కాలికమైన రాజకీయ ప్రయోజనాలకు కొన్ని పనులు ప్రారంభిస్తే, ఆ పనులు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా పయ నిస్తాయని.. ఈరోజు ఆ అంశాన్ని మనం చర్చించుకోవలసిన అవసరం ఉంది. 2000వ సంవత్స రంలో శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు 'జై తెలంగాణ' అనలేదు. 'జై తెలంగాణ' అన్నది వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు. ఈరోజు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి నిజమైన వారసులు అయితే, ఆయన నాయకత్వాన్ని నిలబెట్టాలి అంటే, ఆయన వారసత్వాన్ని వీళ్లు ఆమోదిస్తే, వీళ్లందరూ కూడా 'జై తెలంగాణ' అని ముందుకు రావాలే తప్ప, 'నై తెలంగాణ' అని వస్తే ప్రజలు ఛీదరించుకుంటా రన్న సంగతి తెలంగాణ ప్రాంతంలో చూడాల్సిన అవసరం ఉంది. అదే విధంగా, 2001వ సంవత్స

రంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ వచ్చింది. కారణాలు ఏమైనా ఉండొచ్చు గాక. ప్రజల పోరాటం, ప్రజల ఆకాంక్ష ఉంది కాబట్టి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వెనుక తెలంగాణ సమాజం నిల బడింది. ఆయన ఉద్దేశం ఏమైనా ఉండొచ్చు. తాత్కాలికమైన రాజకీయ ప్రయోజనం ఉందనే ఆరో పణలు ఉండొచ్చు గాక, నేను కాదనటం లేదు. ఆయన మనసులో ఏముంది అనే దానికంటే ఆయన ఏ అంశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారో, ఏ అంశాన్ని తీసుకుని ముందుకు వచ్చారో దానిని కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. వారు చెప్పినంత మాత్రాన తెలంగాణ ప్రజలు ౬౬ • కారు. ప్రజలు తెలంగాణను కోరుకోబట్టే, ఈరోజు తెలంగాణ సమాజం అంతా 'జై తెలంగాణ' అంటున్నారన్న సంగతిని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. 2004లో జరిగిన ఎన్నికలలో ఏయే పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి?

ఉ.10.40 NSK/GRV

అధ్యక్షా, సి.పి.ఐ., సి.పి.ఎం., టి.ఆర్.ఎస్., కాంగ్రెస్ పార్టీల మధ్య 2004వ సంవత్సరంలో పొత్తు జరిగింది. అందులో కాంగ్రెస్ పార్టీ ప్రధాన పార్టీ. మిగతా పార్టీలు ఆ పార్టీతో జత అయ్యాయి. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఇస్తామనో, సెకండ్ ఎస్.ఆర్.సీ. అనో... మాయ మాటలో, మర్మ మాటలో ఏమేమో చెప్పి ఉండవచ్చు. భిన్న వాదనలు ఉండొచ్చు. 'జై తెలంగాణ అన్నందుకే మేము పొత్తుపెట్టుకున్నాం' అని టి.ఆర్.ఎస్. చెప్పి ఉండొచ్చు. 'మేము సెకండ్ ఎస్.ఆర్.సి.లో తెలంగాణ ఇస్తాం' అన్నామని కాంగ్రెస్ పార్టీ అని చెప్పి ఉండొచ్చు. నేను ఆ వాదనల జోలికి వెళ్ళదలచుకోలేదు.

అధ్యక్షా, 2004 ఎన్నికల తర్వాత యు.పి.ఏ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్నికలకు ముందు రకరకాల పార్టీలు, రకరకాల అజెండాలతో ప్రజల దగ్గరకు వెళ్ళి ఓట్లు వేయించుకొని వచ్చిన తరువాత, వాళ్ళంతా కూడా ఢిల్లీలో కూర్చొని, యు.పి.ఏ. ప్రభుత్వం ఏర్పాటు చేయ్యాలి అనుకున్నారు. అందరూ కలసి, రానున్న ఐదు సంవత్సరాల కాలంలో ఈ దేశాన్ని ఏ విధంగా పాలించాలి అనే విషయమై ఒక 'కామన్ మినిమమ్ ప్రోగ్రాం' రాసుకున్నారు. డా.జయ ప్రకాశ్ నారాయణ్ గారి సహకారం కూడా అందులో ఉందని నేను అనుకుంటున్నాను. ఎన్నికల అజెండాను ప్రక్కన బెట్టి, రానున్న ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం అమలు చేయవలసిన అజెండాను ఆనాడు కామన్ మినిమం ప్రోగ్రాంలో రాసుకున్నారు. అందులో ఈ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న సి.పి.ఐ., సి.పి.ఎం., టి.ఆర్.ఎస్., కాంగ్రెస్ పార్టీలన్నీ కూడా ఉన్నాయి. వాళ్ళందరూ కలసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తామని ఆరోజు కామన్ మినిమం ప్రోగ్రాంలో రాసుకోవడం జరిగింది. అది రాసుకున్న తరువాతనే నిజాయితీ పరుడు, నిజాయితీకి నిలువుటద్దమైన, ఒక సెంటిస్టు అయిన శ్రీ అబ్దుల్ కలాం, ఆనాటి గౌరవ రాష్ట్రపతి గారు ఉభయ సభలను ఉద్దేశించి, రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని ఆనాడు చేర్చడం జరిగింది. ఈ అంశాలన్నీ కూడా చరిత్రలో ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ సెకండ్ ఎస్.ఆర్.సి. అన్నా, ఇంకొకరు సమైక్యాంధ్ర అన్నా, వాటన్నిటినీ

• Expunged as ordered by the Chair

ప్రక్కకు పెట్టి, కామన్ మినిమం ప్రోగ్రాంలో కేంద్ర ప్రభుత్వం రాసుకున్న అజెండాకు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత యు.పి.ఏ. ప్రభుత్వానికి ఉండాలా, లేదా అని అడుగుతున్నాను.

అదే విధంగా ఈనాటి రాష్ట్రపతి, ఆనాటి కేంద్ర మంత్రివర్గ సభ్యుడైన శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వం 2004లో ఒక కమిటీని వేసింది. ఆ కమిటీకి చాలా రాజకీయ పార్టీలు తమ తమ అభిప్రాయాలను తెలియ చెప్పడం జరిగింది. కానీ, 'ఈ రాష్ట్రంలో ఉండి ఎందుకు తెలంగాణ అంశం మీద మీరు స్పష్టత ఇవ్వడం లేదు' అని ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీని తెలంగాణ సమాజం ప్రశ్నించినప్పుడు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, వారి నాయకత్వంలోని ఐదుగురు పోలిట్‌బ్యూరో సభ్యులతో ఒక కమిటీని నియమించి, మూడు ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను సేకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2008లో మేము తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. కానీ 2004లో మా నినాదం సమైక్యాంధ్ర. భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఇస్తామని అన్నప్పుడు కూడా ఇవ్వొద్దని చెప్పింది కూడా మేమే అని ధైర్యంగా చెప్తున్నాము. 2004 నుండి 2008 వరకు తెలుగుదేశం పార్టీ నినాదం సమైక్యాంధ్రప్రదేశ్ తప్ప, ప్రత్యేక తెలంగాణ కాదనేది కూడా వాస్తవం. ఇది చరిత్రలో దాగిన వాస్తవం. 2008లో మేము తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ, సీమాంధ్ర ప్రాంత ప్రజలకు కూడా సమన్యాయం చేయాల్సిన అవసరం ఉన్నదని ఆనాడే చెప్పడం జరిగింది.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ టి.హరీష్‌రావు గారు తమకు మైకు ఇవ్వవలసిందిగా కోరసాగారు)

తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వండి అని అంటే, సీమాంధ్రులకు అన్యాయం చేయమని కాదు. ఈరోజు కూడా చెబుతున్నాం... తెలంగాణ ప్రజల ఆంకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయండి. కానీ, ఈ రాష్ట్ర ఏర్పాటు ద్వారా సీమాంధ్ర ప్రజలకు వచ్చే ఇబ్బందులను, కష్టాలను, వారికున్న అనుమానాలను తీర్చవలసిన, అపోహలను తొలగించాల్సిన బాధ్యత ఈ భారత ప్రభుత్వం మీద ఉన్నది. ప్రజా ప్రతినిధులుగా మన మీద ఉన్నది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈరోజు తెలంగాణ ఇవ్వమని చెప్తే, సీమాంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అటుప్రక్క సీమాంధ్రకు న్యాయం చేయమని అంటే, అదిగో చూడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడంటూ ఇటు ప్రక్క వాళ్ళు ప్రచారం చేస్తున్నారు. విద్యార్థి దశలోనే శాసనసభ్యుడై, రాష్ట్రంలో మంత్రిగా, 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, 35 సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా సుదీర్ఘమైన అనుభవం ఉండే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఒక ప్రాంతం వదులుకొని మరొక ప్రాంతానికి పరిమితం కావాలని రాజకీయ కుట్రలు చేస్తుంటే, త్రిప్పి కొట్టాల్సిన బాధ్యత మా మీద లేదా? తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఇవ్వమని ఎంత బలంగా చెప్తోందో, అంతే బలంగా సీమాంధ్రకు న్యాయం చేయమని చెప్తోంది తప్ప, తెలంగాణను వ్యతిరేకించట్లేదని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

మా మిత్రులను, మా సహచర పార్టీలను, టి.ఆర్.ఎస్.పార్టీని, వై.ఎస్.ఆర్.సి.పార్టీని అడుగుతున్నాను... మీరిద్దరూ కూర్చొని చంద్రబాబు నాయుడు గారు తెలంగాణ వాదా? సమైక్య వాదా? అనే విషయం తేల్చమని అడుగుతున్నాను. వీరేమో (సీమాంధ్ర ప్రాంత శాసనసభ్యులను ఉద్దేశించి) తెలంగాణ వాది అంటారు, వారేమో (తెలంగాణ ప్రాంత శాసనసభ్యులను ఉద్దేశించి) సమైక్య వాది అంటారు. అంటే ఇరు ప్రాంతాలకు చెందిన రెండు రాజకీయ పార్టీలు భిన్న వాదనలు తీసుకువచ్చి, రాజకీయంగా ప్రయోజనం పొందాలనుకుంటున్నారు, తెలుగుదేశం పార్టీని ఇబ్బంది పెట్టాలనుకుంటున్నారు తప్ప, ఈరోజు ఈ సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన లేకుండా పోయింది. నా మిత్రుడు శ్రీ టి.హరీష్ రావును అడుగుతున్నాను, నిజంగానే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సమైక్యవాది అయితే, వారిని వై.ఎస్.ఆర్.సి.పి. వారితో ఆ మాట అనిపించమనండి. ఒకవేళ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తెలంగాణావాది అయితే, శ్రీమతి విజయలక్ష్మి గారిని, అవును, చంద్రబాబు నాయుడు తెలంగాణా వాదే, సమైక్య వాది కాదు అని... వారిద్దరినీ ఒకే వేదిక మీద కూర్చొని చెప్పమనండి. నేనెందుకు ఈ విధంగా అంటున్నానంటే, ఈ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఏ దిశగా పయనిస్తున్నాయి? ఆ ప్రాంతానికి గానీ, ఈ ప్రాంతానికి గాని మన చర్చల వల్ల ఏరకమైన నష్టం జరుగుతుందో....

(ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ టి.హరీష్ రావు గారు తమకు ఒక్కసారి మైకు ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

(బెల్)

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః మిత్రమా, మీకు ఖచ్చితంగా క్లారిఫికేషన్ ఇస్తాను. రెండు నిమిషాలు

మిస్టర్ డిప్యూటి స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్. ఆల్ రెడీ వన్ అవర్.... ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః సార్, నేను ఆవేశంతో మాట్లాడట్లేదు సార్. ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను సార్.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ః ఎస్. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః ఎస్ సర్. ఓకే సర్. శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు నిరవధిక నిరాహారదీక్ష చేపట్టడంతో, తెలంగాణ సమాజం మొత్తం గొంతెత్తి 'జై తెలంగాణ' అనడం వల్ల, 2009 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది అధ్యక్షా. ఈ డిసెంబర్ 9 కి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకత ఉన్నది. ఆరోజు అప్పటి ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ గారు ఆంధ్ర రాష్ట్రం ఇస్తున్నామంటూ 1952 డిసెంబర్ 9 నాడు ప్రకటన చేస్తే, ఈ 2009 డిసెంబరు 9న, ఈ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటన చేశారంటే, ఇరు ప్రాంతాలకు

కూడా దీన్నొక పవిత్రమైన రోజుగా గుర్తుంచుకొని మనం అందరం కూడా పండుగ చేసుకోవాల్సిన అవసరమున్నదని మిత్రులందరికీ కూడా తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ ప్రకటన ఏర్పడిన తరువాత రాష్ట్రంలో జరిగిన పరిణామాలు మనకు తెలుసు. ఆ పరిణామాలలో 2009 డిసెంబరు 9న ఒక ప్రకటన వస్తే, 2009 డిసెంబరు 23న మరొక ప్రకటన వచ్చింది. ఆ ప్రకటనల తరువాత...

(బెల్)

ఒక్క నిముషం సార్. ఆ ప్రకటనలకు సంబంధించి ఇరు ప్రాంతాల అభిప్రాయాలను సేకరించేందుకు,...

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి: ఓకే సర్. భావోద్వేగాలను దృష్టిలో పెట్టుకొని ఇరు ప్రాంతాల ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని నియమించింది. దానికి సంబంధించి రిట్ పిటిషన్ నెం.1569/11 dated 23.03.2011. Narayana Reddy against Government of India. ఆ పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం ఏం చెప్పింది? The learned Attorney-General representing the Union of India, submitted that it is only a consultative committee and not a commission constituted under the Commissions of Enquiry Act, 1952. His further contention was that the function assigned to the Committee is only to gather public opinion and to make suggestions and to arrive at a decision on the issue. The political process had to be started. He has also pleaded that the ultimate decision would involve legislative process and that the aggrieved party has to ventilate its grievance only before the political forum and that remedy is not a Court of law.

అధ్యక్షా, 'శ్రీకృష్ణ కమిటీని వేశారు, వారు వివిధ రకాలైన సజెషన్స్ ఇచ్చారు. అందులో ప్రధానమైనది, కీలకమైనది... 'సమైక్యాంధ్ర ప్రదేశ్ ఉంటేనే బాగుంటుందని చెప్పారు' అని చాలా మంది ఈ కమిటీని గురించి రిఫర్ చేస్తున్నారు. దీనికి సంబంధించి కోర్టులో కేసు జరిగి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇచ్చిన జడ్జిమెంట్‌లో విస్పష్టంగా భారత ప్రభుత్వానికి సంబంధించిన మంత్రికి ప్రజాభిప్రాయాన్ని సేకరించి ఇస్తే, పార్లమెంట్ వ్యవస్థలో రాజకీయపరమైన నిర్ణయం తీసుకోవడం కోసమే ఈ కమిటీని వేశాము తప్ప, ఈ వ్యవస్థలో చర్చించడానికి కాదని చెబితే, ముఖ్యమంత్రి గారు అంతటి స్థాయిలో ఉండి శ్రీకృష్ణ కమిటీ రిపోర్టుని ఎందుకు చర్చించలేదు అని వాదించడం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఇస్తాను. మీకు మైకిస్తాను. లెట్ హిమ్ కంక్లూడ్. హి ఈజ్ కంక్లూడింగ్. ప్లీజ్ కూర్చోండి. హి ఈజ్ కంక్లూడింగ్.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, ఈ సందర్భంగా నేనేమంటున్నామంటే...

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ః లెట్ హిమ్ కంక్లూడ్. హి ఈజ్ కంక్లూడింగ్. ప్లీజ్ కూర్చోండి. హి ఈజ్ కంక్లూడింగ్. రెవంత్ రెడ్డి గారూ ప్లీజ్ కంక్లూడ్. ఆల్‌రెడీ వన్ అవర్ ఈజ్ ఓవర్. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః సర్. కమింగ్ టు ది పాయింట్ సర్. స్పీకర్ సార్. నేనెవ్వరినీ అగౌరవ పరచే విధంగా మాట్లాడం లేదు. ప్లీజ్ అనుమతించండి సార్. స్పీకర్ సార్ నేనేమడుగుతున్నానంటే....

ఉ.10.50

శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత, దానిని ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి 8 రాజకీయ పక్షాలను పిలిచింది. తెలంగాణ, సీమాంధ్ర ప్రాంతాలకు చెందిన అన్ని పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులమైన మనం ఆ సమావేశాన్ని బహిష్కరించి మనం తప్పుచేశాం కానీ భారత ప్రభుత్వం తప్పేలా అవుతుంది అనే విషయాన్ని తమరి ద్వారా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఆ రిపోర్టులో రకరకాల సూచనలు ఉన్నాయి. ఆ సూచనలు ఏమిటో మనందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత స్థాయిలోని సీ.డబ్ల్యూ.సీ జూలై 30న తెలంగాణ విషయంలో ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నది. తరువాత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కాంగ్రెస్ పార్టీల్లో అత్యున్నత highest ultimate authority సీ.డబ్ల్యూ.సీ. తీసుకున్న నిర్ణయాన్ని ఆ అత్యున్నత స్థానం నియమించిన పీ.సీ.సీ. అధ్యక్షుడు వ్యతిరేకిస్తారా? ఇదెక్కడి వింత? ఇదెక్కడి పద్ధతి? అంటే తెలంగాణ ప్రజల కోరికను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం, సీ.డబ్ల్యూ.సీ తీసుకున్న నిర్ణయాన్ని పీ.సీ.సీ. అధ్యక్షుడు వ్యతిరేకిస్తే తెలంగాణ ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి? అలాగే కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తూ.చ.తప్పకుండా అమలుచేయాల్సిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వాన్ని ధిక్కరించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ శాసనసభను వేదిక చేసుకొని, ప్రభుత్వాన్ని వ్యతిరేకించడమంటే రాజ్యాంగ ద్రోహం అవుతుంది తప్ప ఇంకొకటి కాదన్న విషయాన్ని మిత్రులకు తెలియజేస్తున్నాను. సీమాంధ్రకు సంబంధించిన ముఖ్యమంత్రి గారి చేతిలో అధికారముంది కాబట్టి తెలంగాణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టిన శాసనసభా వ్యవహారాల మంత్రి గారిని మా తెలంగాణ బిడ్డ అయిన శ్రీ శ్రీధర్ బాబును ఆ శాఖ నుంచి తొలగించినపుడు, కాంగ్రెస్ పార్టీలోనున్న తెలంగాణ ప్రాంత సభ్యులు ముఖ్యమంత్రి గారికి వ్యతిరేకంగా గవర్నర్ గారికి ఎటువంటి లేఖ ఇవ్వలేదు. మాకు రాజ్యాంగంపై నమ్మకముంది. మేము నిజంగా ఈ ముఖ్యమంత్రిపై విశ్వాసం కోల్పోయామని మా తెలంగాణ ప్రాంత మంత్రులు ఒకవేళ గవర్నర్ గారికి లేఖ ఇచ్చి ఉంటే ఆ ముఖ్యమంత్రి ఆ కుర్చీలో కూర్చోనేవారా అని నేను ఈ సందర్భంలో అడుగుతున్నాను. తెలంగాణ ప్రాంతం వారికి, సీమాంధ్ర ప్రాంతం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న శ్రీ కిరణ్ కుమార్

రెడ్డి గారికి  ఎంత వ్యత్యాసం ఉందో తెలుస్తుంది. మీకు ఇష్టం లేని పనిని మీ సహచరుడు, మీ మిత్రుడు శ్రీ శ్రీధర్ బాబు ఒక్క నిర్ణయం తీసుకుంటే తక్షణమే అతన్ని పదవి నుంచి తొలగించిన చరిత్ర మీది. మీరు మా ప్రాంతానికి వ్యతిరేకంగా, ౙౙ • చేసిన మీ నాయకత్వంలో పని చేస్తున్న తెలంగాణ సభ్యుల మంచితనాన్ని ఒకసారి అర్థం చేసుకోమని మిత్రులకు తెలియజేస్తున్నాను.

(బెల్)

MR.DY.SPEAKER : Revanth Reddy garu, please conclude. I can not give more than one hour.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ  ఎ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, నేను బిల్లు గురించి మాట్లాడతాను. నిన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ కొన్ని లెక్కలు చెప్పారు.  వాటిని మీ దృష్టికి తెస్తున్నాను. 1957లో రాష్ట్రం మొత్తంలో 4,930 పంపుసెట్లు ఉంటే 231 మాత్రమే తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయని 4,699 సీమాంధ్ర ప్రాంతంలో పంపుసెట్లు ఉన్నాయన్నారు. అంటే ఆనాడు 5 శాతం తెలంగాణ ప్రాంతంలో ఉంటే, 95 శాతం సీమాంధ్ర ప్రాంతంలో ఉన్నాయి. 2014లో మొత్తం రాష్ట్రంలో 30 లక్షలు పంపుసెట్లు ఉంటే, 17 లక్షలు  తెలంగాణ ప్రాంతంలో, 13 లక్షల పంపుసెట్లు సీమాంధ్ర ప్రాంతంలో ఉన్నాయన్నారు. దీన్నిబట్టి చూస్తే తెలంగాణలో 56 శాతం పెరిగింది, సీమాంధ్రలో 44 శాతం ఉంది. సీమాంధ్ర ప్రాంతంలో 95 శాతం ఉన్న పంపుసెట్లు 44 శాతానికి తగ్గి, తెలంగాణ ప్రాంతంలో 5 శాతానికి ఉన్న పంపుసెట్లు 56 శాతానికి పెరిగాయి. దీనికి కారణం పాలకులు కాదా? కాలువలు కట్టి వ్యవసాయానికి నీరు ఇచ్చి ఉంటే, ఈ రోజు మా తెలంగాణ రైతాంగం, మా తెలంగాణ సమాజం లక్షల రూపాయల పెట్టుబడితో పంపుసెట్లు తెచ్చుకోవాల్సిన అవసరం ఎందుకొచ్చిందో ఒక్కసారి ఆలోచించమని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. తెలంగాణ ప్రాంతం సీమాంధ్ర పాలకుల నిర్లక్ష్యానికి  గురికాబడి, సాగునీటిలో అన్యాయం చేయడం వల్లనే ఈ రోజు తెలంగాణ రైతాంగం 17 లక్షల పంపుసెట్లు వేసుకున్నారు. వీటిని ప్రభుత్వం ఇచ్చినవి కావు. రైతాంగం వారి వారి భార్యల పుస్తెలను, భూములను, పాడి అమ్ముకొని, తలను పఠాన్ల దగ్గర గిర్వి పెట్టి లక్షల రూపాయలు అప్పులు తీసుకొని, పెట్టుబడి పెట్టి పంపుసెట్లను వేసుకొన్నారు తప్ప ప్రభుత్వం ఉచితంగా ఇచ్చింది కాదు.

తెలంగాణ ప్రాంతం అభివృద్ధి జరిగిందని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. 1956లో మైనర్ ఇరిగేషన్‌లో  4,47,236 హెక్టార్లు ట్యాంకుల క్రింద, చెరువుల క్రింద తెలంగాణ ఆయకట్టు ఉంటే 2001లో 2,69,492 హెక్టార్లకు పడిపోయింది. 11 లక్షల ఎకరాలు చెరువులు, కుంటల క్రింద ఉన్న ఆయకట్టు ఈ రోజు 5 లక్షలకు పడిపోయిందంటే ఈ చెరువులు, కుంటలను విధ్వంసం చేసి, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ ప్రాంతంలో చెరువులు, మడుగులన్నీ ఎండిపోయాయి.

---

• Expunged as ordered by the Chair

ఈ లెక్కలు నేను ఇవ్వడం లేదు, బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ అధికారికంగా ఇచ్చిన డాక్యుమెంట్‌లో ఉన్నాయి.

(అంతరాయం)

MR.DY.SPEAKER : Revanth Reddy garu, please conclude.

SRI. A. REVANTH REDDY: I am coming to the point. కాలువల ద్వారా నీరు పారితే రైతుకు ఎకరానికి అయ్యే ఖర్చు రూ.200/- నుంచి రూ.300/- మాత్రమే. అదే తెలంగాణలో రెండు ఎకరాల భూమి ఉండి బోరు వేసుకొని వ్యవసాయం చేసుకోవాలనుకుంటే రూ.2 లక్షలు పెట్టుబడి పెట్టిన తరువాత సంవత్సరానికి రూ.3,000/- నుంచి రూ.4,000/- ఖర్చు అవుతుంది. నేను ఈ సందర్భంగా ఒకటే అడగదలచుకున్నా, సీమాంధ్రను ఏ దేవతలు, ఏ దేవుళ్ళు పాలిస్తున్నారు, తెలంగాణ ప్రాంతాన్ని ఏ దయ్యాలు పాలిస్తున్నారో ఒకసారి ఆలోచించాల్సిన అవసరముంది. ఇంత అన్యాయం జరుగుతుంటే తెలంగాణ ప్రాంత ప్రజల కడుపులు రగులుతుంటే, మా గుండె మండుతుంటే మేము తెలంగాణ రాష్ట్రమడిగితే వెకిలి చేస్తారా అని ఈ సందర్భంగా అడగదలచుకున్నాను.

ఈ సందర్భంగా నేను నా స్వీయానుభవాన్ని చెప్పదలచుకున్నాను. నాదొక ఆర్థికంగా అభివృద్ధి చెందిన గ్రామం. మేము కూడా కాస్తోకూస్తో ఆర్థికంగా ఉన్న వాళ్లమే.

(బెల్)

నేను చదువుకోడానికి హైదరాబాదులో ఉంటే, నా తండ్రి గారు చనిపోతే మా గ్రామానికి వెళ్ళాను. పద్ధతి ప్రకారం, దహన సంస్కారాలు అయిన తరువాత స్నానం చేసి ఇంటికి వెళ్ళాలి. ఎండాకాలమొస్తే ఏ బావిలో రోజుల తరబడి ఈత కొట్టామో ఆ బావి ఎండిపోయింది. బోరు దగ్గరకు వెళ్ళి స్నానం చేద్దామనుకుంటే కరెంట్ లేదు. నాకున్న పరిచయాలతో కరెంట్ వేయిస్తే, బోరులో నుంచి నీరు రావడం లేదు. స్నానం చేయవలసిన సమయంలో నెత్తి మీద నీరు చల్లుకొని ఇంటికొచ్చాం. తెలంగాణ ప్రాంతం నిర్లక్ష్యం కావడానికి కారణం పాలకులన్న విషయం అప్పుడు అర్థమయింది. ఈ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో ప్రాజెక్టులను కట్టివుంటే, తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారే పరిస్థితి వచ్చివుండేదా? ఒక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని గుండెల మీద చేయి వేసుకొని చెప్పమనండి.

జూబ్లీహిల్స్‌లో బంగళా ఉండి, ఫారిన్ కారులో తిరిగే నాకు, నా తండ్రి చనిపోతే నెత్తి మీద నీళ్ళు చల్లుకొనే పరిస్థితి ఈ సమైక్య రాష్ట్రంలో వచ్చిందంటే, మేము ఎందుకు ఈ సమైక్య రాష్ట్రంలో కలిసి ఉండాలని నేను అడుగుతున్నాను. ఈ విషయంలో మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాను.

నీటిపారుదల రంగంలో ఆంధ్రాకు రూ.31,360 కోట్లు, రాయలసీమకు రూ.28,855 కోట్లు, తెలంగాణకు రూ.44,150 కోట్లు ఖర్చు పెట్టామని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు.

1960లో ఖర్చు పెట్టిన వేల కోట్లకు ఇప్పుడు పెట్టిన వేల కోట్లకు సమానమా? అప్పట్లో రూ.1,000 కోట్లు ఖర్చు పెట్టివుంటే నాగార్జునసాగర్ కట్టివుండే వాళ్లం. ఈ రోజు రూ.5,000 కోట్లు ప్రాణహిత-చేవెళ్లకు ఖర్చు పెడితే, కనీసం డ్రాయింగ్స్ పూర్తి కాలేదు, కొంత మట్టి తీసి ప్రక్కకు కూడా వేయలేదు. తెలంగాణ ప్రాంతంలో ఖర్చు పెట్టిన వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో ఒక్కసారి ఆలోచించాల్సిన బాధ్యత లేదా?

ఉ.11.00 జివైజి/డివిఎల్

నేను నా జిల్లా గురించి చెబుతాను. మా పాలమూరు జిల్లాలో ఈ రోజు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్ ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఎందుకు పూర్తి కావడం లేదు? పది వేల కోట్ల రూపాయలు మా పాలమూరు జిల్లాకు ఖర్చు పెట్టినా ఇంత వరకు ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. అన్నీ అసంపూర్తిగానే వున్నాయంటే పాలకుల నిర్లక్ష్యం వుందా లేదా ఒక్కసారి ఆలోచన చేయండి. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల కోసం కట్టిన ఆర్డీఎస్ ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు దగ్గర కర్నూలు రైతులు బరిసెలతో, కత్తులతో వచ్చి మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగం మీద దాడి చేస్తుంటే ఇవ్వాళ మాకు వాళ్లకూ రాజకీయపరమైన విబేధాలున్నా మంత్రి డి.కె. అరుణ గారు, కల్వకుంట్ల కవిత గారు ఇద్దరు ఆడపడుచులు అడ్డు నిలబడ్డారు తప్ప ప్రభుత్వం తరఫు నుంచి వచ్చి ఎవరూ కాపాడ లేదు ఎందుకు అధ్యక్షా? కాని పాలమూర్ జిల్లా రైతాంగం కోసం మా ఆడబిడ్డలు నిలబడ్డ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చి మా హక్కులను కాపాడి వుంటే మేం సమైక్య రాష్ట్రంలో వుండడానికి ఒక్క క్షణమైనా ఆలోచన చేసి వుండేవాళ్లం. అందుకే ఈ రోజున ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని కోరుకుంటున్నాం.

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః అయిపోయింది అధ్యక్షా, ఐ యామ్ గోయింగ్ టు కంక్లూడ్...... అధ్యక్షా, తెలంగాణాకు సంబంధించిన బొగ్గును ఆంధ్ర రాష్ట్రం వాడుకోవడం లేదని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ట్యాక్ట్‌ఫుల్‌గా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను, ఈ సభను ఏ రకంగా తప్పుదోవ పట్టిస్తున్నారో చర్చించుకోవాల్సిన అవసరం వుంది. రాయలసీమకు మాత్రం 39 లక్షల టన్నులు పోతున్నదని చెబుతున్నారు. రాయలసీమ ఈ రోజున ఏమైనా ప్రత్యేక రాష్ట్రంగా వున్నదా? ఆంధ్ర, రాయలసీమ కలిసి ఆంధ్ర రాష్ట్రంగా వుంటే తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం. అదేవిధంగా ఆంధ్రకు పోవడం లేదంటున్న ముఖ్యమంత్రి గారికి నేను ఈ రోజున ఛాలెంజ్ చేస్తున్నాను. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు ప్రతి సంవత్సరం 30 లక్షల టన్నుల బొగ్గు సింగరేణి నుండి తరలిస్తున్నారు. కాని ఆయన చెబుతున్నదేమంటే మేం ఈ రోజున ఓపెన్ రేటు పెట్టి కొంటున్నామంటున్నారు. కాని మీరు ఈ రోజున ఎవరి ఇళ్లల్లో ఆస్తులమ్మి కొనడం లేదు. వీటీపీఎస్‌కు 30 లక్షల టన్నుల బొగ్గు సింగరేణి నుండి తరలిస్తున్నారు. ఈ రోజు ఈ ప్రాంత ప్రజలను, ఈ సభను తప్పుడు సమాచారంతో తప్పుదోవ పట్టిస్తున్న ముఖ్యమంత్రి గారిపై ప్రివిలేజ్ మోషన్ మూవ్‌చేయాల్సిన అవసరమున్నది. అదేవిధంగా నల్గొండ జిల్లాకు సంబంధించి....

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః కృష్ణా నది పరీవాహక ప్రాంతం తెలంగాణాలో 70 శాతముంది. మిగిలిన 30 శాతం వరకు రాయలసీమలో వుంది. మహబూబ్ నగర్ జిల్లా గురించి మాకంటే మీకు ఎక్కువ తెలుసు. ఎందుకంటే మీ కుటుంబం దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి ఆ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అక్కడ కరువు ఎలా విలయతాండవం చేస్తున్నదో, అక్కడి నుండి లక్షల మంది ప్రజలు ఎలా వలసలు పోతున్నారో మీకు తెలియనిది కాదు. ఈ రోజున అక్కడ ఏ గ్రామానికైనా వెళ్లి చూసినట్లయితే కమ్మరి గాని, కుమ్మరి గాని వాళ్ల ఇళ్లల్లో కంప చెట్లు మొలవడం వల్ల ఆ ఇళ్లు కూలిపోతే ఆ ఇళ్లల్లో కేవలం చిన్న పిల్లలు, వాళ్లకు కాపలాగా ముసలి వారు వుంటున్నారు తప్ప ఏ ఇంట్లో కూడా యువకులు లేకుండా గ్రామాలు వదిలి పనుల కోసం వలసలు పోయారంటే దానికి కారణం మన పాలన కాదా అని నేను అడుగుతున్నాను.

నా నియోజకవర్గంలో లగచెర్ల అనే గ్రామం వుంది. మాజీ ఎమ్పి విఠల్ రావ్ గారి గ్రామం నుంచి వచ్చిన 70 మంది కూలీలు ఈ అసెంబ్లీ క్యాంటీన్‌లో పని చేస్తున్నారు. మీరు లైన్లో నుంచోబెట్టి పిలవండి. నిజంగానే మా గ్రామాలు అభివృద్ధి చెంది వుంటే, నిజంగానే మా గ్రామాలలో వ్యవసాయం వుంటే ఒక గ్రామం నుండి 70 మంది వలసలు వచ్చి ఇక్కడ కూలీలుగా పనిచేస్తున్నారటే తెలంగాణా ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో మీరు ఆలోచన చేయండి. ఈ రోజున ప్రభుత్వం పాలమూరు జిల్లా నుంచి వలసలను ఆపామని చెబుతున్నది. కాని పాలమూరు జిల్లా వలసలను ఆపలేదు. కొన్ని లక్షల మంది ముంబైలో కుంగిపోతున్నారు. అప్పులు చేసి పఠాన్లకు అప్పులు కట్టలేని పరిస్థితుల్లో భార్యాభర్తలు అక్కడుంటున్నారు. చిన్నపిల్లలు ముసలోళ్లు తప్ప అక్కడి గ్రామాలలో ఎవరూ లేని పరిస్థితి వున్నది. ఏ మంత్రి వస్తారో రండి నేను మా జిల్లాలలోని గ్రామాల పరిస్థితి చూపిస్తాను. అలాంటి పరిస్థితి అక్కడున్నది. అదేవిధంగా.....

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, మీకు నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్య గురించి చెప్పదలచుకున్నాను. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య వలన అక్కడి ప్రజలు నడుం వంగిపోయి, కాళ్లూ చేతులూ వంకర పోయి బతుకుతున్నారు. ఆ జిల్లాలోని గ్రామాలలో తల్లిదండ్రులు కూలి పనులకు పోయేటప్పుడు వాళ్ల పిల్లలను తాడుతో మంచాలకు కట్టివేసే పరిస్థితి వచ్చిందంటే.... సొంత పిల్లలను ఈ విధంగా మంచానికి కట్టివేసి కూలీ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఈ సమైక్య రాష్ట్రంలో వచ్చింది. అక్కడ పెద్దలు జానా రెడ్డి గారు కూడా వున్నారు. కాదని చెప్పమనండి. అలాంటి నల్గొండ జిల్లా గురించి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నివేదిక ఏమిచ్చారంటే స్లోగా నల్గొండ జిల్లాలో మనుషులు నివసించలేని విధంగా పరిస్థితి తయారవుతుందని అధికారికంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ చెప్పింది. కృష్ణానది పరీవాహక ప్రాంతం కింద మొత్తం 30 లక్షల ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేయాల్సి వుండగా70 శాతం వరకు కృష్ణా నది పరీవాహక ప్రాంతమున్న తెలంగాణా ప్రాంతంలో కేవలం ఐదు లక్షల ఎకరాల ఆయకట్టును మాత్రమే అభివృద్ధి చేసి

పరీవాహకప్రాంతం 30 శాతం వరకు వున్న రాయలసీమలో 25 లక్షల ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేయడం జరిగింది. ఎందుకు ఎస్ఎల్బీసీ పూర్తికావడం లేదో ఒక్కసారి ఆలోచంచండి. మేం ఈ సమైక్య రాష్ట్రంలో త్రాగు నీటి కోసం ప్రభుత్వాల కాళ్లు పట్టుకునే పరిస్థితి వచ్చింది తప్ప మేం ఏం చేసినా ప్రభుత్వాలు కనికరించే పరిస్థితి లేదు. అదే ముఖ్యమంత్రి కుర్చీలో మా వాళ్లుంటే చిత్తూరు జిల్లా తాగు నీటి కోసం మంత్రులు కేబినెట్, శాసన సభ అప్రూవల్ లేకుండా రు. 7,300 కోట్లు సింగిల్ సిగ్నేచర్తో ఆయన జిల్లాలోని ఒక్క ప్రాంతానికి తరలిస్తే ఒక్క తెలంగాణా మంత్రి అయినా ప్రశ్నించారా? అదే కుర్చీలో మా తెలంగాణా వాళ్లు వుంటే మా తెలంగాణా ప్రాంతంలో తాగునీటి కోసం వేల కోట్ల రూపాయలు తరలించి కాళ్లూ నడుం వంకరపోయి, చచ్చిపోతున్న మా తెలంగాణా బిడ్డలను కాపాడుకునే అవకాశం మాకు లేకపోయేదా?

ఈ రోజు పాలమూరు జిల్లా ఎడారిగా మారిపోయింది. మేం వ్యవసాయానికి నీరడగడం లేదు. తాగడానికి నీరడుగుతున్నాం. తాగడానికి నీరివ్వలేని ఈ సమైక్య రాష్ట్రంలో మేమెందుకు కలిసి వుండాలి? ప్రాథమిక హక్కు అయినటువంటి తాగునీరైనా ఇవ్వని ఈ సమైక్య రాష్ట్రంలో మేమెందుకు కొనసాగాలో మా మిత్రులను చెప్పమని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను.

కాబట్టి అధికారం మీ చేతుల్లో వుండి ఇంకెంత కాలం మేం మీ తల మీద గొడుగులా, మీ కాళ్ల కింద చెప్పులా బతకాలి? దాదాపు ఆరు దశాబ్దాలు మీ తల మీద గొడుగులా, మీ కాళ్ల కింద చెప్పులా వున్నాం. ఇక వుండదలచుకోలేదు. ఆకలితోనైనా చస్తాం కాని ఈ అవమానాన్ని, ఈ ఆధిపత్యాన్ని మేం భరించలేం. కాబట్టి తెలంగాణా రాష్ట్రం రావలసిందేనని మీకు నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః కృష్ణా నది మీద, గోదావరి నది మీదా కమిటీలు వేస్తున్నారు. ఆ కమిటీలు వేసే క్రమంలో నేను ఒకటి అడుగుతున్నాను. ఈ రెండు నదులు తెలంగాణా నుంచి ఆంధ్రలోకి ప్రవేశిస్తున్నాయి కాబట్టి వాటి కోసం కేంద్ర ప్రభుత్వం కమిటీ వేస్తున్నది. అయితే ఒరిస్సా నుంచి మనకు మాచ్ఖండ్ నది ప్రవేశిస్తున్నది. దానిని అప్పర్ సీలేరు లోయర్ సీలేరు అంటారు. అప్పర్ సీలేరు విశాఖపట్నం జిల్లాలోవుంటే లోయర్ సీలేరు ఖమ్మం జిల్లాలో వుంటుంది. ఖమ్మం జిల్లాలో మా పెద్దలు నాగేశ్వర రావు గారు కూడా వుంటారు. వాటికి సంబంధించి 240 మెగావాట్లకు విద్యుత్ ప్రాజెక్టు వైజాగ్లో వుంటే 460 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్టు ఇక్కడుంది. అదేవిధంగా 25 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు డొంకరాయి మీద వున్నది. మరి దీని మీద ఎందుకు చర్చించలేదు? అప్పర్ సీలేరుకు సంబంధించిన పరీవాహక ప్రాంతం అంటే అప్పర్ రైపేరియన్ రైట్స్ ఆంధ్రాలో వున్నాయి కాబట్టి దాని మీద కమిటీ వేయలేదు. కాని అప్పర్ రైపేరియన్ రైట్స్ తెలంగాణాలో వుండే కృష్ణా, గోదావరి నదుల మీద కమిటీలు వేసి ఈ రోజు మా హక్కులను తీసికెళ్లి కేంద్ర ప్రభుత్వం చేతుల్లో పెట్టారు. అంటే కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని చైర్మన్గా పెట్టి

ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను సభ్యులుగా చేస్తున్నారు. ఇది ఎలా సాధ్యం? ఇక్కడ ప్రోటోకాల్ ప్రకారం చూసినా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి కంటే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి ఎక్కువ. ఈ రాష్ట్రాన్ని విభజిస్తుంటే ఒక తమిళోడు, ఒక కన్నడోడు, ఒక మరాఠి వాడు కూర్చొని కలిసి ఈరాష్ట్రాన్ని విభజిస్తున్నారని ఈ రోజు మీరంటున్నారు. ఈ మాటే నిజమైతే రేపు భవిష్యత్తులో అదే జల వనరుల శాఖ మంత్రి ఏ కన్నడ వాడో, ఏ మరాఠీవాడో, ఏ ఇతర భాష వారో వుంటే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెళ్లి కూర్చుని అడిగినా ఈ ప్రాజెక్టులు కట్టడానికి అనుమతిస్తారా? మరి దీన్ని ఎందుకు ప్రశ్నించరు? కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి జల వనరుల పంపిణీకి కమిటీని వేసి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వుండాల్సిన ఆధిపత్యాన్ని, అధికారాన్నీ కేంద్ర ప్రభుత్వం కొల్లగొడుతుంటే వాటిని ప్రశ్నించాల్సిన మిత్రులు దానిని ప్రశ్నించకుండా మమ్మల్ని ప్రశ్నించడం ఏమేరకు సమంజసమని నేను అడుగుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః సార్ కంక్లూజన్‌కు వస్తున్నాను......(మైకు ఆపు చేయబడింది)

శ్రీ పి.విశ్వరూప్(అమలాపురం)ః స్పీకర్ సార్, రేవంత్ రెడ్డి గారి స్పీచ్ మీద మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. వారు ఎంత ఫ్లోలో అయినా మాట్లాడుకోవచ్చు. కాని దురదృష్టమేమంటే ఇప్పుడు సభాపతి స్థానంలో దళిత వర్గానికి చెందిన మీరున్నారు. శాసనసభలో అనేక మంది దళిత మంత్రులున్నారు. శాసనసభ్యులున్నారు. మేమున్నాం. ఎన్టీ రామారావు గారి మీద వారికి అభిమానముంటే దానిని వేరే విధంగా చెప్పుకోమని చెప్పండి సార్ మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. కాని మనందరముండగా అంబేద్కర్‌తో ఎన్టీ రామారావు గారిని పోలుస్తూ అభినవ అంబేద్కర్ అనడం అత్యంత దురదృష్టకరం అధ్యక్షా. ఎన్టీ రామారావును అభినవ అంబేద్కర్ అనడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము సార్. అదే ఎన్టీ రామారావు గారి హయాములో పదిరికుప్పం, చుండూరు, కారంచేడులలో దళితులను ఊచకోత కోసిన పార్టీ వాళ్లది.

ఉ.11.10 ni/dvl

అదే ఎన్.టి. రామారావుగారి మీద వైస్రాయ్ హోటల్‌లో చెప్పులు వేశారు. అంటే ఎన్.టి. రామారావుగారితో అంబేద్కర్‌గారిని పోల్చితే అంబేద్కర్ గారి మీద కూడా చెప్పులు వేసినట్లేనా సార్? వాళ్లు ఏమి మాట్లాడుతారు? ఎన్.టి. రామారావుగారిని, అంబేద్కర్‌గారితో పోల్చవద్దు.

శ్రీ డి. నాగేందర్ (కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి)ః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ద్వారా అసెంబ్లీకి పంపించిన బిల్లు మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. వివిధ పార్టీల వారు సుధీర్ఘమైన ప్రసంగాలు చేశారు. ఈ రోజు దీనిని క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే, మనం .................

(ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి రేవంత్‌రెడ్డిగారికి మరికొంత సమయం కేటాయించాలని కోరుతూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

MR.DEPUTY SPEAKER: Please sit down. It is not fair on your part. Your party itself has agreed for ½ an hour. But you have crossed 45 minutes. It is not fair. Please go back. How long will you take? It is not fair.

శ్రీ డి. నాగేందర్‌: కూర్చోవయ్యా రాములు.

(అప్పటికే పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు రేవంత్ రెడ్డిగారికి ఐదు నిమిషాల సమయం కేటాయించాలని కోరుతూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

MR.DEPUTY SPEAKER: Do you mind concluding it…….. Please conclude.

(టిడిపి సభ్యులు పోడియం వద్ద నుండి తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి(ప్రభుత్వ ప్రధాన సచేతక్‌): అధ్యక్షా, మిత్రులు రేవంత్ రెడ్డిగారికి చాలా సమయం ఇచ్చారు. వారికి కేటాయించిన సమయంలో నిర్దిష్టంగా మాట్లాడితే బాగుంటుంది. మాట్లాడిన ప్రతిసారీ పోడియం వద్దకు వచ్చి సభా సమయాన్ని దుర్వినియోగం చేయడం మంచిది కాదు. మిత్రులు మాట్లాడుతూ ఎన్.టి. రామారావుగారు గొప్ప వ్యక్తి అని చెప్పారు. వారి నాయకులు చంద్రబాబుగారి హయాంలో ఈ ప్రాంతానికి బాగా అన్యాయం జరిగిందని వారు చెప్పకనే చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎన్.టి.రామారావుగారిని అంబేద్కర్ గారితో పోల్చడం సరైన పద్ధతి కాదు. అంబేద్కర్‌గారు చేసిన త్యాగం వేరు, ఎన్.టి. రామారావుగారి త్యాగం వేరు. ఆయన ఒక నటుడిగా రాజకీయ జీవితంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయితే, పాపం ఆయనను మామ అని కూడా చూడకుండా అధికారం పోవడానికి ఏ రకంగా కారణం అయ్యారో అందరికీ తెలుసు. ఆయన చనిపోయే కాలంలో ఎంతో పశ్చాత్తాపపడి చనిపోయారనే విషయం అందరికీ తెలిసిందే. రేవంత్ రెడ్డిగారు ఇచ్చిన టైమ్‌ను సరిగా సద్వినియోగం చేసుకుంటే బాగుంటుంది. వారి విమర్శలు కాంగ్రెస్ పార్టీ మీద చేయకుండా, బిల్లు మీద నిర్మాణాత్మక సూచనలు చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: ఇప్పుడు నేను చరిత్ర జోలికి వెళితే రచ్చ అవుతుంది తప్ప ప్రయోజనం ఏమీ లేదు. ఠఠ •ఆ విషయం నేను చెప్పలేదు. మేనకాగాంధీగారు తన స్వీయ చరిత్రలో వ్రాశారని, హిందూ పేపర్‌లో ఆర్టికల్ వచ్చింది. అది చదివితే బాగుంటుంది. ఆనాడు ప్రజాస్వామ్యయుతంగా అధికారం బదలాయింపు జరిగింది తప్ప ఇంకొకటి కాదు. ఆ తరువాత జరిగిన పార్లమెంట్, జిల్లా

• Expunged as ordered by the Chair

పరిషత్తు, మున్సిపల్ ఎన్నికలలో, 1999లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీని గెలిపించారు, చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు ఆమోదించారు. కాబట్టి ఆ మాటలను మిత్రుడు ఉపసంహరించుకోవాలి.

ఈ రోజు ప్రధానంగా మూడు అంశాలు ప్రస్తావించాలి. కామన్ క్యాపిటల్ అని ప్రభుత్వం బిల్లులో ప్రస్తావించింది. కామన్ క్యాపిటల్ అనేది రాజ్యాంగంలో ఎక్కడా లేదు. ఆ ప్రాంత ప్రజలు, ఈ ప్రాంత ప్రజలూ కోరుకోలేదు. ఉన్న పళంగా త్రిశంకు స్వర్గంలాగా ఎందుకు ఆలోచన వచ్చింది? అది ఇరు ప్రాంతాలకు సమంజసం కాదు. అధికారాన్ని గవర్నర్ చేతిలో పెట్టడం కూడా సమంజసం కాదు. ఆ విధంగా అధికారం గవర్నరుకు కట్టపెట్టవలసిన అవసరం లేదు.

In Article 19, i it is stated that " All citizens have the right to reside and settle in any part of the territory" Article 15 says " No citizen shall be discriminated on grounds only of religion, race, caste, sex, place of birth or any of them…………..." అయితే చట్ట ప్రకారం వ్యక్తులు రక్షణ కల్పించే వ్యవస్థలు వద్దు. ఇక్కడుండే వారికి రక్షణ ఉండాలి. దానికి సంబంధించి 1999లో మహారాష్ట్రలో మాఫియాని నిరోధించడానికి మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ వచ్చింది. ఇక్కడ రాజకీయ పార్టీలు, వ్యక్తులు, మోకా లాంటి చట్టం నమూనాలో గవర్నర్ చేతిలో అధికారాలు కట్టపెట్టకుండా ఇక్కడున్న వారికి అధికారాలు కట్టపెట్టాలి.

అదేవిధంగా తెలంగాణాలో 119 మంది శాసనసభ్యులుంటే సీమాంధ్రలో 175 మంది శాసనసభ్యులు ఉన్నారు. మిగతా రాష్ట్రాలలో 1,35000 మందికి ఒక నియోజక వర్గం ఉంటే, మన దగ్గర రెండు లక్షల నుండి ఆరు లక్షల జనాభాకు ఒక నియోజక వర్గం ఉంది. కాబట్టి తెలంగాణాలో ఒక పార్లమెంట్ నియోజక వర్గానికి రెండు అదనపు శాసనసభ్యులను పెంచుకుంటే 153 మంది శాసనసభ్యులు అవుతారు. అలాగే సీమాంధ్రలో కూడా 25 పార్లమెంట్ నియోజక వర్గాలలో, ప్రతి పార్లమెంట్ నియోజక వర్గానికి రెండు శాసనసభ నియోజక వర్గాలను పెంచినట్లయితే 225 శాసనసభ నియోజక వర్గాలు అవుతాయి. ఆ విధంగా నియోజక వర్గాలను పెంచినట్లయితే ప్రజల ప్రాతినిధ్యం పెరుగుతుంది. రాజకీయ అనిశ్చితి తొలగుతుంది. వీటితోపాటు కౌన్సిల్‌లో కూడా తెలంగాణాకు 40 సీట్లు, సీమాంధ్రకు 50 సీట్లు అంటే చాలా చిన్న కౌన్సిల్ అవుతుంది. అలా ఉంటే జిల్లా పరిషత్తు మీటింగును పోలి ఉంటుంది. కాబట్టి కౌన్సిల్ సభ్యులను కూడా పెంచవలసిన అవసరం ఉంది. ఈ ప్రతిపాదనను కూడా అమెండ్‌మెంట్ చేయాలని కోరుతున్నాను. మిత్రులందరూ ఇరుప్రాంతాల ప్రజలు కోరుకుంటున్నారు.

మా మిత్రులను ఇక్కడి వారిని వలస వాదులుగా నేను అనుకోవడం లేదు. సీమాంధ్రలో ఉన్న తెలివి తేటలకు ప్రతినిధులుగా, సీమాంధ్ర కల్చర్‌కు అంబాసిడర్స్‌గా రండి, ఇక్కడ ఉండి వ్యాపారాలు చేసుకోండి, అన్నదమ్ములుగా కలిసి ఉందాము. కాని సెక్రటేరియట్‌లో చక్రం తిప్పుతామంటేనే అభ్యంతరం . మా మీద ఆధిపత్యం చెలాయిస్తామంటేనే అభ్యంతరం అధ్యక్షా. ఇక్కడ వ్యాపారాలు పెట్టుకున్న వారికి భారత ప్రభుత్వం ఖచ్చితంగా రక్షణ కనిపిస్తుంది. ఆ విధంగా

చట్టాలను సవరించవలసిన బాధ్యత ఉంది. వలస వాదులని ఎవరైనా అంటే వారి మీద కేసులు పెట్టండి.

ఇక్కడ ఉండే వాటిని ఎలా పంచుకుంటున్నామో, విశాఖ ఉక్కులో కూడా తెలంగాణా ప్రభుత్వానికి కూడా వాటా కల్పించాలి. అలాగే తెలంగాణాకు సముద్ర తీరం, ఓడరేవులు లేవు కాబట్టి తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాకు కూడా సముద్రం, ఓడరేవులు కావాలని కోరుకుంటున్నాము. సీమాంధ్రకు 1000 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన 28 వేల ఎకరాలకు సంబంధించిన ఒప్పందంలో ఇచ్చిన కోస్టల్ కారిడార్‌ను క్యాన్సిల్ చేశారు. దానిని గవర్నమెంట్ టు గవర్నమెంట్ అడ్జస్ట్‌మెంట్ ఉండాలి. తెలంగాణా ప్రభుత్వానికి ఆ వాన్‌పిక్ భూములను సీమాంధ్రలోని వందల కిలోమీటర్ల కోస్టల్ కారిడార్‌ను తెలంగాణా ప్రాంతానికి కూడా ఇవ్వాలని తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ. 11.20 Crk/Bvr/mustafa

అదే విధంగా బ్రహ్మణి స్టీల్స్ కోసం కడప జిల్లాలో దాదాపు 14,000 ఎకరాల భూమిని సేకరించారు. ఆ భూమిని తెలంగాణా ప్రభుత్వానికిస్తే సోలార్ పవర్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటాం. అదే విధంగా ఇచ్ఛాపురం నుండి హైదరాబాదుకు, హైదరాబాద్ నుండి అనంతపురం వరకూ కనెక్టింగ్ కారిడార్‌ను డెవలప్ చేసి ఎనిమిది లైన్ల రోడ్లు నిర్మించుకుంటే మనందరి సత్సంబంధాలు పెరుగుతాయి. హైదరాబాద్‌లో మెట్రో రైల్ వస్తుంది. కేంద్రప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఈ మెట్రో రైల్‌ను విజయవాడ వరకూ పొడిగిస్తే మన సంబంధాలు బాగుంటాయని తెలుపుతున్నాను. ఇరుప్రాంతాల వారు కలిసి ఉండాలంటే ఇద్దరికీ ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. తిరుమల తిరుపతి దేవస్థానంలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆరాధ్య దైవం. కాబట్టి ఫెయిర్ షేర్ ప్రకారం, మా ప్రాతినిధ్యం ప్రకారం, టిటిడి బోర్డ్ ఛైర్మన్, మెంబర్ పదవులకు, తెలంగాణా ప్రజాప్రతినిధులకు, తెలంగాణా ప్రజలకు అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, తెలంగాణా వైతాళికుడు కాళోజి గురించి చర్చించాల్సిన అవసరం ఉంది. “అన్యాయాన్ని ఎదిరించడం నా జన్మహక్కు, నా విధి, నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి, ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించిన వాడు నాకు ఆరాధ్యుడు “ అని కాళోజి అన్నారు. తెలంగాణా కోసం గళం విప్పిన వెంకయ్యనాయుడు, నారాయణ, చంద్రబాబు నాయుడు గార్లు, తెలంగాణా ప్రజల ఆకాంక్షను మన్నించి, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు సహకరించినందుకు తెలంగాణా ప్రజలు కృతజ్ఞులై ఉంటారు తప్ప ఎవరినీ వ్యతిరేకించరు. తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ ఉండాలి, బడుగు, బలహీన, మైనారిటీలు, మాలాంటి చదువుకున్న వారికి వేదిక ఉండాలి. ఆ పార్టీలో ఉంటాం, ఆ నాయకుడి నాయకత్వాన

తెలంగాణాలో పనిచేస్తాం, తెలంగాణా ప్రజల ఆకాంక్ష మేరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి మేము సహకరిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి (రెవిన్యూ శాఖ మంత్రి): అధ్యక్షా, మిత్రుడు రేవంత్ రెడ్డి గారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మనందరం కలిసి ఉండాలి, కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం. రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందవలసి ఉంది. విశాఖ ఉక్కు గురించి చెప్పారు. అన్ని కలిసి అభివృద్ధి చేసుకుందామని నిజాయితీగా మాట్లాడారు. అందుకు నేను వారిని అప్రిషియేట్ చేస్తున్నాను. వారు ఇంకా మాట్లాడారు. " విశాఖ ఉక్కు మా హక్కు కావాలని " అన్నారు. మాకు అభ్యంతరం లేదు. టిటిడిలో హక్కు కావాలన్నారు, మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. బ్రాహ్మణి స్టీల్స్‌కి సంబంధించి మాకు సింహభాగం కావాలని అన్నారు, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. వంద కిలోమీటర్ల తీరప్రాంతం కావాలన్నారు, వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని ఇవ్వడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మొత్తం 13 జిల్లాలను, హైదరాబాద్‌ని కూడా కలిపి, పువ్వులలో పెట్టి నా మిత్రుడు రేవంత్‌రెడ్డి చేతుల్లో పెట్టడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. సెక్రటేరియేట్‌లో ఆ 13 జిల్లాలకు సంబంధించిన వారు చక్రం తిప్పడానికి మేము ఒప్పుకోము అన్నారు. మేము దానికి తయారుగా ఉన్నాము, మేము వారికి బాధ్యత అప్పగిస్తాము, ఎన్ని సంవత్సరాలు చక్రం తిప్పుకోవాలనుకుంటున్నారో తిప్పుకోమనండి. మేము ఇక్కడే బాండ్ రాసి ఇవ్వడానికి తయారుగా ఉన్నాము. వారినే తిప్పుకోమనండి.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, వారి ఔదార్యాన్ని మేము పాజిటివ్‌గా స్వీకరిస్తున్నాము. పి.వి. నరసింహా రావు గారిని నంద్యాలలో గెలిపించారు, ఈ దేశానికి ప్రధానిగా చేసే అవకాశాన్నిచ్చారు. అదే విధంగా మేము నాదెండ్ల భాస్కర రావు గారిని, రేణుకా చౌదరి గారిని ఖమ్మం జిల్లా నుండి గెలిపించాము. మెదక్ నుండి ఇందిరా గాంధీని, కూకట్‌పల్లి నుండి జయప్రకాశ్ నారాయణ్ గారిని, సికింద్రాబాద్ నుండి జయసుధ గారిని గెలిపించాము. మీరు ఒక్క సహాయం చేస్తే మేము పది సహాయాలు చేశాము. రాష్ట్ర విభజనకు మా సోదరుడు ఒప్పుకుంటే, వారు ముందుకు వస్తే .... కేంద్రప్రభుత్వం, కర్నూలు, అనంతపూర్ అని ఏదో ప్రతిపాదన పెట్టారు. వాళ్లు కేంద్రప్రభుత్వంతో మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు. జై తెలంగాణా అని ఎవరన్నా, వారిని మేము మా గుండెల్లో పెట్టుకుంటాం, మా కల్చర్‌లో భాగం అవ్వండి. మమ్మల్ని వ్యతిరేకించకండి, అమెరికాలో మన వాళ్లు ఏవిధంగా ఉన్నారో, అమెరికా కల్చర్‌ని , అమెరికా గౌరవాన్ని ఏవిధంగా కాపాడుతున్నారో, మా ప్రాంత ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా మాట్లాడనంతవరకూ మీరు ప్రజాప్రతినిధులైనా, సెక్రటేరియేట్‌లో ఉద్యోగస్తులైనా .............

(మైక్ కట్ చేయబడింది )

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి : తెలంగాణా సంస్కృతి, సంస్కారం ఇంకా మేము నేర్చుకోలేదని అనుకోవద్దు రేవంత్ రెడ్డి గారూ. మేము పూర్తిగా నేర్చుకున్నాం. అన్ని అలవాట్లు నేర్చుకున్నాం. అందులో భాగమయ్యాం, కలిసిపోయాం. అందులో అభ్యంతరం లేదు. "జై తెలంగాణా"

అనమంటున్నారు.   ఆంధ్రప్రదేశ్‌కి తెలంగాణా అని పేరు మార్చుకున్నా మాకు అభ్యంతరం లేదు. కలిసే ఉందాం.

ఉ. 11.30

శ్రీ డి. నాగేందర్ :  అధ్యక్షా, రాష్ట్రపతి గారు పంపించిన ఈ బిల్లుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇక్కడ ఇచ్చిపుచ్చుకోవటాలు జరుగుతున్నాయి. చర్చ మొదలైన దగ్గర నుండీ చూస్తున్నాను. తెలంగాణా వాదం ఎందుకు వచ్చిందో ఎవరూ కరెక్ట్‌గా చెప్పడం లేదు. అక్కడ ఆ రెడ్డి మాట్లాడాడు, ఇక్కడ ఈ దేశ్‌ముఖ్ మాట్లాడాడు. వీళ్ల వల్లనే ఈ ఉద్యమం వచ్చిందని చెప్పడానికి ఎవరూ సిద్ధంగా లేరు. జలియన్‌వాలాబాగ్ ఇన్సిడెంట్ గురించి మా సోదరుడు చెప్పాడు. ఆ రకమైన ఇన్సిడెంట్ మన తెలంగాణాలో జరిగిందని ఒక ఉదాహరణ ఇచ్చాడు. దానికి బాధ్యుడైన వారి పేరు చెబితే బాగుంటుంది. హైదరాబాద్ చరిత్ర గురించి చాలా మంది మాట్లాడారు. హైదరాబాద్‌కి మరో పేరు భాగ్యనగరం. హైదరాబాద్‌కి ముందున్న పేరు చాలా మందికి తెలియదు. "దారుల్‌ఫతా "అన్న మాట. చరిత్ర గురించి చెబుతున్నారు. నిన్న చిన్నం రాంకోటయ్య గారు మాట్లాడుతూ భద్రాచలం గురించి చెప్పారు. రాష్ట్రాన్ని 1521 నుండి 1687 వరకూ పర్షియన్స్ పాలించడం జరిగింది. కులీకుతుబ్‌షాషి డైనాస్టీ తరువాత నిజాం పాలన వచ్చింది. కులీకుతుబ్‌షా డైనాస్టీలో నలుగురు తహశీల్దార్లుండేవారు. వారిలో ఒకరు మన భక్త రాందాసు. వారు భద్రాచలంలో రాముల వారి దేవస్థానాన్ని 1674 లో నిర్మించడం జరిగింది. కులీకుతుబ్‌షాషి డైనాస్టీ మొదలుపెట్టిన ట్రెడిషన్ ఇప్పటికీ కంటిన్యూ అవుతుంది. రాముల వారి కల్యాణానికి ఇక్కడి నుండి భద్రాచలానికి పట్టుబట్టలు, ఆణిముత్యాలు పంపించే ట్రెడిషన్‌ని ఇప్పటి వరకూ ఈ ప్రభుత్వం కూడా కంటిన్యూ చేస్తుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సమస్య ఎప్పటి నుండి ఉత్పన్నమయ్యిందో అప్పటి నుండి ప్రతి వారూ హైదరాబాద్ పైనే దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. రేవంత్ రెడ్డి గారు ఒక విషయంచెప్పారు. వారి తండ్రి చనిపోతే, ఆయన ఏ చెరువులో స్నానం చేసేవారో, ఆ చెరువు ఎండిపోతే, అందులో నీళ్లు లేవని, పక్కన బోరుబావిలో నుండి కొద్దిగా నీరు తెచ్చుకొని తల మీద పోసుకున్నానని చెప్పారు. ఆయన ఆ పాలమూరుని వదిలి మల్కాజ్‌గిరి మారడానికి ప్రోగ్రామ్ పెట్టుకున్నారు. పాలమూరు వాళ్లని వదిలేసి ఇక్కడికి రావడానికి ప్రోగ్రామ్ అన్నమాట. ప్రతివాడు హైదరాబాద్‌కి రావడానికి ప్రోగ్రామ్ పెడుతున్నారు. హైదరాబాద్‌కి కావలసిన విషయాలను గురించి ఒక్కరైనా మాట్లాడారా, హైదరాబాద్ ప్రజలు ఏమి కోరుకుంటున్నారో ఎవరూ మాట్లాడడం లేదు. నేను కూడా కాంగ్రెస్ వాదిగా, సోనియాగాంధీ గారిని ప్రత్యేకంగా కలిసినప్పుడు పలు సందర్భాలలో హైదరాబాద్‌కు కావలసిన వాటి గురించి చెప్పాను. హైదరాబాద్ కాస్మోపాలిటన్ సిటీ, ఈ సిటీలో అన్ని కులాలు, మతాలు, ప్రాంతాల వారున్నారు, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారున్నారు కాబట్టి హైదరాబాద్ సిటీని సెపరేట్ స్టేట్‌గా ఇవ్వండి లేదా హైదరాబాద్ సిటీకి సంబంధించి ఏదైనా ఒక నిర్ణయం

తీసుకోండని చెప్పడం జరిగింది. హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మేము సింగిల్ లైన్ రిజల్యూషన్ని సిఎల్పి సమావేశంలో పాస్ చేయడం జరిగింది. అప్పుడు ఎవరూ మాట్లాడలేదు. మేము అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులను కలిసినప్పుడు హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుది, సిఎల్పి సమావేశంలో మీరు ఆ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని చెప్పినప్పుడు, సిఎల్పి సమావేశంలో సింగిల్ లైన్ రిజల్యూషన్ మూవ్ చేసాము. కేంద్రప్రభుత్వం కన్సెన్స్ తీసుకోవాలని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్ని కన్సెన్స్ అడిగారు. కేశవ్ గారు మాట్లాడుతూ సోనియా గాంధీ గారికి భాష సమస్య ఉందన్నారు. వారికెన్ని భాషలు తెలుసో మీకు, మాకు తెలియదు. ఎన్నిసార్లు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చిన తృణప్రాయంగా వదిలేసినటువంటి ఏకైక నాయకురాలు భారతదేశంలో సోనియాగాంధీ గారని చెప్పడానికి గర్వపడుతున్నాను. అధికార ఆకాంక్షను సోనియా గాంధీ గారు ఎప్పుడూ కోరుకోలేదు. ఇక్కడున్న అన్నీ పార్టీ నాయకులు కేంద్రప్రభుత్వానికి నివేదిక ఇచ్చినప్పుడు వారి భాష గురించి తెలియలేదా అని తమరి ద్వారా అడుగుతున్నాను. తెలంగాణాకు సంబంధించి తెలంగాణా వారు నివేదిక ఇచ్చారు. చంద్రబాబు నాయుడు గారు ఏ విధమైన నివేదిక ఇచ్చారని అడుగుతున్నాను. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయాలని చూస్తున్నారు. ఏ ప్రాంత ప్రజలనూ ఇబ్బంది పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్యం కాదు. చరిత్ర చూసినట్లయితే, కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం గురించి పనిచేసింది. బడుగు బలహీన వర్గాలు, ఎస్.సి, ఎస్.టి మైనారిటీల సంక్షేమం గురించి కాంగ్రెస్ పార్టీ పనిచేసింది తప్ప స్వార్థ రాజకీయాల గురించి పనిచేయలేదు. కేశవ్ గారి పేరు చెబితే మళ్లీ వారికి అవకాశం ఇవ్వమంటారు. నేను ఎవరినీ విమర్శించడానికి మాట్లాడడం లేదు. హైదరాబాద్ ప్రజల ఇంట్రస్ట్ని ప్రొటెక్ట్ చేయడం నా బాధ్యత. అయిదు సార్లు సిటీ నుండి ఎన్నికవ్వడం ఆషామాషీ విషయం కాదు. హైదరాబాద్కి కావలసిన వాటి గురించి ఎవరూ ఫోకస్ చేయడం లేదు. నేను కొన్ని సబ్జెక్ట్స్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. సుమారు 22 మిలియన్ యూనిట్ల పవర్ సప్లై హైదరాబాద్కు కావాలి. కేవలం 19 మిలియన్ యూనిట్ల పవర్సప్లై మాత్రమే హైదరాబాద్కి వస్తుంది. 450 యంజిడి త్రాగునీరు హైదరాబాద్కి వస్తుంది. కొన్ని పవర్ ప్రాజెక్టులు మొదలు పెట్టాలని అనుకొని, శంకర్పల్లిలో థర్మల్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ల్యాండ్ అక్విజిషన్ చేయడం జరిగింది. అందుకు రూ. 300 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. హైదరాబాద్ సిటీ హిందూ, ముస్లిమ్‌ల ఐక్యతకు పెట్టింది పేరు. హైదరాబాద్ సిటీ అంటే

حیدرآباد کی گنگا جمنی تہذیب ہندو مسلم اتحاد کی ایک نشانی ہے، جس کیلئے کانگریس پارٹی نے قربانیاں دی ہیں۔

హైదరాబాద్ అని చెబుతారు. హైదరాబాద్ కేంద్రబిందువు లాగ ఉందని చెబుతారు. విడిపోతే హైదరాబాద్లో మతకల్లోలాలు వస్తాయి, మతకల్లోలాల వల్ల హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుందని అంటున్నారు. చరిత్రను చూస్తే, కులీకుతుబ్‌షా పాలనలో అక్కన్న గారు ఆర్మీచీఫ్ గా పనిచేశారు. రాజా కిషన్ ప్రసాద్, రాజా రాంబక్ష్, చందూలాల్ గారు వీళ్లందరూ హిందువులే. అప్పుడులేని మతతత్వం ఇప్పుడు ఎక్కడ వస్తుంది? ఉస్మానియా యూనివర్శిటీలో ఆరోజు నిజాం నిర్మించిన నాలుగు పిల్లర్లమీద హిందూ, ముస్లిం, సిక్, ఇసాయ్ అని ఉంది. 1920 లో నిర్మించారు. అలాంటి

కల్చర్ హైదరాబాద్‌కు ఉంది. అలాంటి కల్చర్‌ను కలుషితం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ వారు మాట్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణా పట్ల చంద్రబాబు నాయుడు, వెంకయ్య నాయుడు, నారాయణ గారు సానుకూలంగా ఉన్నారని చెబుతున్నారు. తెలంగాణా అని ఇక్కడ అంటున్నారు, అక్కడకి వెళ్లి సమైక్యాంధ్ర అని చెబుతున్నారు. వాళ్ల స్టాండ్ ఏమిటో అర్థం కావడం లేదు. చాలా కేటగారికల్‌గా యస్, నేను సమెక్యవాదిని అని మా ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఆయన స్టాండ్ అది. చంద్రబాబు నాయుడు గారిని ఆ విధంగా చెప్పమనండి. అసెంబ్లీ వేదికగా చెప్పమనండి. ముఖ్యమంత్రి గారు ఆ మాట అంటే తెలంగాణా మంత్రులు ఏమి చేస్తున్నారని అంటున్నారు. ముఖ్యమంత్రి గారు అన్న దానికి మేము ఏమి మాట్లాడాలి, మా హైకమాండ్‌తో ఏమి మాట్లాడాలి అనేది మేము చూసుకుంటాము, అది మా బాధ్యత అధ్యక్షా.

ఉ.11.40 /bvk/rss /mm

మేమేమి మాట్లాడాలో మేం మాట్లాడతాం. ముఖ్యమంత్రి గారు తాను సమైక్యవాదినని చెబుతున్నారు. అదే విధంగా మీరు కూడా మీకు అవకాశం వచ్చినప్పుడు ఆ మాట చెప్పాల్సిన అవసరముంది. మాకు అవకాశం వచ్చినపుడు మేం దానికి సమాధానం చెబుతాం. తెలుగుదేశం పార్టీ రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నందున తెలంగాణలో వారి కౌంటర్ బంద్ అయినది, సీమాంధ్రలో బంద్ అయినది. వారి దుకాణం బంద్ అయింది కాబట్టి ఎక్కడో ఒక చోట పాగా వేయాలని ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకొన్నది. సుదీర్ఘమైన పోరాటం చేసిన తెలంగాణ ప్రజల పట్ల మేం కూడా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరాం. అందరి అంగీకారంతో సీఎల్‌పి సమావేశం జరిగిన తరవాత ఏకవాక్య తీర్మానం చేసి పంపించిన తరవాత దానికి కట్టుబడి ఉండాలన్నప్పుడు మా వాదన వేరుగా ఉన్నప్పటికీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి మేం కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని మేం గౌరవిస్తున్నాం. కానీ దురదృష్టవశాత్తు రాష్ట్రంలోని మిగతా పార్టీలు కూడా కాంగ్రెస్ పార్టీపై నింద మోపుతుంటే స్పెక్టేటర్ పాత్ర పోషించడానికి మేం సిద్ధంగా లేమని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులు శ్రీమతి డి.అనసూయచే అంతరాయం)

అందుకే చెబుతాను. సీతక్కా, మీ నాయకుడిని ఆ మాట చెప్పమని చెప్పు. తెలంగాణ వస్తే మీకు కూడా గౌరవం ఉంటుంది. మీరు ఎంత అరచినా మీ దుకాణం బంద్ అవుతుంది. ఏం లాభం? నా బాధ, నా కన్సర్న్ అదే. మా సీతక్కతోబాటు ఇతరులు కూడా కరెక్ట్‌గా చెప్పకపోతే వారి దుకాణం బంద్ అవుతుంది. మేం హైదరాబాద్‌లో ఏదో ఒక విధంగా బయటికి వస్తాం. మాకు సమస్య లేదు. కానీ వారి స్టాండ్ క్లారిటీగా లేదు. వారు మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకోబోతున్నారు.

ڈپٹی اسپیکر صاحب! میں آپ کے ذریعہ یہ کہنا چاہوں گا کہ ایک فرقہ پرست طاقت جو ہندوستان میں ابھرتی جارہی ہے اس کو روکنے کے لئے کانگریس پارٹی نے ہمیشہ احتجاج کیا اور ہم ابھی بھی کریں گے۔ صاحب! ہندوستان میں جو فرقہ پرست طاقت آگے بڑھ رہی ہے، میں نے ابھی دیکھا کہ ہمارے ایک دوست جاکر ان لوگوں کو مبارک بول رہے تھے۔ ہندو مسلم کا جو مسئلہ اٹھا، گنگا جمنی تہذیب کا دوسرا نام حیدرآباد ہے صاحب۔ ہندو مسلم اتحاد کے لئے کانگریس پارٹی نے بہت قربانیاں دی ہیں۔

అందుకే చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ సిద్ధాంతానికి కట్టుబడి ఉంది. ఎవరి మనోభావాలను గాయపరిచే సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీది కాదని చెబుతున్నాను. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు, ఇతర పార్టీలు ఆడుతున్న నాటకాలను సీమాంధ్ర ప్రజలందరూ చూస్తున్నారు. మీరు కేటగారికల్‌గా మీ స్టాండ్ ఏమిటో చెప్పాలని కోరుతున్నాం కానీ మీరు చెప్పడంలేదు. మీ పార్టీ అధ్యక్షుని నిర్ణయం, మీ నిర్ణయం ఏమిటో చెప్పాలి. ముఖ్యమంత్రి గారు చెబుతున్నా, రఘువీరారెడ్డి గారు చెబుతున్నా ప్రజలు ఆలోచిస్తున్నారు కాబట్టి వారు చెబుతున్నారు. వారు పెద్ద మనసుతో చెబుతున్నారు. మీకు ఏమి కావాలో తీసుకోండి, మాకు రాజ్యాధికారం వద్దని వారు చెబుతున్నారు. వారు వారి ప్రాంత ప్రజల ఆలోచనా విధానం చెబుతున్నారు.

హైదరాబాద్ నగరం కోల్పోతామనే ఉద్దేశంతో కొంత మంది సీమాంధ్ర నాయకులు హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలంటే పాండిచ్చేరి లాగా రాజ్యాధికారాలు ఉండే విధంగా చేయమని కోరాం. కానీ అది సాధ్యం కాదు కాబట్టి కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ వస్తుంది కాబట్టి చేయలేమని చెప్పారు. కానీ తెలంగాణ బిల్లులో కొన్ని అంశాలు చూశాను. నగరంలోని పోలీసు విభాగం, హెచ్ఎండీయే, జిహెచ్ఎంసి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటే శాసనసభ్యులు, ప్రజాప్రతినిధుల గౌరవాన్ని తగ్గించినట్లుగా ఉంటుంది కాబట్టి ప్రజాప్రతినిధుల గౌరవం తగ్గించవద్దని కోరుతున్నాను. ఈ రోజున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరాన్ని సెపరేట్‌గా ఉంచినట్లయితే మాకు ఉద్యోగావకాశాలు ఉంటాయని కొంతమంది సీమాంధ్రవాసులు చెబుతున్నారు. మేం చాలా సార్లు హైదరాబాద్ విషయంలో రెఫరెండం నిర్వహించమని కోరాం. అప్పుడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దానితో ఏకీభవించారు. దానితో మేం కూడా ఏకీభవించాం. మా పిల్లల భవిష్యత్తు ఏమిటని చాలా మంది సభ్యులు అడుగుతున్నారు. హైదరాబాద్‌లో అందరికీ సమానంగా ఉపాధి అవకాశాలు గానీ, విద్య, వైద్యం విషయంలో గానీ అందరికీ అవకాశాలు కావాలని మా ఆకాంక్ష.

ప్రధానంగా తెలుగుదేశం నాయకులు ఒక మాట చెబుతున్నారు. వారి నాయకుడు చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరవాత హైదరాబాద్ నగరం చాలా అభివృద్ధి చెందిందని చెబుతున్నారు. హైదరాబాద్ నగర చరిత్ర మనకు తెలుసు. కులీ కుతుబ్‌షా పాలన, నిజాం పాలన నుంచి, గత ముఖ్యమంత్రుల పాలనలో హైదరాబాద్ నగరం ఎంత అభివృద్ధి

చెందిందో అందరికీ తెలుసు. హైటెక్ సిటీలో ఒక బిల్డింగ్ కట్టి హైటెక్ తీసుకొచ్చామని చెబుతున్నారు. ఐటికి సుంబంధించి భారతదేశంలో రూపకల్పన చేసింది, భారతదేశానికి ఐటిని తీసుకొచ్చింది రాజీవ్‌గాంధీ గారు కాదా? అప్పటి నుంచే టెక్నాలజీ అభివృద్ధి చేయాలని శ్యామ్ పిట్రోడా గారిని విదేశాల నుంచి తీసుకొచ్చి ఐటిని భారతదేశంలో అభివృద్ధి చేశారు. భారత ప్రభుత్వం ప్రవేశపెటడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీ గారికి దక్కింది. స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఇక్కడ లేరు. ఈ సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడే స్థాయి మనకు ఉందా అని మనం ఆలోచించుకోవాలి. ఏవో తెల్లకాగితాలు తీసుకొచ్చి ఒప్పందాలని చెబుతున్నారు. ఆరోజున్న పరిస్థితులు వేరు. ఈ రోజు పరిస్థితులు వేరు. ఎక్కడో కరాచీలో ఒక ఎడిటర్ చెప్పిన విషయం చెప్పారు. మిత్రులు కేశవ్ గారు మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి గారి గురించి చెప్పారు. మీ స్టాండ్ విషయంలో మీకు క్లారిటీ లేదని, ప్రజల విశ్వసనీయత కోల్పోయారని నేను స్పష్టం చేయదలచుకున్నాను. హైదరాబాద్‌కు సంబంధించి...............

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

అన్నీ మీరే తెచ్చారు, మేం చేతులూపుకుంటూ కూర్చున్నాం. హైదరాబాద్‌లో ఉన్నవారు ఏమీ అభివృద్ధి చెందకుండా ఉన్నారని అంటున్నారు.

(తెలుగుదేశం సభ్యురాలు శ్రీమతి డి.అనసూయ నుంచి అంతరాయం)

సీతక్కా, నీకు దండం పెడతా, కాస్త కూర్చో. హైదరాబాద్ ప్రజలు పాపం ఎంత అమాయకులంటే వీరు పెట్టుబడులు పెట్టామని చెబుతున్నారు. పెట్టుబడి ఎంత పెట్టారు, ఎంత లాభం పొందారో చెప్పమనండి. హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టామని, మౌలికవసతులు కల్పించామని చెబుతున్నారు. Hyderabad is one of the fastest growing cities in the country. భారతదేశంలో అయిదవ అతి పెద్ద రాజధాని నగరం హైదరాబాద్. ఈ నగరంలో పెట్టుబడి పెట్టినవారిలో మన రాష్ట్రంలోని వారే కాదు, మల్టీ నేషనల్ కంపెనీలు ఎప్పటినుంచో కన్నేసి కంపెనీలు స్థాపించారు. హైదరాబాద్ నగరం సంస్కృతి గానీ, వాతావరణం గానీ అలాంటిది. ఒకసారి నగరానికి వస్తే ఎవరికీ బయటికి వెళ్లాలనిపించదు. హైదరాబాద్ నగరంలో గండిపేట నీరు తాగితే ఎవరికి కూడా బయటకి వెళ్లాలనిపించదు. అదొక ప్రధాన సమస్యగా ఉంది. గండిపేట నీరు అలాంటిది. కాబట్టి హైదరాబాద్ నగరం అభివృద్ధి గురించి మీరెంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. హైదరాబాద్‌లో నిరుద్యోగ సమస్య అంతా ఇంతా కాదు. మీరొకసారి చూసినట్లయితే హైదరాబాద్‌లో లక్షల సంఖ్యలో నిరుద్యోగులున్నారు. హైదరాబాద్ నగరంలో జనాభా లెక్కల ప్రకారం 90 లక్షల జనాభా ఉంది కానీ 1.4 కోట్ల నుంచి 1.5 కోట్ల వరకు హైదరాబాద్‌లో జనాభా ఉంది. హైదరాబాద్ నగరానికి కావలసిన సౌకర్యాలేమిటి? హైదరాబాద్ ప్రజలు కోరుకుంటున్నది ఏమిటి? హైదరాబాద్ సంస్కృతి రోజురోజుకు దిగజారుతున్నది.

ఉ.11.50 MAR/RSS

హైదరాబాద్ ప్రజలంటే కేవలం తెలంగాణా వాళ్లనో లేక సీమాంధ్ర వాళ్లనో కాదు, హైదరాబాద్ ప్రజలంటే ఈ భారతదేశంలో మాట్లాడే 13 భాషలకు సంబంధించిన ప్రజలు హైదరాబాద్ సిటీలో ఉన్నారు. వారి బాగోగులను చూడాల్సిన బాధ్యత హైదరాబాద్‌కు సంబంధించిన ప్రజాప్రతినిధులుగా మా అందరి మీద ఉంది. కాబట్టి నేను పదేపదే చెప్పేదేమంటే మీరు హైదరాబాద్‌కు సంబంధించి రెచ్చగొట్టే విధంగా మాట్లాడొద్దని మనవి చేస్తున్నాను.

ఎప్పుడైతే హైదరాబాద్‌కు సంబంధించి మా వాదనను మేము తీసుకున్నామో, ఎందుకు ఆరోజున మీరు మాట్లాడలేదు? హైదరాబాద్‌ను గురించి ఆరోజున ఎందుకు మీరు సపోర్ట్ చేయలేదు? అప్పుడు మీరు ప్రేక్షక పాత్రను పోషించి ఈ రోజు హైదరాబాద్.. హైదరాబాద్.. అని మాట్లాడటమనేది దురదృష్టకరంగా నేను భావిస్తున్నాను. అదే విధంగా హైదరాబాద్ నగరానికి ఇచ్చే మంచి నీటి విషయంలో గోదావరి నుండి 30 టిఎంసీల నీటిని తీసుకోవాలనే ఒక ప్రతిపాదన ఉంది. మూడు దఫాలుగా, ఫస్ట్ ఫేజ్‌లో 10 టిఎంసీలు, సెకెండ్ ఫేజ్‌లో 10 టిఎంసీలు, థర్డ్ ఫేజ్‌లో 10 టిఎంసీలు అనుకున్నాం. కానీ దానికి సంబంధించిన అఫిషియల్ అలకేషన్ మాత్రం ఎక్కడా లేదు. అఫీషియల్‌గా దానిని అలకేట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ అఫిషియల్‌గా అలకేట్ చేయకుండా కేవలం 30 టిఎంసీల నీరు హైదరాబాద్ నగరానికి వస్తుందని ఒక వేళ మనం అనుకుంటే, అది కేవలం పేపర్లకే పరిమితమవుతుంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ ప్రజలకు మంచి నీటి కొరత వస్తుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ రోజు కొంత మంది సభ్యులు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలు తెలంగాణాలోనే కాదు రాష్ట్రంలో ఉన్న ఇతర ప్రాంతాల్లో కూడా ఉన్నాయని చెప్పారు. దానితో నేను ఏకీభవిస్తున్నాను. తెలంగాణాలోనే కాదు రాష్ట్రంలో ఇంకా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. కర్నూలు, అనంతపురంతో పాటు రాష్ట్రంలో ఉన్న మరి కొన్ని ప్రాంతాల్లో కూడా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. ఈ వెనుకబడిన ప్రాంతాల మీద మనం ఫోకస్ చేయకపోవడం వలన అక్కడ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకని కొన్ని అంశాలను సభ ముందు ఉంచడానికి నేను ప్రయత్నం చేస్తాను. ప్రధానంగా ఏవైతే స్పీడ్‌గా ప్రయాణించే రైళ్లు ఉన్నాయో ఆ రైళ్లను హైదరాబాద్ నుండి వేరే నగరాలకు కూడా అంటే హైదరాబాద్ నుండి కరీంనగర్ గానీ హైదరాబాద్ నుండి వరంగల్ గానీ హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్ గానీ ఈ విధంగా హైదరాబాద్ నుండి వంద కిలో మీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతాలకు కూడా స్పీడ్‌గా ప్రయాణించే రైళ్లను ఏర్పాటు చేసినట్లయితే ఆ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా హైదరాబాద్‌ను మురికివాడలు లేని నగరంగా మార్చాలని చాలా సందర్భాల్లో మనం అనుకున్నాము. ఎందుకంటే హైదరాబాద్ సిటీ ప్రపంచ దేశాలను ఆకర్షిస్తుంది, ప్రపంచ దేశాల్లో ఉన్న అన్ని సిటీలకు ఇది కేంద్ర బిందువుగా మారింది కాబట్టి హైదరాబాద్ నగరానికి ఇప్పటికే ఎన్నో మల్టీనేషనల్ కంపెనీలు వచ్చాయి ఆ కంపెనీలకు హైదరాబాద్ మీద ఒక ఫోకస్ కూడా ఉంది. ఇక్కడ దాదాపు 3000 స్లమ్ ప్రాంతాలు ఉన్నాయి, స్లమ్ ఫ్రీ సిటీని చేయాలనుకున్నప్పుడు దాని

కావాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను, హౌసింగ్ స్కీమ్స్‌ని మనం మొదలు పెట్టాలి. రాజీవ్ ఆవాస్ యోజన పథకం క్రింద మనకు నిధులు వచ్చాయి. కానీ దురదృష్టవశాత్తు ఆ నిధులను మనం పూర్తిగా సద్వినియోగం చేసుకోలేకపోయాము. అదే విధంగా ఏవైతే హౌసింగ్ స్కీమ్స్‌ని మనం తీసుకున్నామో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. ఆ హౌసింగ్ స్కీమ్స్‌ని కంప్లీట్ చేయాల్సిన అవసరం ఉంది. హౌసింగ్ స్కీమ్స్‌ని పూర్తి చేయకపోతే హైదరాబాద్ సిటీ సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని ఎట్లా అనుకుంటాము. ఈ హైదరాబాద్ గురించి మీకు కూడా తెలుసు. ఎందుకంటే ఎంతో కాలంగా మీ ఎడ్యుకేషన్ కూడా ఇక్కడే జరిగింది. హైదరాబాద్ నగరంలో ఉన్న వాటర్ స్కేర్‌సిటీ విషయంలో గానీ స్లమ్ ప్రోగ్రామ్స్ విషయంలో గానీ ఇతర సౌకర్యాలను కూడా కల్పించినప్పుడే ఇది సాధ్యమవుతుంది.

దీనితో పాటు  కొన్ని పార్టీలు ఇతర పార్టీలతో లోపాయికారీ ఒప్పందాలను కుదుర్చుకొని మాట్లాడుతున్నాయి. కాబట్టి రాజకీయంగా కూడా కొన్ని అంశాలను వివరించాల్సిన అవసరం ఉంది. ఇతర రాజకీయ పార్టీల వారు శ్రీమతి సోనియాగాంధీ గారి గురించి కాంగ్రెస్ పార్టీ గురించి ఈరోజు ఏదైతే మాట్లాడుతున్నారో, మీకు నైతిక విలువలు ఉంటే ఒక్కసారి ఆలోచించుకోవాలి. కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఒకటి ఇస్తారు, ఇక్కడ సభలో ఒకటి మాట్లాడతారు, బయట మీడియా దగ్గర ఒకటి మాట్లాడతారు. ఈ రకమైన రెండు నాలుకల ధోరణి వల్ల ఈరోజు ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ రోజున తెలుగుదేశం పార్టీ పూర్తిగా అయోమయ స్థితిలో ఉండి కాంగ్రెస్ పార్టీని దూషిస్తున్నారు. అందుకే నేను చెబుతున్నాను అయోమయం పరిస్థితుల్లో మీరు ఉండి కాంగ్రెస్ పార్టీని దూషించడానికి ప్రయత్నం చేయవద్దు.

(ఈ దశలో టిడిపి సభ్యులు అభ్యంతరాలను వ్యక్తం చేయసాగారు)

మీ పరిస్థితి ఇంకా దయనీయంగా మారబోతోంది. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ  రూపు రేఖలు హైదరాబాద్‌లోనే కాదు తెలంగాణాలోనూ, సీమాంధ్రలోనూ పార్టీ అడ్రస్ గల్లంతయ్యేది గ్యారంటీ అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఈరోజున ఉన్న పరిస్థితుల్లో ఇంకా ప్రజలను అయోమయ పరిస్థితుల్లోకి తీసుకెళ్ళొద్దని మనవి చేస్తున్నాను. ఏవైతే ప్రధానమైన అంశాలు ఉన్నాయో, హైదరాబాద్ అందరిది, ఎవరి జాగీరు కాదు. **Hyderabad is a cosmopolitan city**. హైదరాబాద్ హిందువులది, ముస్లింలది, సిక్కులది, ఇసాయిలది అందరిదీ కాబట్టి హైదరాబాద్ ఎవరి జాగీరు కాదన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రధానంగా నేను కోరేది ఒక్కటే ఈరోజు తెలుగుదేశం పార్టీ స్టాండ్ ఎప్పటివరకైతే క్లారిటీనివ్వరో వారికి ప్రజల్లో విశ్వసనీయత ఉండదని వారు గ్రహించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ఈ దశలో సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు మరియు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించసాగారు)

వారు ఒక ప్రక్కన బిజేపీని పొగుడుతారు, మరొక ప్రక్కన మరొక పార్టీని పొగుడుతారు. ఇంకో ప్రక్కన ఇంకో పార్టీతో కుమ్మక్కవుతారు. కానీ సభలోకి వచ్చి రకరకాల వాదనలను వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రేపు ఎన్నికలు వచ్చినప్పుడు ఎవరికి ఏ రకంగా బుద్ధి చెప్పాలో ఆ రకంగా బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా నేను మనవి చేసుకుంటూ, ప్రధానంగా ఈ యొక్క బిల్లుకు సంబంధించి మా డిమాండ్లను మేము కోరుతున్నాము. ఏదైతే రాజ్యాధికారాలను కేంద్రం పరిధిలో ఉంచారో దానిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ఒక వేళ ఆ రకమైన నిర్ణయాన్ని తీసుకున్నట్లయితే హైదారాబాద్‌లో ఉన్న ప్రజలకు ఇబ్బందికరమైన వాతావరణం ఉంటుంది. అదే విధంగా మూడు ప్రధానమైన ప్రాజెక్టులు, హైదరాబాద్‌కు కావాల్సిన ఎలక్ట్రిసిటీ, ఏదైతే షార్ట్‌ఫాల్ ఉందో దానికి సంబంధించి ఎన్‌టిపిసి నుంచి హైదరాబాద్ ప్రాంతానికి రావాల్సిన షేర్‌ని ఇవ్వడానికి ప్రతిపాదనలు పెట్టాలి. అదే విధంగా కరీంనగర్‌కు సంబంధించి గ్యాస్ బేస్డ్ పవర్ స్టేషన్ ఏదైతే ఉందో దాని నుండి అలకేషన్ కూడా వెంటనే చేయాలని ప్రతిపాదనలు పెట్టాలని కోరుతున్నాము. అదే విధంగా శంకరపల్లి థర్మల్ పవర్ ప్రాజెక్టును, కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టును, భూపాల్‌పల్లికి సంబంధించిన యూనిట్‌ను కూడా వెంటనే టేకప్ చేయాలని, హైదరాబాదుకు సంబంధించి ఏదైతే స్లమ్ క్లియరెన్స్ ప్రోగ్రామ్ ఉందో, జీఓ 166 ని పొడిగించి హైదరాబాద్ ప్రాంతంలో  స్లమ్‌లో ఉన్న వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. ఈరోజున ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ విషయంలో ఎవ్వరు కూడా హైదరాబాద్ మాదని, హైదరాబాదు ఇంకొకరిదని మాట్లాడకుండా, హైదరాబాద్ మా జాగీరు అందరి జాగీరు, ఇది మన అందరి హైదరాబాద్ అని తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

(ఈ దశలో సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించసాగారు)

మ.12.00/KV/DVL

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, మొన్న నా ప్రసంగం పూర్తి కాలేదు.  నా ప్రయత్నమంతా ప్రాంతాల మధ్య విద్వేషాలు ఉండకూడదని.  ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా వారి వారి కర్తవ్యంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశారని చెప్పే ప్రయత్నంలో భాగంగానే చెప్పాను తప్ప నేను ఎవరినీ బాధ పెట్టే ఉద్దేశంతో మాత్రం నా ప్రసంగం లేదు. ఇప్పుడు కూడా నా ప్రసంగం అదే విధంగా ఉంటుంది.  దయచేసి సభ్యులు ఓపికగా వింటే మీకు అర్థమవుతుంది.  మొన్నటి ప్రసంగంలో బొగ్గు అంశం దగ్గర నా ప్రసంగం  ఆపేయడం జరిగింది.

బొగ్గు అంశంలో సింగరేణి కాలరీస్‌కి సంబంధించి మనకు కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా కేటాయింపులు చేసిందనేది నోటిఫికేషన్ నెం. 230

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Yes, Dhulipalla Narendra Kumar.

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్(పొన్నూరు)ః అధ్యక్షా, తమరిని రిక్వెస్ట్ చేసేదేమిటంటే మొన్న కూడా ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మాట్లాడవలసిన అవసరమున్నది కాబట్టి ముందుగా అవకాశమివ్వాలని కోరడం జరిగింది. నేను కోరేదేమిటంటే ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రి గారు మాట్లాడితే బాగుంటుంది. ఎందుకంటే మేం కూడా మా పార్టీ అభిప్రాయాలను చెప్పాల్సిన అవసరమున్నది కాబట్టి ఆ విధంగా మా నాయకుడికి సమయాన్ని ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, మొన్న నా ప్రసంగం మధ్యలో ఆపేశాను. నా ప్రసంగం గంటన్నర సమయంలో పూర్తవుతుంది. ఆ తరువాత వారు మాట్లాడొచ్చు.

బొగ్గు కేటాయింపులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కేటాయింపులు చేస్తుంది. దీంట్లో తెలంగాణ ప్రాంతానికి 57 శాతం, రాయలసీమ ప్రాంతానికి 15 శాతం, ఆంధ్ర ప్రాంతానికి ఒక టన్ను లేకపోయినా కూడా ఈ ఆప్షన్‌లో 4 శాతం కొనుగోలు చేయడం జరిగింది.................

(బి.జె.పి సభ్యుడు డా. నాగం జనార్ధన్ రెడ్డి గురించి అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, నా ప్రసంగం అయిన తరువాత అన్ని లెక్కలకూ సమాధానం చెబుతాను, మీకు కావాలంటే అఫీషియల్ కాపీని కూడా పంపిస్తాను. రాజశేఖర్ రెడ్డి గారు, రోశయ్య గారు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు గ్యాస్ బేస్డ్ ఎలక్ట్రిసిటీ జనరేషన్ గురించి కరీంనగర్ జిల్లాలోని నేదునూరు, శంకర్‌పల్లిలో పునాది రాళ్లు వేసినప్పటికీ ఈ రెండు ప్రాంతాలు తెలంగాణ ప్రాంతానికి చెందినవి కాబట్టే ఇంకా పనులు మొదలుపెట్టలేదని ఈటెల రాజేందర్ గారు చెప్పారు. ఇప్పుడు గ్యాస్ ద్వారా ఉత్పత్తి చేసేందుకు పి.పి.ఏ.ల ప్రకారం 3,356 మెగావాట్లు ఉన్నది. ఇది కాకుండా ఇంకొక 3,000 మెగావాట్లు ఇతరుల దగ్గర ఉన్నది. మనకు గ్యాస్ ఉత్పత్తి తగ్గిపోయి చాలా కొద్దిగా మాత్రమే వస్తున్నది. ఒక్కొక్క మెగావాట్‌కు రూ.4.5 కోట్ల నుంచి రూ.5.00 కోట్లు ఖర్చు అవుతుంది. అంటే మనకు 7,000 మెగావాట్లు ఉత్పత్తి అయ్యే అవకాశముంటే మనకు సరఫరా మాత్రం చాలా కొద్దిగా ఉన్నది. మనకు కేటాయింపులు చేసింది 9.16 MMSCMP ఉంటే పాత పిపిఏకి ఉండేది కూడా పూర్తిగా తగ్గించి బయటి నుంచి కొనుగోలు చేస్తున్నా కూడా మనకు ఉత్పత్తి లేదు. ఐడిల్ కెపాసిటీ అయిపోయింది. 7,000 మెగావాట్లు అంటే రూ.35,000 కోట్ల పెట్టుబడి పెట్టిన తరువాత, ప్రైవేట్ వారైనా సరే వారి జేబు నుంచి పెట్టుబడి పెట్టరు. వారు తీసుకునే రుణాలన్నీ పబ్లిక్ ఆర్గనైజేషన్‌ల నుంచే వస్తాయి. గ్యాస్ బేస్డ్ విద్యుదుత్పత్తి సంస్థలు ఐడిల్‌గా ఉన్నాయి.

గ్యాస్ బేస్డ్ ఎలక్ట్రిసిటీ జనరేషన్ ఏర్పాటు గురించి కరీంనగర్ జిల్లాలోని నేదునూరుకు 2,100 మెగావాట్లకు, శంకర్‌పల్లిలో 1,000 మెగావాట్ల ఏర్పాటు గురించి కేంద్ర ప్రభుత్వ మంత్రివర్యులకు అయిదారు లేఖలు రాశాను. అందులో మనకు ఇన్ ప్రిన్సిపుల్ గ్యాస్ కేటాయింపులిస్తే మేం పనులు జెన్‌కో నుంచి మొదలు పెట్టుకుంటామని రాయడం జరిగింది. ఒక లేఖ చాలా ఘాటుగా కూడా రాశాను, అందులోని సారాంశమేమిటంటే మీరు తెలంగాణ వ్యక్తి అయినప్పటికీ మీరు ఇన్ ప్రిన్సిపుల్ కూడా ఇవ్వడం లేదని రాశాను. వారు దానికి చెప్పిన సమాధానమేమిటంటే మీరు ముందు పనులు పూర్తి చేసుకుంటే ఆ తరువాత మేం నిధులు కేటాయిస్తామని చెప్పారు. కరీంగనగర్ జిల్లాలోని నేదునూరులో 2,100 మెగావాట్లు కట్టాలంటే సుమారు రూ.8,500 కోట్లు ఖర్చు అవుతుంది. శంకర్‌పల్లికి సుమారు రూ.4,500 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ రెండింటికీ మన రాష్ట్ర ప్రభుత్వ నిధులు కేటాయించాలంటే జెన్‌కోకు బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలి. ఇన్ ప్రిన్సిపుల్ లింకేజీ ఇవ్వకుండా ఏ బ్యాంకూ రుణం ఇవ్వదు.

ఇప్పటికే అమలులో ఉన్న 7,000 మెగావాట్లకు లింకేజీ పెట్టిన తరువాత కూడా దానికి గ్యాస్ రావడం లేదు. ఒకవేళ కరీంనగర్ జిల్లాలోని నేదునూరు, శంకర్‌పల్లికి సంబంధించిన గ్యాస్ బేస్డ్ ఎలక్ట్రిసిటీ జనరేషన్‌కు సంబంధించిన పనులు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొదలుపెడితే ఒకవేళ గ్యాస్ లేకపోతే ప్రతి మాసానికి రూ.350 కోట్లు నష్టం వస్తుంది. ప్రభుత్వ సంస్థకు సంబంధించిన జెన్‌కోను కేవలం ఒక్క సంవత్సరమో, రెండు సంవత్సరాలలోనో మూతబడే పరిస్థితి వస్తుంది కనుకనే పనులు మొదలు పెట్టలేదు. గ్యాస్ వసతి మీరు చూపిస్తే కచ్చితంగా ఆ పనులు పూర్తి చేయాల్సిన అవసరమున్నది కాబట్టి పూర్తి చేస్తామని చెప్పాం. దీని గురించి నేను స్వయంగా ప్రధానమంత్రి గారితో కూడా మాట్లాడాను. ప్రస్తుత పరిస్థితులలో గ్యాస్‌కు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. గ్యాస్ ఉత్పత్తి బాగా తగ్గిపోయినందునే పనులు ప్రారంభించలేదనే విషయాన్ని రాజేందర్ గారికి తెలియజేస్తున్నాను. మొన్న నా ప్రసంగంలో ఇరిగేషన్ గురించి చెప్పాను. ఈ రోజు వ్యవసాయం గురించి చెప్పాల్సిన అవసరమున్నది.

మ.12.10 mms/dvl.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: 1956వ సంవత్సరంలో పంటలకు సంబంధించి ముఖ్యంగా వరి, జొన్న, సజ్జ, మొక్కజొన్న, రాగి గానీ ఈ పంటలన్నీ 62 లక్షల ఎకరాల్లో తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఈ పంటలన్నీ పండేవి. There is some mistake here.

డా.నాగం జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా........... వివరాల్లో కూడా పొరపాటుంటే ఎట్లా సార్?

MR.DEPUTY SPEAKER: No running commentary. Please sit down Janardhan Reddy Garu. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రసంగిస్తున్నారు. దయచేసి రన్నింగ్‌త కామెంట్రీ చేయొద్దు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: పొరపాటుంటే నేనే సవరించి చెబుతా. మీ దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన అవసరం నాకు లేదు.

అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించిన ఏరియాను తీసివేసిన తరువాత వరి పంట ఉత్పత్తి 1956వ సంవత్సరంలో 21 లక్షల 51 వేల ఎకరాలు తెలంగాణ ప్రాంతంలో ఉంటే ఈరోజున నేను చెప్పిన పంటలకు గాను దాదాపు 61 లక్షల 32 వేల ఎకరాలు సాగులో ఉంది. అంటే ఆంధ్ర ప్రాంతంలో 1956వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 34% మేరకు నేను చెప్పినటువంటి పంటల విస్తీర్ణం పెరిగింది. రాయలసీమ ప్రాంతంలో ఇవే పంటల విషయంలో 1956వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు .48% మేరకు పంట విస్తీర్ణం తగ్గింది. తెలంగాణ ప్రాంతంలో 138% మేరకు ఆ పంటల విస్తీర్ణం 1956వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పెరిగింది. దీంట్లో మనకు ప్రత్యేకంగా కావల్సింది వరి పంట విస్తీర్ణం రాయలసీమ ప్రాంతంలో తగ్గింది.

వరి పంటకు సంబంధించి ఆంధ్ర ప్రాంతంలో 21 లక్షల 61 వేల మెట్రిక్ టన్నులు పండేది. తెలంగాణ ప్రాంతంలో 5 లక్షల 46 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగేది. అదే రాయలసీమ ప్రాంతంలో 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగేది. నేను 2011-12 వ సంవత్సరపు లెక్కలను చెబుతున్నాను. 2012-13 వ సంవత్సరపు లెక్కల గురించి ప్రస్తుతం చెప్పడం లేదు.

2011-12 వ సంవత్సరంలో వరి ధాన్యం ఉత్పత్తి 21 లక్షల మెట్రిక్ టన్నులుంటే, దగ్గర దగ్గర 69 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఆంధ్ర ప్రాంతంలో ఉత్పత్తి చేయడం జరుగుతోంది. రాయలసీమలో వరి ధాన్య ఉత్పత్తిలో 3.41 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 8.27 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్య ఉత్పత్తి జరిగింది. తెలంగాణ ప్రాంతానికి వచ్చే సరికి 5.46 మెట్రిక్ టన్నుల నుంచి 51.47 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్య ఉత్పత్తి ఈరోజున జరుగుతోంది. అంటే ఆంధ్ర ప్రాంతంలో 2.91% పెరుగుదల ఉంటే, రాయలసీమ ప్రాంతంలో 142%, తెలంగాణ ప్రాంతంలో 842% మేరకు వరి పంట దాన్య ఉత్పత్తిలో పెరుగుదల కనబడుతోంది. ఈ మేరకు వరి దాన్య ఉత్పత్తిలో తెలంగాణ ప్రాంతంలో పెరుగుదల కనబడుతోందంటే, మీరు తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదని అనుకుంటున్నారా? రైతులకు మేలు జరగలేదని మీరు భావిస్తున్నారా? అన్ని విషయాలను ఒకసారి మననం చేసుకోండని నేను సభాముఖంగా తెలంగాణా నాయకులను కోరుతున్నాను.

అధ్యక్షా, విద్య విషయానికొస్తే, 1956వ సంవత్సరంలో ఆంధ్ర ప్రాంతంలో 19,067 పాఠశాలలు, రాయలసీమ ప్రాంతంలో 7,700 పాఠశాలలు ఉజ్జాయింపుగా చెబుతున్నాను. తెలంగాణ ప్రాంతంలో 7,071 పాఠశాలలు ఉన్నాయి. కానీ ఈరోజున ఆంధ్ర ప్రాంతంలో 39,567 పాఠశాలలు ఉన్నాయి. అంటే 101% పాఠశాలల ఏర్పాటు విషయంలో ఆంధ్ర ప్రాంతంలో గ్రోత్ కనబడుతోంది. రాయలసీమ ప్రాంతంలో 7,700 పాఠశాలల సంఖ్య నుంచి 19,716

పాఠశాలలున్నాయి. అంటే 156% మేరకు రాయలసీమ ప్రాంతంలో గ్రోత్ పెరిగింది. తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ నగరాన్ని వదిలేసి 7,071 పాఠశాలలుండేవి గతంలో, ప్రస్తుతం 40,152 పాఠశాలలున్నాయి. అంటే 467% మేరకు పాఠశాలల విషయంలో గ్రోత్ పెరిగిందనే విషయాన్ని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈ వివరాలు Statistical Abstract of Andhra Pradesh 2012 నందు పొందుపర్చబడి ఉన్నాయి. నేను చెప్పిన వివరాలు గవర్నమెంట్ రికార్డ్ ప్రకారమేనని మరొకసారి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పాఠశాలల్లోని ఎన్‌రోల్‌మెంట్ విషయానికొస్తే, ప్రభుత్వ లెక్కల్లోకి వెళ్లడం లేదు. కానీ పర్సెంటేజ్ ప్రకారం చెబుతాను. ఆంధ్ర ప్రాంతంలో ఎన్‌రోల్‌మెంట్ 1955-56వ సంవత్సరం నుంచి 2011-12 వ సంవత్సరం వరకు 175% పెరిగింది. రాయలసీమ ప్రాంతంలో 346% మేరకు గ్రోత్ పెరిగింది. తెలంగాణ ప్రాంతంలో 1,133% మేరకు పాఠశాలల్లోని విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరిగింది. హైదరాబాద్ నగరంలో 310% అంటే తెలంగాణ ప్రాంతం కంటే హైదరాబాద్ నగరంలో పెరిగిన శాతంలో తక్కువ శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉంది.

పాఠశాలల్లోని ఉపాధ్యాయుల నియామకానికొస్తే, ఆంధ్ర ప్రాంతంలో 1955-56 నుంచి 2011-12 వరకు 215% ఉపాధ్యాయుల నియామకం పెరిగితే, రాయలసీమ ప్రాంతంలో 346% పెరగడం జరిగింది అదే తెలంగాణ ప్రాంతంలో 1,030% మేరకు ఉపాధ్యాయుల నియామకం జరిగింది.

డా.నాగం జనార్ధన్ రెడ్డి: శాతాల్లో కాదు, ఉన్న లెక్కల గురించి చెప్పండి ముఖ్యమంత్రి గారూ.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: అన్ని వివరాలు చెబుతాను. మీరు చాలా సంవత్సరాలు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. మీకు తెలియదంటే నేను నమ్మడం లేదు.

అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో 17,516 మంది ఉపాధ్యాయులు 1955-56లో పనిచేస్తుండగా, ఈరోజున దగ్గర దగ్గర 1,98,000 మంది ఉపాధ్యాయులు తెలంగాణ ప్రాంతంలోనే ఉన్నారనే నిజాన్ని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఆ ప్రకారంగా 1,030% ఉపాధ్యాయ నియామకాల్లో గ్రోత్ పెరిగింది. ఇవన్నీ కూడా ప్రభుత్వ లెక్కలే. Statistical Abstract of Andhra Pradesh, 2012 నందు అన్ని వివరాలు పొందుపర్చబడి ఉంటాయి.

అధ్యక్షా, అంశాలన్నీ వివరంగా సభాముఖంగా ఎందుకు చెబుతున్నానంటే అన్ని రంగాల్లో కూడా ముఖ్యంగా వ్యవసాయంలో గానీ, ఇరిగేషన్‌లో గానీ, విద్యుత్ రంగంలో గానీ, విద్యారంగంలో గానీ తెలంగాణ ప్రాంతం ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల కంటే ఎక్కువగా ఏ విధంగా మెరుగ్గా అభివృద్ధి జరిగిందో గమనించాలని నేను సభాముఖంగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

కళాశాలల గురించి చెప్పదలచాను. 1955-56 లో ఆంధ్ర ప్రాంతంలో 30 డిగ్రీ మరియు సైన్స్ కళాశాలలున్నాయి. ఈరోజున ఆంధ్ర ప్రాంతంలో 2,688 డిగ్రీ మరియు సైన్స్ కళాశాలలున్నాయి. రాయలసీమ ప్రాంతంలో ఆనాడు కేవలం 6 డిగ్రీ మరియు సైన్స్ కళాశాలలుండగా, ప్రస్తుతం 1,111 డిగ్రీ మరియు సైన్స్ కళాశాలలున్నాయి. అయితే తెలంగాణ ప్రాంతంలో ఆనాడు 15 డిగ్రీ మరియు సైన్స్ కళాశాలలుండగా అందులో 14 డిగ్రీ మరియు సైన్స్ కళాశాలలు హైదరాబాద్‌లో ఉండగా తెలంగాణ ప్రాంతమైన వరంగల్ నందు ఒక కళాశాల ఉండేది. అట్లాంటిది ప్రస్తుతం 3,213 డిగ్రీ మరియు సైన్స్ కళాశాలలున్నాయి.

(ఆ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి వారి స్థానంలో నిల్చొని అధ్యక్షా, అన్నీ ప్రభుత్వ కళాశాలలేనా అని అన్నారు)

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: అన్నీ కలిసే ఉన్నాయి. ప్రొఫెషనల్ కళాశాలల విషయాన్ని చర్చిస్తే, ఆంధ్ర ప్రాంతంలో 1955-56లో 11 కళాశాలలుంటే, ఈరోజున 937 ప్రొఫెషనల్ కళాశాలలున్నాయి. రాయలసీమ ప్రాంతానికంతా కలిపి ఒక ప్రొఫెషనల్ కళాశాల ఉండేది. ఈనాడు ఆ ప్రాంతంలో 432 ప్రొఫెషనల్ కళాశాలలున్నాయి.

మ.12.20 KKR / KU.

ఈ రోజు 937 కళాశాలలు ఆంధ్ర ప్రాంతంలో ఉన్నాయి. రాయలసీమ ప్రాంతంలో ఒక కళాశాల ఉండేది. అటువంటిది, ఈ రోజు 432 కళాశాలలు ఉన్నాయి. తెలంగాణాకు ఆనాడు 8 కళాశాలలు ఉండగా ఈ రోజు 1356 కళాశాలలు తెలంగాణా ప్రాంతంలో ఉన్నాయి. వ్యవసాయం, నీటిపారుదల, విద్య, విద్యుత్ వంటి అన్నీ రంగాలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి జరిగింది అంటే అది ప్రభుత్వం నుండి జరిగింది. ప్రభుత్వంలో ఉన్న ప్రతిఒక్క ముఖ్యమంత్రికి కూడా తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చెందాలనే ఉంటుంది కానీ తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉండాలని ఎవరికీ ఉండదనేది గమనించాలి. తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాకు అన్యాయం చేశారని ఏ రోజూ అడగలేదు. అవసరం ఉన్నప్పుడు వారితో మాట్లాడి మాకు ఇది చెయ్యండి అని చెప్పి పనులు చేయించుకున్నారు తప్ప అభాండాలు వేయలేదని చెప్పే ప్రయత్నమే నేను ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అభివృద్ధి చెందితేనేమో సీమాంధ్ర ముఖ్యమంత్రులకు సంబంధం లేదు అంటారు. అభివృద్ధికి సంబంధించని వేరే అంశాలు ఉంటే, సీమాంధ్ర ప్రాంతపు ముఖ్యమంత్రులతోనే చెడు జరిగింది అంటారు.

(ఈ సందర్భంలో రాజకీయాలు గురించి మాట్లాడుతున్నారు సార్ అంటూ తెలంగాణ సభ్యుల నుండి అంతరాయం )

రాజకీయ అంశాలపై కూడా వివరిస్తాను. అధ్యక్షా, హైదరాబాదుతో నాకు గాని నా వయస్సుతో సమాన వయస్సు ఉన్న వారికి చాలా వరకు సంబంధం ఉంది. నేను ఇక్కడే పుట్టి ఇక్కడే చదువుకొని, నేను ఇక్కడే ప్రతి వీధీ తిరిగిన వాడిని. నా స్నేహితులు ఇప్పటికీ ఎక్కువ శాతం తెలంగాణ ప్రాంతం వారే ఉన్నారు. తెలంగాణా జిల్లాలలో ఉన్న ప్రతి ఒక్క నియోజకవర్గంలో కనీసం అయిదు, ఆరు మంది నాతో స్కూల్‌లో చదువుకున్న వారు కానీ, కళాశాలలో చదువుకున్న వారు కానీ, లేదా నాతో క్రికెట్ ఆడిన వారు కానీ ఇప్పటికీ ఉన్నారు. వారందరూ కూడా ఇప్పటికీ నాతో పరిచయాలున్నాయి. నేను ఆడిన క్రికెట్ క్రీడ కూడా హైదరాబాదు జట్టు తరఫునే ఆడాను. మాకు పర్‌ఫెక్ట్ జట్టు ఉంది. ఆంధ్రా జట్టు సెపరేట్‌గా ఉంది, ఆంధ్రా తరఫున ఆడలేదు సుమా. నేను ఉస్మానియా యూనివర్సిటీ తరఫున నిజాం కళాశాల కెప్టెన్‌గా వ్యవహరించాను. సౌత్ ఇండియా యూనివర్సిటీ కెప్టెన్‌ను నేను. అండర్-25, అండర్-22 హైదరాబాద్ జట్టు**కు** నేను కెప్టెన్. నాతోపాటు ఆడిన వారిలో 10 నుండి 12 మంది టెస్ట్ మ్యాచ్‌లు ఆడారు. నన్ను ఆంధ్రప్రాంతం నుండి క్రికెట్ ఆడమని పిలువగా నేను ఆడితే హైదరాబాదు జట్టుకు ఆడతాను, ఆంధ్రాకు ఆడను అని ఆరోజు చెప్పాను. అది మీరు గుర్తుంచుకోవాలి.

(టి.ఆర్.ఎస్. పార్టీ నుండి ఆంతరాయం )

(ఈ దశలో సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

ప్రతి అంశం కూడా నా హృదయం నుంచే మాట్లాడుతున్నాను. తెలంగాణాకు నష్టం జరుగుతోంది అని మాట్లాడుతున్నాను తప్ప తెలంగాణా రాకూడదు అని నేను మాట్లాడటం లేదు అది గుర్తుంచుకోవాల్సిన అవసరం కచ్చితంగా ఉందని నేను కోరుతున్నను. తెలంగాణ వస్తే నాకేమీ నష్టం లేదు. కానీ తెలంగాణా ప్రజలే ఎక్కువగా నష్టపోతారని నేను మాట్లాడుతున్నాను. ఇక్కడ పుట్టి పెరిగాను, నా స్నేహితులు ఇక్కడే ఉన్నారు. అందుకనే నేను మాట్లాడుతున్నాను తప్ప వేరే ఉద్దేశ్యం నాకు లేదు అని సభాముఖంగా తెలియపరుచుకుంటున్నాను. మీరు కూడా ఈ విషయాన్ని మీ మనస్సులో ఉంచుకుంటే ఇంత ద్వేషం నా మీద ఉండదనే విషయాన్ని సభాముఖంగా నేను మీకు తెలియజేస్తున్నాను. హైదరాబాదు అంశం సీమాంధ్ర వారికి చాలా భావోద్వేగమైన అంశం. సీమాంధ్ర ప్రాంతం వారికి, హైదరాబాదుకు కూడా...

(ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Please don't interrupt like that.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః హైదరాబాదులో నివసిస్తున్న సీమాంధ్ర ప్రాంతం నుండి ప్రతి ఒక్క కుటుంబం కూడా చదువు కోసం, ఉద్యోగ అవకాశాల కోసం హైదరాబాదుకు వస్తుంటారు. చాలా మంది శ్రీ కాకుళం , విజయనగరం, విశాఖపట్నం, చిత్తూరు, అనంతపురం, మొదలైన జిల్లాల నుండి గత 50,60 సంవత్సరాలు క్రితం ఇక్కడకు వచ్చి స్థిరపడిన వారు ఉన్నారు. Emotional

attachment ఏది అయితే ఉందో, విభజన జరిగితే ఆ emotional attachment పోతుంది, ఇది నా రాష్ట్ర రాజధాని, నా హైదరాబాదు అనే భావన వస్తుందనే బాధ తప్ప వేరేది ఏమి లేదు అని ఈ సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను. ఇక్కడ పుట్టి, ఇక్కడ పెరిగిన మాకు ఇది మీ రాష్ట్రం కాదు అని ఈ రోజు అంటే ఇది చాలా దురదృష్టకరం అని శ్రీమతి సోనియా గాంధీ గారికి చెప్పిన విషయాన్ని నేను సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. ఇంత మంది హైదరాబాదుతో ప్రేమ, అనుబంధం పెట్టుకుని ఉన్న ఈ తరుణంలో రెండు రాష్ట్రాలుగా విభజించాల్సిన అవసరం ఏమిటి అని స్పష్టంగా మా మంత్రుల బృందంతో, మా ప్రధాన మంత్రితో చెప్పాను. నేను అక్కడ వారితో చెప్పిన మాటలే ఇక్కడ చెబుతున్నాను తప్ప ఒక్క మాట కూడా తక్కువగా ఏమి చెప్పలేదు. ఇంకా ఎక్కువగానే అక్కడ వారితో చెప్పాను. ఈ రాష్ట్రం సమైక్యంగానే ఉంచేందుకు రాష్ట్రం కలిసి ఉంటే లాభాలేమిటో అక్కడ వారికి తెలియజె ప్పాను. ఆ విషయాన్ని సభాముఖంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఇక్కడ ఉన్న Pharma Industry, Information Technology కి సంబంధించి ఆదాయం దగ్గర దగ్గర ఈ సంవత్సరం రూ.62,000 కోట్ల వరకు చేరుకునే అవకాశం ఉంది. అది బయట 10శాతం వరకు కూడా ఉండదు, బహుశా 8-10 శాతం వరకు ఉంటుంది. ఉద్యోగ అవకాశాలు అన్నీ ఇక్కడే ఉన్నందున ఉద్యోగ అవకాశాలను ఆశించిన వారు ఎవరైనా హైదరాబాదుకు రావల్సి ఉంది.

(ఈ దశలో టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యుల వైపునుండి రిజర్వేషన్స్ ఉండవా అంటూ కామెంట్స్ చేశారు)

దేశంలో అన్నీ ప్రాంతాలనుండి ఇక్కడకు ఉద్యోగాల కోసం వస్తుంటారు, రిజర్వేషన్స్ లేవు. కంపెనీలు కూడా అవసరమైన అర్హతలను విస్మరించి ఎవరికీ ఉద్యోగం ఇవ్వరు. ఆ విషయం కూడా నాకు తెలుసు. నేను చదువుకున్న తరువాత హైదరాబాదుకు వస్తే నాకు ఉద్యోగం దొరుకుతుంది అనే ఆశాబంధం ఉందో, దానిని తెంచే విధంగా రాష్ట్రం విడిపోవడం మంచిది కాదు. Hospital, Industry, IT Industry, Pharma Industry, Research Industry, గాని Government of India Industries కూడా హైదరాబాదులో ఉన్నాయి. Higher Educational Institutions అన్నీ హైదరాబాదులో ఉన్నాయి. ఎవరికి అయినా ఆరోగ్యం క్షీణిస్తే హైదరాబాదుకు వస్తారు. అన్ని జబ్బులకు సంబంధించిన ఆసుపత్రులు హైదరాబాదులో ఉన్నాయి. రాష్ట్ర విభజన మొదలైన తరువాత విభజనపై సర్వే జరుగుతున్న సందర్భంగా మహబూబ్ నగర్ ప్రక్కన కర్నూలు ఆసుపత్రిలో అలంపూర్‌కు చెందిన వారు చికిత్స పొందుతున్న రోగిని సర్వే బృందం మీకు రాష్ట్ర విభజన సమ్మతమేనా అని అడుగగా అందుకు వారు సర్వేబృందంతో రాష్ట్రవిభజన మాకు సమ్మతంలేదు అని సమాధానంగా చెప్పారు. ఎందుకంటే మాకు కర్నూలు ప్రక్కనే ఉంది మేము పదిహేను, ఇరవై నిమిషాల్లో కర్నూలుకు చేరుకోవచ్చు మాకు అక్కడ బంధువులు ఉన్నారు. ఆసుపత్రిలో మాకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాత్రికి మా బంధువుల దగ్గర పడుకొని ఉదయాన్నే హాస్పటల్‌కు రావచ్చు. కావలసినవి కొనుక్కొని ఇంటికి వెళ్లవచ్చని కూడా చెప్పారు.

(ఈ సందర్భంగా శ్రీ ఈ టెల రాజేందర్, శ్రీ యన్నంరెడ్డి శ్రీనివాస రెడ్డి గార్లు "ఇలా మాట్లాడటం అన్యాయం, మంచిది కాదు సార్" అని అన్నారు)

MR.SPEAKER: Please don't interrupt.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః మాకు ఇబ్బంది ఉంది, మాకు కర్నూలు ఉంటేనే బాగుంటుంది అన్నారు. నేను ఉదాహరణ చెబుతాను రాజేందర్ గారూ, ఉలిక్కి పడొద్దు. Srinivas garu, I request you to have some patience. నేను చెప్పడం అయిపోయిన తరువాత మీరు ఏం మాట్లాడతారో మాట్లాడండి.

అధ్యక్షా, కర్నూలులో పూలు అమ్ముకునే వారు కూడా అలంపూర్‌లో ఉండే దేవాలయాలకు కూడా పంపిస్తారు. కర్నూలు నుండే పూలు పంపించే ఒక ఆమె చెబుతూ రాష్ట్ర విభజనానంతరం నాపైన ట్యాక్స్ విధిస్తారా అని అడిగింది అంటే పూలు అమ్ముకొని బ్రతికేటువంటి ఆమెలో ఎంతబాధ ఉందో ఒకసారి ఆలోచన చేసుకోండి.

శ్రీ ఈటెల రాజేందర్ ః (మైకు లేకుండా) ముఖ్యమంత్రిగారు చెబుతున్న మాటలు చాలా అన్యాయం సార్. వారు రాజ్యాంగానికి లోబడే మాట్లాడాల్సి ఉంది సార్.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : వారు చెప్పిన మాటలను మీకు తెలియజేస్తున్నాను. తెలంగాణ నుంచి పూలు వస్తాయి అని కాదు. రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పుడు ఈ రాష్ట్రం నుండి ఆ రాష్ట్రానికి పూలు పంపిస్తే ట్యాక్స్ కట్టే పరిస్థితి వస్తుందా అని వారు అడిగిన విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

మ.12.30 KU/JNV/MM

దానికి ఒక ఉదాహరణ ఇస్తాను, అదేమంటే.. మద్రాసు నుంచి ఆంధ్ర విడిపోయినప్పుడు 15, 20 సంవత్సరాల వరకు చిత్తూరు నుంచి రాయవెల్లూరుకు, నెల్లూరు నుంచి మద్రాస్ జనరల్ హాస్పిటల్‌లో డబ్బులు తీసుకోకుండా ఉచిత వైద్యం చేసేవారు. తరువాత 10, 15 సంవత్సరాల నుంచి 30 కి.మీ దూరంలో రాయవెల్లూరుకు వైద్యం కొరకు వెళితే, వారు ఉచితంగా చూడటంలేదు, ఎంటర్‌టైన్ చేయడంలేదు, ప్రభుత్వం ఇచ్చిన ఎల్‌ఓసి కూడా తీసుకోవడం లేదు. అదే పరిస్థితి ఇప్పుడు కూడా వస్తుందని ప్రజలు భయపడుతున్నారు. ఈ రోజు కాకపోయినా ఏదో ఒక రోజు విభజన ఖచ్చితంగా జరిగితే ఇటువంటి పరిస్థితులు వస్తాయని బాధపడుతున్నారు తప్ప వేరే ఉద్దేశ్యం లేదనేది ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. మౌలికసదుపాయల విషయానికి వస్తే అంతా హైదరాబాదులోనే కేంద్రీకృతమై ఉంది, శ్రీకృష్ణ కమిటీ నివేదిక కూడా ఇదే విషయాన్ని చెప్పింది.

(ఈ దశలో సభ్యులు నాగం జనార్ధన రెడ్డి మరికొంతమంది సభ్యులు అభ్యంతరం తెలిపారు)

నిజాలు చెపితే ఉలిక్కి పడద్దండి, వాస్తవాలు గ్రహించాలి. వైద్య సదుపాయాలు కూడా హైదరాబాదులోనే కేంద్రీకృతమై ఉన్నాయి. అన్ని రకాల జబ్బులకు మంచి ప్రైవేటు హాస్పిటల్స్ కానీ ప్రభుత్వ హాస్పిటల్స్ కానీ ఇక్కడే ఉన్నాయి. కాబట్టి విభజన జరిగితే వైద్య సదుపాయాల నిమిత్తం ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు వస్తాయని ఒకసారి స్పష్టంగా గమనించాలని నేను సభ్యులను కోరుత్తున్నాను.

(ఈ దశలో సిపిఐ పార్టీ సభ్యులు శ్రీ గుండా మల్లేష్ గారు "తరువాత కూడా రావచ్చు" అని అన్నారు)

MR.SPEAKER: Please sit down.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః శ్రీకృష్ణ కమిటీ.... మీరూ నేను శాశ్వతం కాదు, ఈ రాష్ట్రానికి నేను 16 వ ముఖ్యమంత్రిని, దేశానికి 13 మంది ప్రధానులున్నారు, కానీ మనలను బట్టి విధానాలుండవు, వ్యక్తులు మారతారు, వ్యక్తులను బట్టి విధానాలు మారతాయి, విధానాలు మారినప్పుడు ప్రజలకు ఇబ్బందికరంగా ఉండకూడదు. 17, 18, 20 ముఖ్యమంత్రులుగా తెలంగాణా వారే అవండి, మేము బాధపడం. కానీ విభజన జరిగితే ఇబ్బందికరమైన పరిస్థితున్నాయనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నానని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను. అదేకాదు, మీరు రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి కొంచెం చెప్పాలి, ఆరోజు పి.వి నర్సింహారావుగారు ప్రధాని అయ్యారంటే, సంజీవరెడ్డి గారు రాష్ట్రపతిగా అయ్యారంటే ఆంధ్రప్రదేశ్ వారిగా మనం గర్వపడ్డాం. ఇప్పుడు కూడా మనం గర్వపడుతున్నాం మన రాష్ట్రం నుంచి ఒకరు ప్రధానిగా, మరొకరు రాష్ట్రపతిగా అయినందుకు. 42మంది పార్లమెంటు సభ్యులు ఉంటేనే ఢిల్లీలో ఏ ప్రభుత్వమున్నా మనకు బలం మనకుంటుంది, ఈ సంఖ్య తగ్గితే మన బలం తగ్గిపోతుందనే విషయం మరచిపోవద్దని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను. మీరు ఊరికనే నన్ను రాజకీయాల్లోకి తెస్తున్నారు. శ్రీకృష్ణ కమిటీ ఏమి చెప్పిందంటే.. ప్రతి సంవత్సరం హైదరాబాదు కార్పొరేషన్‌కు 10.6 శాతం జనాభా మైగ్రేట్ అవుతున్నారని, ఈ 10.6 శాతంలో 15.9 శాతం ఉద్యోగాల కోసం, 57.4 శాతం ఎంప్లాయ్‌మెంట్ అండ్ బిజినెస్ కోసం, 24 శాతం చదువుకోసం వస్తున్నారని చెప్పారు. చదువుకు సంబంధించి కూడా హైదరాబాదు మనకు ఒక ప్రధానమైన నగరం, హైదరాబాదు ప్రపంచ ఖ్యాతి, కీర్తి గడించిన నగరం. దీన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన ఆస్కారం, అవసరం ఉందని తెలియజేస్తున్నారు. ఇప్పుడే నా మిత్రుడు నాగేందర్ హైదరాబాదు గురించి ఎవరూ మాట్లాడలేరని చెపుతున్నాడు.

ارے ہم حیدرآبادی ہیں! مل کر رہنا، وہی ہماری سوچ ہے، ہم وہی کر رہے ہیں۔

(ఈ దశలో ట్రైజరీ బెంచెస్ వైపున ఉన్న కొంతమంది సభ్యులు బల్లలు చరిచి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అనే అంశం మరచిపోవద్దని నేను కోరుతున్నాను. నాకు నాగేందర్‌తో చాలా చిన్నప్పటి నుంచి, నేను కళాశాలలో ఎన్నికల్లో నిలబడినప్పటి నుంచి మంచి సంబంధాలున్నాయి. అదే విధంగా చాలామందితో నాకు ఇటువంటి సబంధాలున్నాయి. మనకు ఉండే ఉద్యోగాలన్నీ కూడా గ్రూప్-1 కన్నా పైన అంటే ఐఏఎస్, ఐపిఎస్ లాంటివి 1500 నుంచి 2000 ఉంటాయి. దాంట్లో 45 నుంచి 50 శాతం బయటి రాష్ట్రాల వారుంటారు. మన రాష్ట్రంలో ఉన్నత పదవుల్లో ఉండాలనుకున్న వారు, బాగా చదువుకున్న వారు 1000 నుంచి 1200 మంది మాత్రమే ఉన్నతమైన ఉద్యోగాల్లో ఉంటారు. ప్రస్తుతం విద్య బాగా పెరిగిపోయింది కాబట్టి మిగిలిన వారు ఎక్కువగా ప్రైవేటు ఉద్యోగాల్లో ఉంటారు. అందుకని యువకులు ప్రైవేటు ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితులు కల్పించకూడదు. ప్రతి ఒక్కరికి అవకాశం వచ్చే విధంగా ఉండాలని నేను కోరుతున్నాను. హైదరాబాదులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాం ప్రస్తుతం వాటి లోతుల్లోకి పోవాల్సిన అవసరంలేదు. హైదరాబాదులో ఎంత ఖర్చు పెట్టినా కూడా, ఎంత ఖర్చు పెట్టారు, ఎందుకు ఖర్చు పెట్టారు అని మీరు ఎవరూ అడగలేదు.

(ఈ దశలో ట్రైజరీ బెంచెస్ వైపున ఉన్న కొంతమంది సభ్యులు బల్లలు చరిచి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఎందుకంటే ఇది మనది, మనందరిది. ఈ హైదరాబాదు అన్ని నగరాల కంటే బాగుండాలని ఆలోచన చేశాం కాబట్టే ఏ పార్టీ అధికారంలో ఉన్నా కూడా ఖర్చుపెట్టి హైదరాబాదు నగరాన్ని ఉన్నతమైన స్థానంలోకి తీసుకురావాలని ప్రయత్నం చేశాం. హైదరాబాదు చుట్టుప్రక్కల మెదక్, నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పరిశ్రమలు వచ్చాయంటే, దానికి కారణం హైదరాబాదుకు దగ్గరలో ఉండాలనే ఉద్దేశ్యంతోనే వచ్చాయనే విషయం మనం మరచిపోకూడదు. విభజన వల్ల హైదరాబాదులో అభివృద్ధి ఆగిపోకూడదు, కలిసుంటేనే అభివృద్ధి బాగా జరుగుతుంది, పెట్టుబడులు బాగా వస్తాయి, పెట్టుబడులు బయట నుంచి కూడా వస్తాయని కూడా నాకు నమ్మకం ఉందని ఆశిస్తున్నాను. ఇది గాక చాలా ముఖ్యమైనటువంటిది లా అండ్ ఆర్డర్. దీన్ని ఈ బిల్లులో ఆషామాషీగా తయారు చేశారు. ఆంధ్రప్రదేశ్ గురించి కానీ, హైదరాబాదు గురించి కానీ తెలిసిన వారు ఎవరూ ఈ విధంగా బిల్లును తయారు చేయలేరు. ఇవన్నీ కూడా చాలా సెన్సిటివ్ అంశాలు. ఒక చిన్న ఇబ్బంది వస్తే పరిస్థితులు ఎక్కడికో వెళ్లిపోతాయి. హైదరాబాదులో గానీ, తెలంగాణాలో గానీ Hypersensitive ప్రాంతాలు చాలా ఉన్నాయి. ఒక దగ్గర మత కల్లోలాలు కానీ, మరేదైనా పరిస్థితులు కానీ వచ్చాయంటే...

(ఈ దశలో సభ్యులు శ్రీ నాగం జనార్ధన రెడ్డి గారు లేచి అభ్యంతరం వ్యక్తం చేశారు)

చాలా వచ్చాయి, చాలా మంది చనిపోయారు, మీరు వాస్తవాలనుంచి దూరంగా పోవాలంటే కుదరదు, వాస్తవాలకు మనం దగ్గరగా ఉండాలి, వాస్తవాలు ఏ విధంగా ఉన్నాయో మనం గమనించి ముందుకు వెళ్లాలి, వాస్తవాలకు దూరంగా పోకూడదు.

MR.SPEAKER: Yes, don't interrupt.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : ఆంధ్రప్రదేశ్‌లో మత కలహాల వల్ల 35 సంవత్సరాల్లో 400 మంది చనిపోయారు, దాదాపు 3000 మందికి ఇబ్బందికరమైన గాయాలు తగిలాయి. ఇది చాలా సెన్సిటివ్ ఏరియా, ఒక చిన్న అంశం వచ్చినా కార్చిచ్చు లాగా లాగా విస్తరించే ప్రమాదం ఉంది. ఎవరు పరిపాలిస్తున్నా చాలా జాగ్రత్తగా చూసుకోవలసిన అంశం ఇది. మనకు ఉన్న పరిస్థితులో ఎప్పుడు వినాయక చవితి వచ్చినా, రంజాన్ వచ్చినా సుమారు 25000 మంది పోలీసులను ఈ 13 జిల్లాలనుంచి తీసుకొని వచ్చి మనం ఇక్కడ సెక్యూరిటీ పెట్టడం జరుగుతుంది. మనం ఒక మాసమో, రెండు మాసాలో లేక అవసరం ఉన్నప్పుడు ఈ సెక్యూరిటీని వాడుతాం. అటువంటిది ఈ 13 జిల్లాలనుంచి సెక్యూరిటీని ఎందుకు తెస్తామంటే.. తెలంగాణా జిల్లాలనుంచి సెక్యూరిటీని డ్రా చేయరు. అక్కడ కూడా సెన్సిటివ్ ఏరియాలో ఏదైనా ప్రమాదం వస్తే ఫ్లేర్ అప్ అయ్యే ప్రమాదం ఉందని, సుమారు 25000 మంది పోలీసులను ఈ 13 జిల్లాలనుంచి తీసుకొని వచ్చి హైదరాబాదులో పెట్టడం జరుగుతుంది. ఇది ఉజ్జాయింపుగా తెలంగాణాలో ఉండే పోలీసుకు 40 శాతం. ఒకవేళ విభజన జరిగితే అదనంగా 40 శాతం పోలీసులను మీరు సంవత్సరం పొడవునా ఒక మాసానికో, రెండు మాసాలకో రిక్రూట్‌చేసి పెట్టుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఆ విధంగా రిక్రూట్ చేసుకోకపోతే ఇబ్బందికరమైన పరిస్థితులొస్తాయని నేను తెలియజేస్తున్నాను.

మ. 12.40 కె.ఆర్.ఆర్./వై.ఎం.ఆర్.

(Responding to the interruption from Sri K.T.R) నువ్వూ, నేను పర్మనెంట్ కాదు సోదరా, We are all passengers in the Train. మనం టెంపరరీ. ఈరోజు ఒక విధంగా ఉండొచ్చు, రేపు వేరే విధంగా అవుతుంది, ఎల్లుండి వేరే విధంగా అవుతుంది. అందుకే నీటిపారుదల విషయంలో అంత గట్టిగా మాట్లాడవలసిన అవసరం వచ్చింది. అధ్యక్షా, గౌరవ ప్రధానమంత్రిగారి స్టేట్‌మెంట్స్

On 13-4-2006 the Prime Minister said in the Chief Ministers Conference:

"Naxalism is the single biggest internal security challenge ever faced by the country."

On 20-12-2007 the Prime Minister said in the Chief Ministers conference on Internal security:

"Not a day passed without an incidence of left wing extremism taking place somewhere rather we cannot rest in peace till we have eliminated this virus." ఇది ప్రధానమంత్రిగారి వ్యాఖ్య.

In 2009 in the D.G.Ps and I.Gs conference, the Prime Minister said:

"The Left wing extremism is perhaps the greatest internal security threat our country faces."

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల నుంచి అంతరాయం)

Irrelevant and irrational talk is not correct. మీరు కొంచెం ఓపిగ్గా వినండి. 21.04.2010వ సంవత్సరంలో 75 మంది సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లు చనిపోయినప్పుడు ప్రెస్‌మీట్‌లో గౌరవ ప్రధానమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ "Left wing extremism is the greatest internal security threat faced by the nation. Recent events have underscored the need for urgent and considered action to root out this problem."

On 23-5-2010 in Chief Ministers Conference on internal security, the Prime Minister said:

"Naxalisim remains the biggest internal security challenge facing our country. It is imperative need to control the left wing extremism for a country's growth."

On 6-6-2013 in Chief Minister's conference on Internal Security the Prime Minister said:

"Left wing extremism is a very great threat to the nation and the states shall come up with concrete measures to deal with." నాకు తెలిసి ప్రధానమంత్రిగారు పది సంవత్సరాల్లో ఇన్ని సార్లు దేశానికి ఇంత పెద్ద థ్రెట్ ఉన్నదని ఏ ఒక్క అంశం పైన చెప్పలేదు. ఈరోజు నేను ఎందుకు చెబుతున్నాను అంటే కేంద్రంలో ఉన్న ఎక్కువ శాతం మావోయిస్టు నాయ కత్వం అంతా కూడా ఆంధ్రప్రదేశ్‌దే. దీంట్లో తెలంగాణ ప్రాంతం వారు నాయకులుగా ఎక్కువ భాగం ఉన్నారు. మీరు బాగా గమనించండి. తెలంగాణ ఒకటే నక్సలిజంతో ఎఫెక్ట్ అవుతుందని నేను ఏరోజు కూడా చెప్పలేదు. రెండు రాష్ట్రాలకు పూర్తిగా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయి. ఇప్పుడు పోలీస్ ఫోర్స్ ఎక్కువగా ఉంది కాబట్టి, మనం అన్నివిధాలా, గట్టిగా ఎదుర్కోగలుగుతున్నాం. ఎకనామిక్ వెల్ఫేర్ ప్రోగ్రామ్స్, సోషల్ వెల్ఫేర్ ప్రోగ్రామ్స్, మనకు సమర్థ వంతమైన పోలీసు బలగాలు ఉన్నాయి కాబట్టి మనం ఎదుర్కోగలుగుతున్నాం. ఇలా కానట్టయితే రెండు రాష్ట్రాలకు ఇబ్బందికర పరిస్థితిలు వస్తాయి. ఒక రాష్ట్రానికి ముప్పు ఉంటే మొత్తం దేశానికే ముప్పు కలిగే పరిస్థితి. అటువంటిది రెండు రాష్ట్రాలు వేరైనప్పుడు, చిన్న రాష్ట్రాలు అయినప్పుడు, పోలీసు బలగాలు తగ్గినప్పుడు నక్సలైట్స్ విజృంభించే ప్రయత్నం చేస్తారు. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. ఈ విషయమై కూడా మనం ఆలోచించాలి. రాష్ట్రం గురించి, దేశం గురించి మనమందరం ఒకసారి కలిసికట్టుగా కూర్చుని ఆలోచించాల్సిన అవసరముందని చెప్పడం కోసమే ఇవన్నీ కూడా చెప్పాల్సివస్తోంది.

రెండు రాష్ట్రాలుగా ఏర్పడితే వచ్చే ఆర్థిక ఇబ్బందుల గురించి చెప్తాను. Annual Plan 2013-14 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్లాన్ బడ్జెట్ సుమారుగా రూ.53,000 కోట్లు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్లాన్ బడ్జెట్ ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ రెవిన్యూ రూ.9000 కోట్లు కలుపుపకొని రూ.69,000 కోట్లు గా ఉంది. అదే విధంగా మహారాష్ట్ర రాష్ట్ర ప్లాన్ బడ్జెట్, ఆ రాష్ట్ర విద్యుత్, ఆర్.టి.సి. మొదలగు వాటి రెవిన్యూతో కలుపుకొని రూ.80,000 కోట్లుగా ఉంది. ఆ విధంగా ప్లాన్ బడ్జెట్‌లో మనది సెకెండ్ హయ్యస్ట్ పొజిషన్‌లో ఉంది. వచ్చే ఐదు సంవత్సరాల్లో మన రాష్ట్ర ప్లాన్ బడ్జెట్ హయ్యస్ట్ పొజిషన్‌కు వస్తుంది. ఎప్పుడు కూడా మన రెవెన్యూ జనరేషన్ బట్టే ప్లాన్ బడ్జెట్ ఉంటుంది. రానున్న ఐదు సంవత్సరాల్లో సుమారుగా రూ.3,40,000 కోట్లు పైచిలుకు ప్లాన్ బడ్జెట్ మన రాష్ట్రానికి వచ్చే ఆస్కారం ఉంటుంది. ఎప్పుడూ కూడా మన ఖర్చులతో పాటు ఆదాయం కూడా పెరిగినప్పుడు మాత్రమే ప్లాన్ బడ్జెట్ ఎక్కువ వస్తుంది. అప్పుడు మాత్రమే ప్రజలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. జి.ఎస్.డి.పి., జి.డి.పి. వాటి వైపు పోనక్కర్లేదు. మొన్న ఒకసారి నేను చెప్పాను. నేను ముఖ్యమంత్రి అయిన రోజుకి ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు సుమారుగా రూ.15,367 కోట్లు ఉంది. దీంట్లో విద్యుత్‌కి సంబంధించిన బకాయిలను బాండ్స్ ఇవ్వడం ద్వారా సుమారుగా రూ.7,300 కోట్లు సెటిల్ చేయడం జరిగింది. మిగతాది అంతా ఇంటర్నల్ జనరేషన్ ద్వారా చేసుకోగలిగాము. మనది పెద్ద రాష్ట్రం కాబట్టి, వనరులు ఉన్నాయి. జాగ్రత్తగా స్ట్రీమ్‌లైన్ చేసుకుని ముందుకు పోగలిగాము. దీనితో పాటు మనం పెద్ద ఎత్తున కొత్త సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకురాగలిగాం. నిధులు ఉంటేనే ఏ సంక్షేమ కార్యక్రమం అయినా, ఏ అభివృద్ధి అయినా జరుగుతుంది తప్ప, నిధులు లేకుండా జరగదు. నిధుల అవసరం రాష్ట్రానికి ఎంతో ఉంది. ఉన్న నిధులను మనం ఏ విధంగా స్ట్రీమ్‌లైన్ చేసుకోవాలనే ఆలోచన చేయాలి. ఈ రోజున సంక్షేమానికి సంవత్సరానికి సుమారు రూ.28,000 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఈ సంక్షేమ ఫలాలు 8 కోట్ల 50 లక్షల కుటుంబాలకు చేరుతోంది. అంటే ఒక్కో కుటుంబానికి 2, 3, 4 సంక్షేమ కార్యక్రమ ఫలాలు చేరుతున్నాయి. ఇవన్నీ ఏవిధంగా అందుతున్నాయి? 32,00,00 లక్షల మందికి ఉచిత విద్యుత్, 7.5 కోట్ల మందికి బియ్యం, దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా దాదాపు రెండు లక్షల కుటుంబాలకు వైద్య సదుపాయం, ప్రతీ సంవత్సరం 8, 9 లక్షల మంది హౌసింగ్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇబ్బంది వచ్చిన సందర్భాల్లో సుమారు 40 నుండి 50 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వగలుగుతున్నాం..... 95 లక్షల మంది రైతులు వడ్డీ లేని ఒక లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్న రైతులు సుమారుగా 95 లక్షల మంది ఉంటే, వారు తీసుకున్న రుణాలపై వడ్డీని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఒక సంవత్సర కాలంలో కట్టాల్సిన పంట రుణం బ్యాంకులో చెల్లించగానే, వెనువెంటనే ప్రభుత్వం నుంచి ఆన్‌లైన్ ద్వారా వాళ్ల అకౌంట్‌లోకి ఆ డబ్బు చేరుతుంది. ఆ విధంగా ఈ ఒక్క సంవత్సరంలో ఇప్పటికి రూ.500 కోట్లు పైచిలుకు మొత్తాన్ని రైతులకు వాళ్ల అకౌంట్‌లలో ఆన్‌లైన్ ద్వారా జమచేయడం జరిగింది. అది రూ.1000 కోట్లు వరకు ఉంటుందని అనుకొంటున్నాం. మహిళా గ్రూపుల్లో ఉన్న సుమారు కోటి 38 లక్షల మంది మహిళలకు రూ.1400 కోట్లను వడ్డీ లేని రుణాలుగా ఇవ్వగలుగుతున్నాం. దేశంలో మహి

ళలు తీసుకొంటున్న రుణాల్లో యాభై శాతం కంటే ఎక్కువగా మన రాష్ట్రంలో మహిళలు తీసుకోగ లుగుతుండటం గర్వ కారణం.

(అధికార పార్టీ వాళ్లు చప్పటు చరిచారు)

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను పెద్ద ఎత్తున మనం చేయగలిగాం. ఉద్యమాల్లో ఉండి స్ట్రీమ్‌లైన్ చేయలేకపోయాం. కనీసం 5, 6 సంవత్సరాల పాటు సరైన మార్గంలో పెట్టగలిగితే, ఎస్సీ, ఎస్టీలంద రికీ ఈ ఫలాలు చేరుతాయి. వారు ఎవ్వరి కంటే తక్కువ కాదు. వారికి సమాన అవకాశాలు వస్తే, వారు కూడా అందరికంటే బాగా అభివృద్ధి చెందగలుగుతారని ఆ ఆశ ఉంది. పే రివిజన్ కమీషన్ వల్ల జీతాలు బాగా పెరుగుతున్నాయి. పి.ఆర్.సి. వల్ల జీతాల కొరకు రూ.9,000 కోట్ల నుంచి రూ.10,000 కోట్లు వరకు అదనంగా ఖర్చవుతుంది. ఈ సంవత్సరానికి జీతాల కొరకు దాదాపు రూ.50 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఉంటే, వచ్చే సంవత్సరానికి అది రూ.60 వేల కోట్లు అయ్యే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఒక్క రాష్ట్రమే కాబట్టి, రాజధానికి అయ్యే ఖర్చు సుమారుగా రూ.4,000కోట్లు. అయితే రెండు రాష్ట్రాలైతే రెండు రాజధానులకు అయ్యే ఖర్చు యాభై శాతం మేరకు పెరుగుతుంది. అంటే రూ.2,000 కోట్లు అదనంగా ఖర్చు అవుతుంది. కాబోయే ఖర్చుకు సమానంగా రెవెన్యూను జనరేట్ చేసుకోవాలి. రాష్ట్రానికి వచ్చే రెవిన్యూ కన్నా అయ్యే ఖర్చులు పెరిగి పోతే, అభివృద్ధికి, వెల్ఫేర్ స్కీమ్స్‌కి నిధులు ఉండవు అనేది తెలియజేస్తున్నాను.

మ.12.50 KRR-GRV

ఒక ప్రక్క 'లా అండ్ ఆర్డర్', ఒక ప్రక్క 'ఇరిగేషన్', ఒక ప్రక్క 'పవర్'... మన దగ్గర నిధులు ఉన్నాయి కాబట్టే ఇంత పెద్ద ఎత్తున పవర్ సబ్సిడీ ఇవ్వగలిగాం. మన దగ్గర నిధులున్నాయి కాబట్టే ఇటువంటివన్నీ కూడా చేయగలుగుతున్నాం.

హైదరాబాద్‌కు సంబంధించిన జనాభా పెరుగుదల రేటును ఒకసారి పరిశీలించాల్సిన అవసరముంది. ప్రతి పది సంవత్సరాలకొకసారి చొప్పున ప్రభుత్వ జనాభా లెక్కల వివరాలు గమనించినట్లైతే, 1981 జనాభా లెక్కల ప్రకారం ఎం.సి.హెచ్. పరిధిలో 21,90,000 మంది నివసిస్తుండగా, హైదరాబాద్ చుట్టుప్రక్కల 1,84,000 మంది నివాసముంటున్నారు. 1991 జనాభా లెక్కల ప్రకారం ఎం.సి.హెచ్. పరిధిలో 30,50,000 మంది నివసిస్తుండగా, హైదరాబాద్ చుట్టుప్రక్కల 13,30,000 మంది నివాసముంటున్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం ఎం.సి.హెచ్. పరిధిలో 36,30,000 మంది నివసిస్తుండగా, హైదరాబాద్ చుట్టుప్రక్కల 21,60,000 మంది నివాసముంటున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎం.సి.హెచ్. పరిధిలో 39,43,000 మంది నివసిస్తుండగా, హైదరాబాద్ చుట్టుప్రక్కల 28,66,000 మంది నివాసముంటున్నారు. అంటే, దాదాపు హైదరాబాద్‌లో నివసిస్తున్న ప్రజల సంఖ్యకు దగ్గరగా చుట్టుప్రక్కల నివసిస్తున్న వారి సంఖ్య పెరిగింది. నియోజక వర్గాల విషయంలో చూసినా కూడా 10 నుండి 12 నియోజక వర్గాలు సీమాంధ్ర ప్రాంతంలో తగ్గితే, తెలంగాణ ప్రాంతంలో పెరిగాయి. ఎందుకంటే, చాలా చోట్ల నుండి

చాలా మంది ప్రజలు వ్యాపారాలు చేసుకోవడానికి గానీ, చదువుకోవడంకోసం గానీ వస్తూండడం వల్లనే ఈ విధంగా జనాభా రేటు పెరగడం జరిగింది.

జుడీషియరీలో ఎంప్లాయ్‌మెంట్ అంతా ఏకపక్షంగా ఒక ప్రాంతం వారికే జరిగిందని శ్రీ ఈటెల రాజేందర్ గారు, ఇంకా చాలా మంది మాట్లాడారు. జుడీషియరీకీ, మనకూ ఏ సంబంధమూ లేదు. కోర్టులకు సంబంధించిన రిక్రూట్‌మెంట్స్ వాళ్లే చేసుకుంటారు. మీరు చెప్పిన లెక్కలు నిజమో, అబద్ధమో నాకు తెలియదు. వారే పరీక్ష నిర్వహించుకొని, వారి పద్ధతిలోనే వారు రిక్రూట్ చేసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం చేయదు. వాళ్లు రిక్రూట్ చేసేప్పుడు 'స్టేట్'ని ఒక యూనిట్‌గా తీసుకుంటారు. అందులో ఏమైనా లోపాలు జరిగివుంటే ఇక్కడున్న ముఖ్యమంత్రులకు అంటగట్టకండి. అది మాకు సంబంధం లేని విషయం. ఇందులో ఏవైనా ఇబ్బందులుంటే వాటినన్నింటినీ పొందుపరచి ఒక లెటర్ రూపంలో ఇస్తే, ఛీఫ్ జస్టిస్ గారిని కలిసి రెప్రజెంట్ చేస్తాను. ఏ ఒక్క ప్రాంతం వారికీ కూడా ఇబ్బంది కలిగించే విధమైన పరిస్థితిని ఎవరూ కలిగించకూడదని నమ్మేవాడిని నేను. మాకు తెలంగాణ ప్రజలంటే ప్రేమలేదనీ, మనసు లేదనీ ఎవరూ చెప్పకండి. ఆ మాటలు వింటూంటే మాకు బాధ కలుగుతుంది. ప్రత్యేకంగా నాకు చాలా బాధ కలుగుతుంది. ఎందుకంటే, నేను ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగిన వాడిని, ఇక్కడే చదువుకున్న వాడిని. నా స్నేహితులంతా చాలా మంది తెలంగాణ వారే. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత నా మొదటి ప్రకటన చేస్తూ 'నేను హైదరాబాదీని' అని చెప్పాను. నడకలో, సైకిల్‌లో, మోటర్ సైకిల్‌లో, బస్సులో, కార్లో, ఇప్పుడు కాన్వాయ్‌లో గానీ నేను హైదరాబాదులో తిరిగనన్ని గల్లీలు మీ తెలంగాణ వారు ఎవరూ కూడా తిరిగి ఉండరు. అంత బాగా ఈ హైదరాబాద్ తెలుసు నాకు. హైదరాబాదే కాదు, నిజామాబాద్, కరీంనగర్, మెట్‌పల్లి, అదిలాబాద్‌కూ వచ్చాను.

తెలంగాణతో నాకున్న సంబంధాలు ఇంతా అంతా కావు. తెలంగాణ వారు ఎందుకు బాధపడుతున్నారు. ఏయే అంశాలు వారిని బాధ కల్గిస్తున్నాయి. ఆ బాధను తొలగించే ప్రయత్నం చేయాలని నేను విశ్లేషణ చేశాను. రాష్ట్రం గురించి మేము నిర్ణయం తీసుకోలేము. కానీ, వారి బాధను తొలగించాల్సిన బాధ్యత నాపై ఉందని, ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తరువాత నా ప్రయత్నం నేను చేయాలనే ఉద్దేశ్యంతో మొట్టమొదటి అడ్వకేట్ జనరల్ పోస్టును తెలంగాణ వారికే ఇచ్చాను. 1956 నుంచి ఇప్పటి వరకు అడ్వకేట్ జనరల్‌గా ఒక్క తెలంగాణ వ్యక్తి కూడా లేరంటే నిజంగా నాకూ ఆశ్చర్యమే. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తెలంగాణ వాళ్లు ఇప్పటికి కూడా ఉన్నారు. మీకు తెలియదు. మీ ఆదిలాబాదు వ్యక్తే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్నారు. అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, లా సెక్రటరీ ముగ్గురు కూడా తెలంగాణ వాళ్లే. ఇద్దరు లా సెక్రటరీలు తెలంగాణ వాళ్లు ఉన్నారు. ఒక్క ఆంధ్రా వ్యక్తి గానీ, రాయలసీమ వ్యక్తి గానీ తెలంగాణ వారిని ఎందుకు పెట్టారని ఇంతవరకు నన్ను అడగలేదు. ఎందుకంటే ఆ దృష్టితో మేము చూడము. ఆ దృష్టి మాకు లేదు. కాంపిటెంట్ పర్సన్ ఉన్నప్పుడు ఖచ్చితంగా చెయ్యాలి. చేసి తీరాలి, చెయ్యాల్సిన బాధ్యత మాపై ఉంది. చేస్తాము, ఇంకా ఎక్కువ చెయ్యాల్సిన అవసరం కూడా ఉంది. ఎక్కడెక్కడ మీకు బాధ కలిగిస్తుందో, ఆ బాధను తొలగించే ప్రయత్నం చేశాం తప్ప, మీకు కొత్త బాధను కలిగించే

విధంగా నేనెప్పుడూ చేయలేదు. నాతోపాటు ఉన్న ఎం.ఎల్.ఏ.లు గాని, మినిస్టర్లు గాని ప్రజల్లో ఎంతో ఇబ్బంది ఉన్నా కూడా నాకూ, ఈ ప్రభుత్వానికి నూటికి నూరు శాతం సహకరించారు. ఈ విషయాన్ని మా నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ గారికి కూడా చెప్పాను. మా ప్రభుత్వాన్ని ఓడించడానికి, నో కాన్ఫిడెన్స్ మోషన్‌ను పెట్టినప్పుడు వాళ్ళని ఎంత ఒత్తిడికి గురిచేసారో నాకూ తెలుసు, వాళ్ళకూ తెలుసు. ఏమేమి ప్రలోభాలు పెట్టే ప్రయత్నం చేశారో. కానీ, తెలంగాణ ఎం.ఎల్.ఏ.ల్లో ఒక్కరు కూడా ఆ ప్రలోభాలకు లొంగలేదు అనే విషయం నేను ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ నుండి బల్లలు చరుస్తూ, హర్షం వ్యక్తం చేశారు)

ఎందుకంటే, నాకు వారి మీద ప్రేమ ఉన్నది. ఇక్కడ ఉన్నది నా ప్రేమ వారిపై గానీ, వారి ప్రేమ నాపై కాదు. ఇది ప్రజల సమస్య. రాష్ట్రం విడిపోతే ఈ రాష్ట్ర ప్రజలకు శాశ్వతంగా ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయనే బాధతో చెప్తున్నానే గానీ, వేరే ఉద్దేశం లేదని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణ ఉద్యోగులు వచ్చి మాకు ఎన్నో సమస్యలు ఉంటాయి. మా సమస్యలు చెప్పకోవడానికి ఒక జడ్జి గారిని నియమించమని అడిగితే, జస్టిస్ శ్రీ రాయ్‌కోటే గారిని నియమించడం జరిగింది. కానీ, నియామకం జరిగిన తరువాత, తెలంగాణ ఉద్యోగులు నన్ను కలసి, మా తెలంగాణకు చెందిన జడ్జి గారిని నియమిస్తారని మేము అనుకోలేదు, చాలా సంతోషం అని వాళ్ళు చెప్పేదాకా, నాకు కూడా తెలీదు. ఎందుకంటే ఏ ప్రాంతానికీ అన్యాయం జరగకూడదు, అందరికీ ఒక నమ్మకాన్ని కలిగించాలి అనే ఉద్దేశంతో ఆయనను నియమించడం జరిగింది. ఎందుకంటే ఏ బాధ ఉన్నా కూడా తగ్గించాలి. వీలైనంత వరకు బాధ లేకుండా చూడాలనే ఉద్దేశంతో చేయడం జరుగింది.

ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, వారితో ఒక అగ్రిమెంట్ చేసుకుని, పోలవరం ప్రాజెక్టు వలె ఇబ్బందులు రాకుండా చేయాలని, ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ కూడా జాతీయ ప్రాజెక్ట్ చేయాలని పదే పదే చెప్పడం జరిగింది. జాతీయ ప్రాజెక్ట్ చేయాలంటే అన్ని క్లియరెన్సెస్ రావాలి. ఈ క్లియరెన్సెస్ లేనిది జాతీయ ప్రాజెక్ట్ జరగదు. క్లియరెన్సెస్ అన్నీ తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, నేను ముఖ్యమంత్రిగా అయిన తర్వాత దాదాపు తొమ్మిది క్లియరెన్సెస్ తీసుకురావడం జరిగింది. ఇంకా కొన్ని క్లియరెన్సెస్ రావలసి ఉంది. మిగతా క్లియరెన్సెస్ కూడా తెచ్చి ఆ ప్రాజెక్ట్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని చూస్తున్నాం. ఎకరాకు లిఫ్ట్ చేయడానికి కరెంట్ ఖర్చు ఎక్కువ అవుతుందని నీటి వినియోగం గురించి ఒక రివ్యూ మీటింగ్‌లో చెప్పారు. నిజమే. నీరు లేనప్పుడు నీటిని జుడీషియస్‌గా వాడుకుని, వ్యవసాయానికి, పరిశ్రమలకు, హైదరాబాదుకు త్రాగు నీరు ఎకనామికల్‌గా చేసుకునేందుకు ఆస్కారం ఉంది. లిఫ్ట్ చేసుకునేందుకు ఎక్కువ ఖర్చు అయినా కూడా, నీరు కావాలి కాబట్టి ఏదో విధంగా ఫైనాన్షియల్

ప్యాకేజీ చెయ్యాలి.  వాటికి ఫైనాన్షియల్ ప్యాకేజీ వస్తే, కరెంటు ఖర్చు ఎక్కువుగా ఉన్నా కూడా, viable projectగా చేయాలి.  Economical గా అది viability ఉంటేనే అది కొనసాగుతుంది. లేకపోతే ప్రభుత్వంలో ఎవరున్నా కూడా ఇబ్బంది వస్తుందని, viability కోసం work out  చేయమని చెప్పాం.

మ.1.00 /NSK-KSV

కంతనపల్లి ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు మంజూరు చేయమని ఎంతో ఒత్తిడి తీసుకొని వస్తే మంజూరు చేశాను.  తెలంగాణ వస్తుందని, ఇప్పుడు ఎందుకు చేస్తున్నారని కొందరంటున్నారు. దాని విషయంలో ఏదో మతలబు ఉందని నాకు నింద వచ్చింది. మంజూరు చేస్తే  ఒక ఇబ్బంది, మంజూరు చేయకుండా ఉంటే పక్షపాతమంటారు. ఇలా ఉంటే నేను ఎలా పని చేసేది? ఇందులో మతలబు ఏమీ లేదు. ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మీరు ఒత్తిడి పెడితేనే చేశాను. ముఖ్యమంత్రిగా ఏ ప్రాజెక్టునైనా చేయాలంటే అన్ని ప్రాంతాల వారి అభిప్రాయాలను తీసుకొని చేయాల్సి ఉంటుంది. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసి, రైతులకు త్వరగా నీరు అందిస్తేనే ఉపయోగకరంగా ఉంటుందనే ఆలోచనతో నేనున్నానని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టుకు మూడు పర్మిషన్లు రావాలి. వాటిని వేగవంతంగా పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తున్నానని తెలియజేస్తున్నాను. ఇంకొక విషయం,  మా తెలంగాణ ముఖ్యమంత్రులను సీమాంధ్ర వారు ఇంటికి పంపిస్తారని చెబుతుంటారు.

(అంతరాయం)

నలుగురు ముఖ్యమంత్రులున్నారు, శ్రీ పీ.వి. నరసింహా రావు గారు, శ్రీ మర్రి చెన్నారెడ్డి గారు (రెండు సార్లు ముఖ్యమంత్రి), శ్రీ టి.అంజయ్య గారు, శ్రీ జలగం వెంగళరావు గారు.  శ్రీ భవనం వెంకట్రాం గారిని, శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డి గారిని, శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారిని తెలంగాణ వారు తీసేశారా? తీసేది, పెట్టేది కాంగ్రెస్ హైకమాండ్ మాత్రమే. తెలంగాణ ప్రాంతానికి పదవులు కేటాయించడంలో కొంత అన్యాయం జరిగిందని కాంగ్రెస్ హైకమాండ్ చెప్పింది.  ఇన్ని సంవత్సరాల నుంచి పదవులలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగివుంటే దానికి మీరు కారణమని, మేము కాదని స్పష్టంగా చెప్పాను. తెలంగాణ ప్రాంతానికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వకుంటే దానికి ఈ రాష్ట్రాన్ని విభజించాలా? ఒకసారి ఆలోచన చేసుకోండి. మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. ఒకరిని పదవి నుంచి తొలగిస్తే, అతను తెలంగాణ వ్యక్తి కాబట్టే ఆ పదవి నుంచి తీసేశారంటే పొరపాటు. అది మంచిది పద్ధతి కాదు.  ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతం వారి నుండి సీమాంధ్ర ప్రాంతం వారికి, సీమాంధ్ర ప్రాంతం వారి నుండి తెలంగాణ ప్రాంతం వారికి కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు. కాని ఎవరు కూడా ఎవరినీ తీయలేదు. అప్పుడున్న పరిస్థితులు, అంశాల వల్ల ఒకరిని ఒకరితో రీప్లేస్ చేయడం జరిగింది తప్ప వేరే ఉద్దేశం లేదని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు ఇంకొక విషయం సూచించాను  it is irrelevant, ఈ రోజు దానిని గురించి మాట్లాడవలసిన అవసరం లేదు కాని చెప్పాల్సిన బాధ్యత నాపై ఉన్నది.

శ్రీ కృష్ణ కమిటీ రిపోర్ట్ వచ్చిన తరువాత తెలంగాణకు ఒక ప్యాకేజ్ ఇవ్వాలని కేంద్రానికి, అధిష్టానానికి లేఖ ఇచ్చాను. విద్య, ఆరోగ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, వ్యవసాయం, విద్యుత్ రంగాలకు గాను దాదాపు రూ.1,17,000 కోట్లు కేటాయించాలని వీటిలో కూడా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు కవర్ అయ్యే విధంగా ఉండాలని కోరడం జరిగింది.

(సభకు అంతరాయం)

(ఈ దశలో శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి తనకు మాట్లాటడానికి మైక్ ఇవ్వాల్సిందిగా అధ్యక్ష స్థానాన్ని కోరసాగారు)

ఎందుకంటే ఒక రాష్ట్రాన్ని విభజించినపుడు వచ్చే కష్టాలు, ఇబ్బందులు, ఒక ప్యాకేజ్ తెలంగాణకు వస్తే రావు. పంచుకొనేందుకు నీటిపారుదలలో, విద్యుత్‌లో, విద్యలో, ఉద్యోగాలలో, ఆర్టికల్ 371(డి)లో ఇబ్బంది ఉండదని, ఆ స్కీం మంచిదని నేను భావించి ఇచ్చాను. ఈ స్కీం మీకు ఇష్టమో, లేదో అది వేరే. తెలంగాణ ఇవ్వకూడదనే ఉద్దేశం నాకు లేదు. రాష్ట్ర విభజన జరిగితే ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయని మీకు, మా హై కమాండ్‌కు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి రూ.60,000 కోట్లు కావాలి. పవర్ ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే రూ.40,000 కోట్ల పెట్టుబడి కావాలి. నీటితో రెండు ప్రాంతాల వారికి ఇబ్బంది వస్తుందని చెప్పడం జరిగింది.

ప్యాకేజ్ ఇస్తున్నామంటే ప్రత్యేక తెలంగాణ ఒప్పుకున్నట్లు కాదు. అన్ని ప్రాంతాల కంటే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందినా వారి మనసులో ఒక భావన ఉంది. ఆ భావనను తొలగించాలనే ఉద్దేశంతో లక్ష కోట్లు ఖర్చు అయినా ప్యాకేజీ ఇద్దామని చెప్పడం జరిగింది.

బిల్లు విషయానికి వస్తే, ఇంతకు ముందే ఈ బిల్లు గురించి చెప్పాను. జుడీషియల్ కమీషన్, ఎస్సార్సీ, జేపీసీ తీర్మానం ఇవేవీ లేకుండా శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టును కూడా పరిగణనలోకి తీసుకోలేదు. ఈ బిల్లు ఏకపక్షంగా పంపారని ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి లేఖలు రాశాను. ప్రజలలో ఏకాభిప్రాయం సాధించిన తరువాత ఈ బిల్లు పెట్టాలని చెప్పాను. విభజనకు ముందు రాష్ట్రాలను సంప్రదించి వారి అభిప్రాయాలను కూడా తీసుకోవాలని సర్కారియా కమీషన్, పూంఛీ కమీషన్‌లు స్పష్టంగా చెప్పడం జరిగింది.

దీనిలోని ప్రధానాంశాల గురించి చెబుతాను. మొదట మనకు రాష్ట్రపతి గారు హోమ్ మినిస్ట్రీ ద్వారా లెటర్ రాయడం జరిగింది. ఈ బిల్లుకు సంబంధించి వారు రాసిన లెటర్లో స్పష్టంగా under the Article 3 of the Constitution of India "I hereby refer the said Bill, 2013 the A.P Reorganization Bill to the State Legislature of Andhra Pradesh for expressing its views thereon by 23rd January, 2014. ఇది ప్రెసిడెంట్ గారు రాసింది. దాని తరువాత హోమ్ సెక్రటరీ గారు A.P Reorganization Bill, 2013. కు సంబంధించి చేయవలసిన దాని గురించి వివరిస్తూ కవరింగ్ లెటర్ కూడా రాశారు. దానిపై మన సభ్యులు చాలా మంది అబ్జెక్షన్స్ తెలిపారు. అలా తెలిపిన తరువాత దానిపై వాళ్లకు లెటర్ రాసి పంపించడం జరిగింది. దానికంటే ముందు బిల్లు అంటే ఏమిటి? బిల్లు ఎలా వుండాలి? బిల్లు కోసం ఏమేమి చేయాలి? బిల్లులో ఏముండాలి? వీటన్నిటికి సంబంధించి మనకు స్పష్టమైన గైడ్లైన్స్ వున్నాయి. ఆ గైడ్ లైన్స్ ప్రకారమే మనం చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు నేను చదువుతున్నది Manual of Parliamentary Processes Hand Book. బిల్లు తయారు చేయడానికి ఏమేమి ఉండాలన్నది ఇందులో చెప్పడం జరిగింది. అన్నీ చదవను కాని ముఖ్యమైన కొన్నింటినే చదువుతాను..... Action to be taken after the Cabinet decision. After the Cabinet approval the Department concerned will examine the decision of the Cabinet to see whether any change is necessary in the draft bill submitted to the Cabinet. If so, all the relevant papers including decision of the Cabinet will be sent to the Ministry of Law & Justice (Legislative Department) to enable the Department to make necessary changes in the draft bill in consultation with the concerned Department in accordance with the decision of the Cabinet. In case, however no modifications are necessary in the Bill after the Cabinet approval, the Department concerned will prepare.

అధ్యక్షా, ఇక్కడ లోక్సభ మాన్యువల్ ఏ రూల్ ప్రకారం, రాజ్య సభ మాన్యువల్ ఏ రూల్ ప్రకారం అన్న వివరాలన్నీ పక్కన రాసి వున్నాయి.The statement of objects and reasons relating to the Bill to be signed by the Minister.

అధ్యక్షా, దీనిలో క్లియర్గా బిల్లుతో పాటు ఏమేమి జతపరచాలనేదాని గురించి ఇవ్వటం జరిగింది.The Statement of objects and reasons relating to be Bill to be signed by the Minister. Notes and clauses to be appended to the statement of objects and reasons. In case the Bill is of complicated nature, a financial memorandum to be prepared in consultation with the Ministry of Finance in respect of Bills involving expenditure inviting particular attention to the clauses involved in expenditure and also giving an estimate of the recurring and non-recurring expenditure involved and a memorandum regarding delegated legislation expanding the scope of the proposals and stating whether they are of normal or exceptional character to all the above documents. బాగా వినాల్సిందిగా కోరుతున్నాను. All the above documents will be shown to the Ministry of Law and Justice before finalization. 9.5.7.1. After action in para 9.6 is taken the Department concerned will obtain the recommendation of the President for the introduction of the Bill.

అంటే ప్రెసిడెంటు గారికి పంపించేటప్పుడు ఇవన్నీ పెట్టాలి. This includes seeking permission of new State or for the alteration of areas, boundaries or names of the existing State. Article 3 of the Constitution of India. అంటే ఇందులో పేర్కొన్న ప్రకారం ప్రెసిడెంటు గారికి పంపించకముందే మన సభ్యులు ఏవైతే వివరాలు అడిగారో మనం ప్రెసిడెంటు గారికి పంపించక ముందే వాటితో పాటు జత చేసి పంపించాలని స్పష్టంగా వుంది. అలా స్పష్టంగా పేర్కొన్నప్పటికీ మనకొచ్చిన బిల్లులో ఇవన్నీ లేవు. మనకు మన మెంబర్స్ ద్వారా వచ్చిన రెప్రజెంటేషన్స్‌ను మనం మన చీఫ్ సెక్రటరీ గారి ద్వారా కేంద్ర హోమ్ సెక్రటరీ గారికి పంపించాము. ఆయన లెటర్‌లో ఏమి రాశారంటే .... మొదటిసారేమో బిల్లు అన్నారు. రెండవ సారి ఆయన ఏం రాశారంటే ఇది డ్రాఫ్టు బిల్లు అంటారు. ప్రెసిడెంటు గారు పంపించిందేమో బిల్లు. ఫస్ట్ హోమ్ సెక్రటరీ గారు పంపించిందేమో బిల్లు. తరువాత మనం పర్టిక్యులర్స్ పంపించండి అని అడిగినప్పుడు డ్రాఫ్టు బిల్లు అంటారు. అసలు డ్రాఫ్టు బిల్లు ప్రెసిడెంటు గారికి పోకూడదు. అన్ని పూర్తి వివరాలతో ప్రిపేర్ చేసిన డాక్యుమెంటే పంపించాలి. మనకొచ్చిన డాక్యుమెంటులో ఈ వివరాలేమీ లేవు. ఇది అందరూ గమనించాలి, గ్రహించాలి. దాని తరువాత పర్టికులర్స్ మాకు కావాలని మరల ఇంకో లెటర్ రాశారు. దానికి ఇంకా విచిత్రంగా హోమ్ సెక్రటరీ గారు సమాధానమిచ్చారు. With regard to the additional information regarding remarks furnished by the Ministry, Government of India whoever involved in the consultation process I am to state that the representation of the Minister's department directly participated in the drafting of the Bill, the status, notes submitted by the Ministry Department initially are not relevant and now be of any assistance to any one. అంటే వాళ్లు తీసుకొని వచ్చారు, తీసుకువెళ్లిపోయారు అందువలన మా దగ్గర రికార్డులేమీ లేవంటారు. Regarding the opinion, now it would not be of any assistance to any one. మేము ఇన్ఫర్మేషన్‌కు సంబంధించి జతపరచిన వాటిని వెనక్కి తీసికెళ్లిపోయారు. మా దగ్గర రికార్డేమీ లేదు. ఇది ఎవరికి కూడా రిలవెంట్ కాదంటారు. అటార్నీ జనరల్ చెప్పిన సమాధానం ఏమంటే Regarding the opinion of the Attorney General, the communication is privilege. It is between the Government and us and hence regrettably cannot be disclosed to third party.

అధ్యక్షా, ఈ హౌస్ ద్వారా నేనడిగేది ...... దానికంటే ముందు జవహర్ లాల్ నెహ్రూ గారు పార్లమెంటులో జరిగిన డిబేట్స్‌లో 16th December, 1960 నాడు చెప్పిందేమిటంటే అ "Legislation or law making is deemed to be the pre-dominant function of the Parliament and the State Legislature. The Legislature proposals are in the form of Bills . However a Bill must be accompanied by Statement of Objects. The legislative proposals Bill is valid only when it is accompanied by Statement of Objects and Reasons. The main purpose of Statement is to indicate the reason for passing the Bill. The Statement of Objects and Reasons may be amended to the Bill if necessary even after Bill is introduced by the Minister or Members in charge of the Bill with the permission of the Speaker and other things".

జవహర్ లాల్ నెహ్రూ గారు కూడా పై డిబేట్ సందర్భంగా ఇవన్నీ రావాలని క్లియర్‌గా చెప్పడంజరిగింది. మన అసెంబ్లీ రూల్స్‌లో 90 నుంచి 94 వరకు స్పష్టంగా ఇవన్నీ

వుండాలంటున్నారు. ఆబ్జెక్ట్స్ కానీ, రీజన్స్ కానీ, ఫైనాన్సియల్ మెమోరాండమ్ కానీ, ఎక్స్‌పెండిచర్ కాని ఉండాలంటున్నారు. లోక్‌సభ రూల్స్ 64,69,70 లలో కూడా ఇవన్నీ వుండాలని స్పష్టంగా వుంది.

మ. 1.20 NI/KU

ఇవన్నీ మనకు పంపించలేదు. లోక్‌సభ మాన్యువల్‌లో పేజ్ నెం . 347లో కూడా ఫైనాన్షియల్ మెమోరాండంలో ఎక్స్‌పెండిచర్ ఉన్నప్పుడు ఇవన్నీ జత చేసి పంపించాలని కశ్యప్‌గారు కూడా చెబుతున్నారు. ఇప్పుడు ప్రెసిడెంట్‌గారు మనకు పంపింది బిల్, హోమ్ సెక్రటరీ గారు మొదట పంపింది బిల్. ఇక్కడ అసెంబ్లీలో డ్రాఫ్ట్ బిల్ అని అంటారు. ఇది ఏ విధంగా చేయాలని ఒకసారి ఆలోచన చేయాలి.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా ....................

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అధ్యక్షా..... (మైకు ఇవ్వమని కోరుతున్నారు.)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః జీవన్ రెడ్డిగారి జడ్జిమెంట్‌ను కోట్ చేస్తున్నాను.

S.R.Bommai V. Union of India, Supreme Court of India held that "Greater power is conferred upon the Centre Vis-a-vis, the State does not mean mere Appendages of the Centre. Within the sphere allotted to them, States are supreme. The Centre cannot tamper with the powers of the States."

Sir, the Court also held that

"the Court should not adopt an approach, so as to whittle down the powers reserved to the State".

స్టేట్‌కు ఉన్న పవర్స్ విషయంల్స్ సెంట్రల్ పవర్‌ఫుల్ అయినా పవర్స్ తీసుకోవడానికి ఎట్టి పరిస్థితులలో ఆస్కారం లేదని స్పష్టంగా తెలియ చేస్తుంది. ఈ బిల్లులో ఉద్దేశ్యాలు, లక్ష్యాలు ఏమిటి? కేంద్ర ప్రభుత్వం విభజన చేయాలని ఎందుకు ఆలోచన చేస్తుంది? అందుకు కారణాలేమిటి? రెండు ప్రాంతాల ప్రజలకు ఏమి ప్రయోజనాలు చేకూరుతాయి? అవన్నీ పొందుపరచకుండా వారి అభిప్రాయాలు తెలపకుండా, మన అభిప్రాయం చెప్పమంటే, దేనిపైన అభిప్రాయం చెబుతాము. విభజన విషయంలో కేంద్రం అభిప్రాయం ఏమిటి? ఎందుకు విభజిస్తున్నారనే విషయం తెలపాలి. ప్రజలకు ఏమి లాభం జరుగుతుందో, ఏమి చేస్తున్నారనే విషయాన్ని తెలపాలి. దీనితో పాటు ఫైనాన్షియల్ మెమోరాండంలో ఏ విధంగా ఖర్చు అవుతుంది, ఏ విధంగా సహాయం చేస్తారు, ఏ ప్రాజెక్ట్‌కు ఏమి ఇస్తారనే విషయాలన్నీ ఇందులో పొందుపరచవలసిన అవసరం ఉంది. ఆ వివరాలన్నీ లేకుండా చేస్తాం, చూస్తాం, పెడతాం, అవుతుంది, దీనిని

పరిశీలిస్తామని అంటే కుదరదు. బిల్లు పూర్తిగా, కాంక్రీట్‌గా పెట్టవలసిన అవసరమున్నదని సభాముఖంగా తెలియ చేస్తున్నాను.

ఆర్టికల్ 52 గురించి మనకు బయటి వారికి తెలియవలసిన అవసరం ఉంది. Article 52 "There shall be a President of India, అంటే రాజ్యాంగం మేరకు ఈ దేశంలో వారు చేయవలసిన అవసరం ఉంది. ప్రెసిడెంట్ నుండి వచ్చిన బిల్ అయినా రాజ్యాంగం ప్రకారం, పద్ధతి ప్రకారం, రూల్సు పాటించవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది.

> Article 53 "The Executive power of the Union shall be vested in the President and shall be exercised by him either directly or through the officers subordinate to him in accordance with this Constitution."

వీటిలో కూడా పూర్తిగా రూల్సు వాయిలేట్ చేసి చేసినవి చాలా ఉన్నాయి. రూల్ నెంబర్ 11, I will go to another important issue. This is the Government of India's Cabinet Secretariat Rules.

Rule No 11 & 12:

> "To meet a situation of extreme urgency or unforeseen contingency in any particular case, Rule No. 12 of the Government of India. Rules 1961; empowers the Prime Minister to permit or condone a departure from these Rules to the extent deemed necessary.".
>
> In such situation also, the process of examination of Inter Ministerial consultation would need to be followed.

ఎమర్జన్సీ ఉన్నా కూడా ఈ రూల్సు ప్రకారం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కన్సల్టెన్సీ ఖచ్చితంగా చేయాలి. వీటిలో వాయిలేషన్ ఉన్న రూల్సు 11, 12, 9, 4,5,32, 54లలో తేడాలు ఉన్నాయి. All cases under Rule 12 are mandatorily required to be routed through the Cabinet Secretary and should in no case be sent directly to the Prime Minister. I will table this. మా అన్నగారు బాబూలాల్ పరాటే కేసు చదివారు.

శ్రీ ఈటెల రాజేందర్: మేము చెవిలో పువ్వు పెట్టుకున్నామా? .........

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: ఆర్టికల్ –3లోకి మరల నేను పోను.

I am quoting Durga Das Basu Constitutional Case

Article 3

> "The Bill has been refereed by the President to the Legislature of the State for expressing its views and thereon within such period as may be specified in the

reference or within such further period as the President may allow and the period so specified or allowed as expired.

Explanation' once the original Bill is referred to the State or States, the purpose of the provision is served, and no fresh reference shall be required every time an amendment to the Bill is moved and accepted, according to the Rules of Procedure of Parliament".

ఒరిజినల్ బిల్ రిఫర్ చేసిన తరువాత, సజెషన్స్ ఇచ్చిన తరువాత పార్లమెంట్ మార్చుకోవాలని ఉద్దేశ్యముంటే రెండవసారి పంపించక్కరలేదు. ఒరిజినల్ బిల్ పంపించాలి కాని డ్రాఫ్ట్ బిల్ పంపడానికి లేదని తెలియచేస్తున్నాను. కాన్‌స్టిట్యూషన్‌లో ఈ జడ్జిమెంట్సులో ఇవన్నీ కూడా వచ్చి ఉండేది డ్రాఫ్ట్ బిల్. రీజనింగ్ లేకుండా ఉంటే మంచిది కాదు. ఈ సభలో స్పష్టంగా చర్చ చేయాలంటే ఎందుకు విభజిస్తున్నారో కారణాలు తెలపాలి. విభజిస్తే ఫైనాన్షియల్‌గా వారు ఏమి ఇస్తారు? పోలవరం ప్రాజెక్ట్, ఇంకా ఇతర ప్రాజెక్ట్సు ఎలా పూర్తి చేస్తారనే విషయాలు ఇందులో జతపరచాలి. ఈ బిల్లులో ఎన్నో పొరపాట్లు, ఎన్నో తప్పులు ఉన్నాయి. రాజ్యాంగంలో లేని కామన్ క్యాపిటల్ అధ్యక్షా. హైదరాబాద్‌ను గవర్నర్ రూల్ చేస్తారా? ఇంకా ఎలక్షన్స్ ఎందుకు జరగాలి. కామన్ క్యాపిటల్ అని చెప్పి అసలు హక్కులు లేకుండా చేస్తారా? రాజ్యాంగంలో లేని అంశాన్ని ఎలా జత పరుస్తారు? రాజ్యాంగంలో లేని అంశాలు జతపరిచి రాజ్యాంగ సవరణలు తీసుకువస్తామంటే ఏ విధంగా జరుగుతుందని కోరుతున్నాను.

ఇరిగేషన్‌లో, పవర్‌లో, ఎంప్లాయ్‌మెంట్‌లో, ఆరోగ్యంలో, వైద్యంలో, చదువు మొదలైన వాటిలో ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. 371-డిలో ఏమి ఇస్తారు? అందులో రెండు రాష్ట్రాలు అవుతాయి. రెండు రాష్ట్రాలకు 371-డి ఉంటుందని అంటున్నారు. రాజ్యాంగంలోకి మనం పోము. ఆర్టికల్ 368 ప్రకారం 2/3 మెజారిటీ కావాలి, 50 % of the States Recommend చేయాలి. I am not going into details of that. అసలు 371-డి అంటే ఏమిటి?

మ.1.30 NI/KU

అసలు 371-డి అంటే ఏమిటో

(అంతరాయం )

తెలంగాణా ప్రాంతంలో ఉన్న యువకులు బాగా వినాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో 30 శాతం డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ లోకల్, 20 శాతం నాన్ లోకల్, గ్రూప్‌లో మెరిట్ అంటే ఆంధ్ర నుండి, రాయలసీమ, కర్నాటక, తమిళనాడు మొదలైన చోట్ల నుండి కూడా రావచ్చు. 30 శాతం ఓపెన్ కాంపిటీషన్ జోన్‌లో, 40 శాతం మల్టీజోన్‌లో. ఈ విధంగా ఉంటే తెలంగాణా యువలకులకు ఎలా ఉద్యోగాలు వస్తాయి? 20 శాతం, 30 శాతం, 40 శాతం ఓపెన్ క్యాటగిరీలో పెడితే తెలంగాణా యువకులకు సమ్మతమేనా, మీరు ఒప్పుకుంటున్నారా? తెలంగాణా యువకులకు లక్షలాది ఉద్యోగాలు ఇస్తామన్నారు, ఏ విధంగా వస్తాయి? తెలంగాణా యువకులు ఒకసారి ఆలోచించాలి.

అంతేకాక గవర్నర్‌కు ఎక్కువ పవర్స్ ఇవ్వడం కూడా మాకు సమ్మతం కాదు. హైదరాబాద్‌కు సంబంధించి ఇబ్బందులు వస్తాయని నేను స్పష్టంగా తెలియ చేయడం జరిగింది.

(ఈ దశలో శ్రీ ఈటెల రాజేందర్ నుండి అంతరాయం)

కామన్ క్యాపిటల్, 371–డి, నీటికి సంబంధించి కేంద్రం ఇంటర్‌ఫియర్ అవడానికి అవకాశం లేదు. పవర్‌లో గార్గిల్ పాలసీకి భిన్నంగా పెట్టారు. ఎంప్లాయీస్‌కు, ట్రాన్స్‌ఫర్స్‌లో ఇబ్బందులున్నాయి, పవర్ సెక్టార్‌లో ట్రాన్స్‌ఫర్స్‌కు ఇబ్బందులున్నాయి. ఇన్ని రకాల ఇబ్బందులు పెట్టుకొని మనం ఈ బిల్లు సమ్మతించాలా? ఇంత లోపభూయిష్టంగా ఉన్న బిల్లును వ్యతిరేకించాలి. ఈ సమయంలో సభ్యులందరూ ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది.

(ఈ దశలో టిఆర్ఎస్ సభ్యులు వెల్ వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: కూర్చోండి. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత రాజేందర్‌గారికి అవకాశం ఇస్తాను. Please go back.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: This is not resolution. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు దృష్ట్యా దేశ భవిష్యత్తు దృష్ట్యా విభజన మంచిది కాదు. విశాలమైన దృక్పథంతో దేశంలోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలను ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమం అమలు చేయాలి.

(టిఆర్ఎస్ సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు.)

తెలంగాణా ప్రాంతంలో ఈనాడు ఉత్పన్నమైన ఈ సమస్య, ఈ ఒక్క రాష్ట్రానికే పరిమితమైంది కాదని 1969 ఏప్రిల్ 20వ తేదీన గాంధీభవన్‌లో ప్రాంతీయ కాంగ్రెస్‌లో శ్రీ పి.వి. నర్సింహరావుగారు చెప్పిన అంశాన్ని ఈ రోజు నేను మీ ముందు చెబుతున్నాను. ఇన్నిసార్లు కాంగ్రెస్ ఎఐసిసి సెషన్సులో 1908 నుండి 1956 వరకు, 1956 నుండి ఇప్పటి వరకు కలిసి ఉన్న రాష్ట్రాన్ని విభజించకూడదని, సమైక్యంగా ఉంచాలని ఎంత ఆశిస్తున్నానో, దాని కంటే ఎక్కువ కాంగ్రెస్ వాదిని, అటువంటి కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించే సాహసం నేను చేస్తున్నానంటే, నాకు స్వార్థం లేదు అధ్యక్షా. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇరు ప్రాంతాల వారు చెడిపోతారు, ప్రజలందరికీ ఇబ్బంది వస్తుంది. ఒకసారి నిర్ణయం తీసుకుంటే, దానిని రివర్స్ చేయడానికి ఇబ్బందికరంగా ఉంటుందని తెలియ చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి రెండు తరాల నుండి నేను ఉన్నాను. అదే విధంగా జై ఆంధ్ర ఉద్యమం వచ్చినప్పుడు మా తండ్రిగారు రాజకీయాలలో ఉన్నారు. ఆయన కూడా జై ఆంధ్ర ఉద్యమానికి సపోర్టు చేయలేదు. ఆ రోజు కూడా రాష్ట్రం సమైక్యంగా ఉండాలనే చెప్పారు.

రాష్ట్ర విభజన జరగాలని లేక ఎవరైనా చెబుతున్నా, మా నాయకత్వం చెబుతున్నా కాని, నేను ఎప్పుడూ మౌనంగా లేను. మా పార్టీ సిద్ధాంతాల మేరకు దీని గురించి చెబుతూనే వచ్చాను.

వారు నిర్ణయం తీసుకుంటామని చెప్పినప్పుడు నేను కొనసాగలేనని కూడా చెప్పాను. ఇది చాలా కఠినమైన నిర్ణయం, నా మనస్సుకు బాధ కలిగిస్తుంది, మా తండ్రిగారు చనిపోయినప్పుడు నాకు ఎంత బాధ ఉందో, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తే నాకు అంతే బాధ ఉందని స్పష్టంగా మా నాయకురాలికి చెప్పాను. ప్రాంతాల వారీగా ప్రజలకు ఇబ్బందులు వస్తాయి. ఇది ఒక్క రోజులో తక్షణమే పోయేది కాదు. ఒక సీజన్‌తో పోయేది కాదు. పది లేక పదిహేను సంవత్సరాలు శాశ్వతంగా శతృత్వం వచ్చి రెండు రాష్ట్రాలు కొట్టుకునే పరిస్థితి వస్తుందని కూడా చెప్పాను. నీరు, కరెంట్, ఉద్యోగాలలో, చదువు మొదలైన వాటిలో దేనిలో కూడా నేను కాంప్రమైజ్ కాలేదు. తెలంగాణాలో ముఖ్యమంత్రుల విషయంలో అన్యాయం జరిగిందని చెప్పినప్పుడు కూడా అది మేము చేసిన తప్పు కాదని, హైకమాండ్ చేసిన పొరపాటని, దానిని సరి చేసుకోవడానికి ఏమైనా చేయండని కూడా చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరికీ లాభదాయకంగా ఉండాలని చెబుతున్నాను. కాంగ్రెస్ సిద్ధాంతాల మేరకు, కాంగ్రెస్ పరిస్థితులకు కాని ఇందిరాగాంధీ చేసిన ప్రసంగం ప్రకారం నేను కోరేది ఒక్కటే. తెలంగాణాలో ఉన్న మిత్రులకు, సభ్యులకు నేను చెప్పేదేమంటే నాకు ఎటువంటి దురుద్దేశం లేదు, నేను మనస్ఫూర్తిగా చెబుతున్నాను. కేవలం నా ఆవేదనను వ్యక్తం చేస్తున్నాను. దయచేసి ఆలోచన చేసుకోండి. ఎవరినీ బాధ పెట్టాలనే ఉద్దేశ్యం నాకు లేదు. వారికి రాష్ట్రం వస్తుంటే అడ్డు పడడానికి నేను మాట్లాడడం లేదు. నేను చేయవలసిన కర్తవ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని అనుకుంటున్నాను. ఆ స్టాండ్ పైనే నిలబడ్డాను. అందుకే సభాముఖంగా నేను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలియ చేస్తున్నాను. నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్.

శ్రీ ఈటెల రాజేందర్(హుజూరాబాద్)ః అధ్యక్షా, వారు చెప్పిన స్పీచ్‌లో డాటా........

(ఈ దశలో అధికార పక్షం నుండి కొంతమంది సభ్యులు డాటా కాదు డేటా అని అన్నారు. )

మాకు చదువు రాదయ్యా. మీరు బ్రిటిష్ వాళ్ల క్రింద ఉన్నారు, మేము నైజాం పాలన క్రింద ఉన్నాము. మాకు చదువు ఎక్కడ వస్తుంది?

మిస్టర్ స్పీకర్ః కొంచెం ఓపిక వహించండి.

శ్రీ ఈటెల రాజేందర్ః ముఖ్యమంత్రిగారు తనకున్న ఆవేదనను చెప్పారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రిగారు రాజ్యాంగానికి లోబడి మాట్లాడాలి.

మ.1.40 bvk/bvr

రాష్ట్రం ఏర్పడితే కర్నూలు వారు పాస్‌పోర్టు తీసుకొని రావాలా? పూలు అమ్ముకొనే తల్లి అడిగినా, ఎవరు అడిగా రేపు రాష్ట్రం ఏర్పడితే భారత సార్వభౌమత్వానికి లోబడి మాత్రమే ఇక్కడ

కొనసాగుతామనే విషయం మరచిపోకండి. ఇక్కడ వర్తింపజేసే చట్టం భారత రాజ్యాంగ చట్టం మాత్రమే అని మరచిపోకండి. ఇక్కడ ఎగిరే జెండా మూడు రంగుల మువ్వన్నెల జండా మాత్రమే. ఇక్కడేమీ ఇనుప కంచెలు పడవు.

మిస్టర్ స్పీకర్ః రాజేందర్ గారూ, ఒక్క నిమిషం ఆగండి. ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేస్తారు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, నేను చెప్పిన విషయాన్ని గౌరవసభ్యులు వేరుగా అర్థం చేసుకున్నారు. నేను చెప్పినదేమంటే, పూలు అమ్ముకొనే ఆమె సర్వే చేస్తున్నవారితో భవిష్యత్తులో కొత్త రాష్ట్ర విభజన జరిగి కొత్త రాష్ట్రం ఏర్పడితే పన్ను ఏమైనా చెల్లించాల్సి వస్తుందా అని అడిగింది. అలా ప్రజల్లో అపోహ ఉందనే విషయం నేను చెప్పాను. ఆలంపూరుకు, మహబూబ్‌నగర్‌కు పూలు పంపించే ఆమె రాష్ట్ర విభజన జరిగితే పన్ను ఏమైనా చెల్లించాల్సి వస్తుందా అని చెప్పిన విషయాన్ని చెప్పాను తప్ప నా అభిప్రాయం కాదు. ప్రజలలో ఉన్న అభిప్రాయాన్ని నేను చెప్పాను. తెలంగాణ ప్రాంతం, సీమాంధ్ర ప్రాంతమని కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అపోహ ఉందని చెప్పాను. మద్రాసు జనరల్ హాస్పిటల్‌కు నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుంచి వెళ్లిన రోగులకు ఉచిత వైద్యం అందించడం లేదు. అలాంటి పరిస్థితి అవశేషాంధ్రప్రదేశ్ ప్రజలకు వస్తుందని చెప్పాను.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉండి పంపించవలసిన సందేశం ఏమిటి? రేపు రెండు రాష్ట్రాలు ఏర్పడినా వారి వారి ప్రయోజనాలు ఆ రాష్ట్రంలో కాపాడబడతాయని, రాష్ట్రాలు ఏర్పడినా దేశం మాత్రం ఒక్కటేనని, అక్కడా ఇక్కడా భారతదేశ సార్వభౌమాధికారానికి లోబడి మాత్రమే పరిపాలన కొనసాగుతుంది, అక్కడా ఇక్కడా అమలులో ఉండేది ఒకే చట్టమని చెప్పాలి తప్ప వారు అలా అంటున్నారని చెప్పడం అపోహకు మీరు ఎండార్స్ చేసే ప్రయత్నంగా ఉంది. రెండోది ఆర్టికల్ 371(డి) విషయంలో ముఖ్యమంత్రి గారు చాలా దారుణంగా మాట్లాడారు. ఈ రాష్ట్రాన్ని విభజించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇదే జోనల్ వ్యవస్థ కొనసాగితే జిల్లాలవారీగా ఉండే పోస్టులలో 80ః20 నిష్పత్తి అంటే అర్థమేమిటి? 80శాతం ఆ జిల్లావారికి, 20 శాతం తెలంగాణ రాష్ట్రంలో ఉండే ఇతర జిల్లాలవారికి మాత్రమే ఓపెన్ కోటా కింద ఇచ్చే పరిస్థితి ఉంటుంది. జోనల్ విధానంలో జోనల్ పోస్టులలో 70శాతం మాత్రమే ఆ జోన్ వారికి ఇచ్చి మిగిలిన 30శాతం రేపు ఏర్పడే రాష్ట్రంలో మిగిలిన జిల్లాలవారికే తప్ప మల్టీజోనల్ విధానంలో ఓపెన్ విధానం అన్నా కూడా తెలంగాణలోని వారికే నలభై శాతం తప్ప వేరే రాష్ట్రానికి చెందినవారికి కాదని ముఖ్యమంత్రిగారికి తెలియదా? ఓపెన్ కోటా అంటే ప్రపంచవ్యాప్తంగా ఓపెన్ కోటానా, దేశవ్యాప్తంగా ఓపెన్ కోటానా? ముఖ్యమంత్రి గారు ఇటీవలే నియామకాలకు అనుమతిచ్చారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న నియామకాలలో జోన్ల వారీగా చేస్తున్న నియామకాలలో 60ః40 శాతం రాష్ట్రంలోని వారితో చేస్తున్నారా, లేక దేశవ్యాప్తంగా ఉన్నవారితో చేస్తున్నారా? చెప్పమనండి.

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ హైకమాండ్ తప్పు చేసిందని చెబుతున్నారు. ముఖ్యమంత్రులు కావాలంటే ఎవరు ఎలా లాబీ చేసుకుంటారో అలా వారు కూడా ప్రయత్నం చేసుకుంటారు. ఆ విషయాలలోకి నేను వెళ్లదలచుకోలేదు. నేను ముఖ్యమంత్రిగారిని నేరుగా ఒకటే అడుగుతున్నాను. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక్కటే మొదటిగా విడిపోవడంలేదు. ఇంతకంటె ముందు దేశంలో 14 రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలలో ఓపెన్ మైండ్‌తో, ఓపెన్ హార్ట్‌తో మాట్లాడుతానని అంటున్నారు. దేశంలో గుజరాత్ రాష్ట్రం ఏర్పడిన తరవాత ఈ దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా లేదా? నిన్న గాక మొన్న భారతదేశంలో ఏర్పడిన మూడు రాష్ట్రాలలో గొప్పగా అభివృద్ధి చెందిన రాష్ట్రం చత్తీస్‌గడ్ అని నేను చెప్పడంలేదు, ఈ దేశంలోని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఇవాళ గుజారాత్, హర్యానా, చత్తీస్‌గడ్ రాష్ట్రాలు కొత్తగా ఏర్పడి అభివృద్ధి చెందిన విషయాన్ని మరచిపోకూడదు. రేపు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తరవాత తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడితే బాగా అభివృద్ధి చెందే ఆస్కారముంది.

నక్సల్స్ సమస్య కేవలం తెలంగాణ సమస్య మాత్రమే కాదు. మత కలహాలు తెలంగాణలో లేవు, దేశవ్యాప్తంగా ఉన్నాయి. నక్సలైట్ల సమస్య, పేదరికం సమస్య, నదీజలాల సమస్యలు కేవలం తెలంగాణకే కాదు భారతదేశ వ్యాప్తంగా ఉన్న సమస్యలు. కానీ తెలంగాణ ఏర్పడితే కొంపలు మునిగిపోతాయన్నట్లుగా రాష్ట్రం ఎడారిగా మారుతుందని తప్పుడు లెక్కలు చెప్పే ప్రయత్నం చేయవద్దు. ఈ సభను, సభ సాక్షిగా యావత్ రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. అన్నింటికంటె ముఖ్యంగా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడడంగా నేను భావిస్తున్నాను. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 66 సంవత్సరాలైనది. ఈ కాలంలో 50 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పరిపాలించింది. ఈ దేశానికి ప్రస్తుతం రాష్ట్రపతిగా ఉన్న వ్యక్తి అపారమైన అనుభవం కలిగినవారు. అలాంటివారు తయారుచేసిన బిల్లుకు శాంక్టిటీ లేదు, నియమాలకు లోబడి లేదు, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది, పద్ధతి ప్రకారం లేదని చెప్పి ప్రశ్నిస్తే ఆ విషయాలను కేంద్ర ప్రభుత్వమే తేల్చుకుంటుంది. నేనొకటే అడుగుతున్నాను. మా పార్టీ అధిష్టానం ఏమి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటామని, అమలుచేసే ప్రయత్నం చేస్తామని, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఒక ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఆ మాట ఏమైనది? (మైక్ కట్ చేయబడింది)

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల నుంచి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్: మీరందరూ కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారూ,

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల నుంచి అంతరాయం)

I have already called him. మీరు కూర్చోండి. I will give you mike. మీరు కూర్చోండి.

(తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

I have already called him. మీరు సమయం ఉపయోగించుకోవాలి. చంద్రబాబు నాయుడు గారూ, మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, మనకు రాజ్యాంగం ఉంది కాబట్టి చట్టసభల సభ్యులుగా మనమందరం రాజ్యాంగం ప్రకారం పనిచేయాలి. రాజ్యాంగం ప్రకారమే పార్లమెంట్, ముఖ్యమంత్రి, సభాపతి, ప్రధానమంత్రి, రాష్ట్రపతి గారు పనిచేస్తారు. రాజ్యాంగంలో అన్ని విషయాలు చాలా స్పష్టంగా పొందుపరచి ఉన్నాయి. ఇపుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఒక మాటన్నారు. నాకు తెలియకుండా ఢిల్లీ నుంచి వచ్చిందని, బిల్లు అంతా తప్పులతడకగా ఉందని అన్నారు. ముసాయిదా బిల్లులో చాలా డేటా ఉంది. ఆ డేటా ఎక్కడి నుంచి వచ్చింది? కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్నారా, మీరు రాష్ట్రం నుంచి పంపించారా, లేక మీ కార్యదర్శులు పంపించారా? అంబేద్కర్ గారు గతంలో ఈ విధంగా చెప్పారు. "In this connection, we may also refer to what Dr.Ambedkar had to said, while answering a debate in the Constituent Assembly in the context of very Articles 355,356 and 257 of the Constitution of India. He had further emphasized that notwithstanding the fact that there are many provisions in the Constitution where under the Centre has given powers to override the states. Our Constitution is a federal constitution. It means that the states are sovereign in the field which is left to them" మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పుడు కేంద్రం మీకు తెలియకుండా సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకొన్నదా?

మ.1.50 tmk/bvr

ఎందుకు అంటున్నానంటే విభజన, సమైక్యం అనేది కాదు ఇక్కడ ఇష్యూ. నేను అడిగేది మన భారతదేశం ఫెడరల్ స్ఫూర్తితో పని చేయాలి తప్ప కేంద్రం రాష్ట్రాన్ని ఓవర్ డామినేట్ చేయడానికి అధికారం లేదు. There should be clarity. సమాచారం ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పోయి వుంటే మీకు తెలియకుండా మీ సెక్రటరీ పంపించి వుంటే ఇది తప్పు. మిమ్మల్ని డిస్‌మిస్ చేసి వాళ్లు పంపించుకోవాలి తప్ప లేకపోతే......

SRI N.KIRAN KUMAR REDDY: It is going too far. I will just clarify. సమాచారం కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం అడిగింది. వాస్తవమే. కేంద్ర ప్రభుత్వం సమాచారం అడిగిందని చీఫ్ సెక్రటరీ గారు నా నోటీస్‌కు తెచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని సమాచారం అడిగినప్పుడు ఇవ్వండి అని చెప్పాను. చీఫ్ సెక్రటరీగా మిమ్మల్ని సెంట్రల్ హోమ్ సెక్రటరీ గారు సమాచారం అడిగినప్పుడు ఇవ్వండి అని చెప్పాను. How can I conceal any information that has been received from the Central Government?. సమాచారం అడిగినప్పుడు ఇచ్చాను. మీరు రెండూ విషయాలు మిక్స్ చేస్తున్నారు. నేను ఎక్కడా సమాచారం ఇవ్వలేదని చెప్పలేదు. నా అనుమతితోనే చీఫ్ సెక్రటరీ గారిచ్చారు. కేంద్రం ఏదైనా సమాచారం అడిగితే ఇవ్వడం మన కర్తవ్యం. అఫిషియల్‌గా మనం ఇబ్బంది పెట్టకూడదు. పొలిటికల్‌గా మనకు స్టాండ్స్ ఉండవచ్చు. పొలిటికల్‌గా మన స్టాండ్స్ వేరే, అఫిషియల్‌గా సమాచారం ఇవ్వడం వేరు.

నాకు తెలియకుండా సమాచారం వెళ్లిందని నేను ఎక్కడా చెప్పలేదు. చీఫ్ సెక్రటరీ గారికి లెటర్ వచ్చిందంటే మీ కర్తవ్యం మేరకు మీరు ఇవ్వండని చెప్పాను. It is a duty of state.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఇప్పుడు సమాచారం ఇచ్చామని అంటున్నారు. వాళ్లు విభజన కోసం సమాచారం అడిగితే మీరు ఇచ్చారు. వాళ్లు చాలా విషయాలు చెప్పారు. అధ్యక్షా, అంబేద్కర్ గారు తేదీ 25.11.1949 న ఒక మాట చెప్పారు. "However good Constitution may be, it is sure to turn out to be bad because those who are called to work, it happen to be backlog. However, the Constitution may be, it may turn out to be good if those who are called to work, it happen to be good a lot. The working of the Constitution does not depend only upon the nature of the Constitution. The Constitution can provide only organs of the State such as Legislature, Executive and Judiciary. The factors on which the working of these organs of the State depend upon the people or the political parties, they will set up as their instruments to carry out their wishes and their politics".

అదే జరుగుతోంది ఇక్కడ. బిల్లంతా తప్పుల తడక అని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. బిల్లును ఇష్టానుసారంగా పంపించారు. బాధేస్తున్నది. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు ఒక డిగ్నిటీ ఉంది. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా నుంచి వచ్చిన లెటర్‌లో 22వ తేదీ కొట్టేసి 23వ తేదీ వేశారు. ఈ బిల్లును పార్లమెంటుకు పంపించాలని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అంటారు. ఎక్కడకి పోతున్నాం? అన్నీ తప్పులు జరుగుతున్నాయి. మీరు రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి ఫెడరల్ స్పిరిట్‌లో అథారిటీగా ఉన్నప్పుడు ఆయన నాకు తెలియకుండా బిల్లు వచ్చింది, అన్నీ తప్పులు వచ్చాయి అని ఆయన చెప్పే పరిస్థితికి వచ్చారు. జానారెడ్డి గారు కూడా మాట్లాడారు. వ్యక్తులు ముఖ్యం కాదు. వ్యవస్థలు ముఖ్యం. రాజ్యాంగం ముఖ్యం. ఇన్‌స్టిట్యూషన్స్ ముఖ్యం. నన్ను చాలా మంది ఎగతాళి చేశారు. ఇక్కడున్న వాళ్లందరూ నన్నే కాన్‌సన్‌ట్రేట్ చేస్తూ మాట్లాడారు. వాటన్నింటికీ నేను మాట్లాడేటప్పుడు చెబుతాను. రాజ్యాంగాన్ని అధిగమించి విచ్చలవిడిగా చేయడానికి ఎవరికీ అధికారం లేదు. కానీ అదే జరుగుతున్నది. రాజ్యాంగాన్ని అధిగమించారు. ఇన్‌స్టిట్యూషన్స్ మొత్తం ఇష్టానుసారంగా వయలేట్ చేశారు. ముఖ్యమంత్రి గారి స్పీచ్ చూస్తే అదే అర్థమవుతున్నది. ఆయన కూడా హెల్ప్‌లెస్ సిట్యుయేషన్‌లో ఉన్నానని చెబుతున్నారు. అసెంబ్లీకి అధికారం వుంది, రాష్ట్రానికి అధికారం ఉంది, పార్లమెంటుకు అధికారం ఉంది, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు అధికారం ఉంది, ప్రైమ్ మినిస్టర్ గారికి కూడా అధికారం ఉంది. కానీ పరిమితులు కూడా ఉన్నాయి. ఇది క్వాసీ ఫెడరల్ యూనియన్. రాష్ట్రాధికారాలు కేంద్రం తీసుకోవడానికి లేదు. కేంద్రం అధికారాలు రాష్ట్రం ఎక్సర్‌సైజ్ చేయడానికి లేదు. రెండూ కలిసి ప్రజల మంచి కోసం పనిచేయాలి తప్ప ఇష్టానుసారంగా పని చేయడానికి వీలు లేదని రాజ్యాంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఇప్పుడు ఏదైతే చెప్పారో మొదటి నుంచి ముఖ్యమంత్రి గారు దానిని ascertain చేసుకోవాలి. ఈరోజు ఆయన ఉల్లంఘనల గురించి చెప్పారు. ఏడు రోజులు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఇవన్నీ ఉల్లంఘనలు జరిగాయని నేను గతంలోనే చెప్పాను. ఆరోజే దీనిని ascertain చేసి ఉండాల్సింది. విభజనా, సమైక్యమా కాదు ఇక్కడ ఇష్యూ. కేంద్రం, రాష్ట్రం ఫెడరల్ స్పిరిట్. వ్యక్తులు ముఖ్యం కాదు. రాజ్యాంగం శాశ్వతం.

దానిని ఆమోదించే వ్యక్తులు గానీ అమలుచేసే వ్యక్తులు గానీ రాగద్వేషాలకు అతీతంగా, రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా పని చేయవలసిన అవసరం ఉంది. కానీ అదే ఇక్కడ జరిగింది. దాని వల్లనే ఇన్ని సమస్యలు వచ్చాయి. ఇంత డిఫెక్టివ్ బిల్లు అయితే బిల్లు పెట్టినప్పుడే మీరెందుకు అపోజ్ చేయలేదు. ఎందుకు చేసి ఉండకూడదు. మీకు తెలుసు కదా? అధికారంలో వున్నప్పుడు ప్రొసీజర్స్ అన్నీ చెప్పడానికి మీకు అన్నీ డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. ఆరోజు మీరు ఎందుకు చెప్పలేకపోయారు? ఇన్ని రోజులు ఎందుకు మీరు సైలెంట్‌గా ఉన్నారు. అందువల్లనే మీరూ, నేను అందరం ఆలోచించాల్సింది రాజ్యాంగ పరిధిలో పని చేయాలి తప్ప ఇష్టానుసారంగా రాజ్యాంగాన్ని వక్రీకరించి ఏ రాజకీయ ప్రయోజనాల కోసమో, ఏ పార్టీని ఉద్దేశించో ఇష్టానుసారంగా చేస్తే దానిని మన ఇష్ట ప్రకారం ఆమోదించడానికి సిద్ధంగా లేమని చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను.

MR.SPEAKER: Mallesh garu....

శ్రీ గుండా మల్లేష్: సార్.....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: సార్, ఒక్క నిమిషం....

మిస్టర్ స్పీకర్: సైడ్ కన్వర్జేషన్ ఎందుకు, వదిలేయండి. That has not gone on record. Why unnecessarily........ ?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను సోమవారం సమయం అడిగాను. సమైక్యమా లేక విభజనకు అనుకూలమా అని అందరూ అడిగారు కదా? ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా సమైక్యమని చెప్పారు. అందరూ మాట్లాడినప్పుడు నేను విన్నాను. ప్రతీ ఒక్కరూ నన్ను దృష్టిలో పెట్టుకునే మాట్లాడారు. ఖచ్చితంగా సోమవారం అన్ని విషయాలు చెబుతాను. మీరందరూ ఎవరెవరు మాట్లాడారో.....

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

మీరు చాలా తెలివైన వాళ్లు కదా? మొన్నటి వరకూ సమాచారం పంపించిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాత్రం చెబుతున్నారు కాబట్టి మీరు చాలా తెలివైన వారు. చాలా తెలివెక్కువై పోయి మీరు మాట్లాడుతున్నారు. అన్నీ విషయాలు మాట్లాతాను. ఎవరు ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం, ఎవరు ఈ తెలుగు జాతి ప్రయోజనాల కోసం ఉన్నారో సోమవారం చెబుతాను. మీరు కూడా సమయమిచ్చారు కాబట్టి నేను సోమవారం మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్: తప్పకుండా.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: సార్, బిల్లు వచ్చిన రోజు నాకు అనారోగ్యంగా ఉండటం వలన నేను రాలేకపోయాను. ఆరోజు మాత్రమే కాదు, నాకు మూడు రోజులు ఆరోగ్యం బాగలేకపోవడం వలన సభకి రాలేదు. బిల్లు వచ్చినప్పుడు అది బిల్లు అని డిసెంబరు, 12వ తేదీన వచ్చింది. డ్రాఫ్ట్

బిల్లు అనేది మనం లెటర్ పంపించిన తరువాత జనవరి, 6వ తేదీన వచ్చింది. కాబట్టి మొట్ట మొదట పంపించినప్పుడు మేము డ్రాఫ్ట్ బిల్లు పంపిస్తున్నామని చెప్పలేదు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బిల్లు అన్నారు, హోమ్ సెక్రటరీ గారు బిల్లు అన్నారు. మిగతా వాళ్లందరూ బిల్లు అన్నారు. తరువాత మరలా డ్రాఫ్ట్ బిల్లు అన్నారు. లోపాలు ఏవైతే ఉన్నాయో అవన్నీ మరలా నేను స్టడీ చేసిన తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్సు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మ్యాన్యువల్స్ ఇవన్నీ స్టడీ చేసిన తరువాత నేను మాట్లాడుతున్నాను. ఆరోజు నాకు ఆరోగ్యం బాగుండి వుంటే నేను ఆరోజే మాట్లాడే వాణ్ణేమో. సమాచారం ఎవరైనా పంపిస్తారు. నా అభిప్రాయాలు నేను మాట్లాడాలి గానీ నేను సమాచారం పంపించాను కాబట్టి నేను విభజనకు అనుకూలమంటే అది పొరపాటు సార్.

మ.2.00 RSS/MAR

కేంద్రానికి రాష్ట్రానికి ఉన్న సంబంధాల్లో వాళ్లడిగిన సమాచారాన్ని మనమిస్తాం మనం అడిగిన సమాచారాన్ని వాళ్లిస్తారు, వాళ్లే కాదు వేరే రాష్ట్రాల వారు అడిగినా మనం సమాచారాన్ని ఇస్తాము. ఇవన్నీ exchange of views ఖచ్చితంగా ఉంటాయి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా ముఖ్యమంత్రి గారికి నేను చెప్పింది, మీరు సభా నాయకుడు, ప్రభుత్వాధినేత. మీరు ప్రభుత్వాధినేతగా ఏ బిల్లునైనా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పంపించినా ఇంక ఎవరు పంపించినా, ఆ బిల్లు అంతా లీడ్ చేయడానికి మీకు బాధ్యత ఉంది. బాధ్యత ఉన్నప్పుడు ఆ బిల్లులో తప్పుంటే 23 రోజులు చర్చ జరిగిన తర్వాత ఈ రోజు ఎందుకు ఆ విషయాన్ని తీసుకొస్తున్నారు? అప్పుడే మాట్లాడాలి కదా! మీరు అప్పుడే తిరిగి పంపించాలి కదా! మీకు ఒక బాధ్యత ఉందంటున్నాను. ఆ బాధ్యతను సక్రమంగా మీరు నిర్వహించలేదనేది నా అభిప్రాయం.

రెండవది కేంద్రం ఇన్ఫర్మేషన్ అడిగింది, ఇవన్నీ ఉన్నాయని స్పష్టంగా మీరు ఆరోజే చెప్పి ఉండాల్సింది. ఆ ఇన్ఫర్మేషన్‌ని పంపించడం కూడా మీకు తెలిసే పంపించారన్నారు. నేను అందుకే అడిగాను, తెలిసి పంపించి ఉంటే ఫెడరల్ స్పిరిట్‌కి వ్యతిరేకం కాదు. ఒక వేళ కేంద్రం అడిగిన విషయం మీకు తెలియకుండా చీఫ్ సెక్రటరీ పంపించి ఉంటే అది తప్పకుండా నేరమయ్యేది, నేను దానిని కాదనలేదు. అందుకే నేను కన్ఫర్మేషన్ అడిగాను. అదే మాదిరిగా ఈ రోజు బిల్లులో ఉండే లోపాలను ఆ రోజు మీరు ఎత్తి చూపించి, సరైన బిల్లు వస్తే తప్ప మేము చర్చించమని అంటే కరెక్టుగా ఉంటుంది. లోపభూయిష్టమైన బిల్లుని ఇక్కడ చర్చించడానికి మనం సిద్ధంగా లేము. మన అధికారాలను ఢిల్లీకి తాకట్టు పెట్టడానికి ఈ అసెంబ్లీ సిద్ధంగా లేదని మరొకసారి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి.

ఈ రోజు మీరు ముఖ్యమంత్రిగా ఉంటారు మూడు నెలల తర్వాత మీరు అక్కడ ఉండకపోవచ్చు, మరొకరు రావచ్చు. ఇంతకు ముందు నేను అక్కడ ఉన్నాను, ఇక్కడకు వచ్చాను.

అది వేరే విషయం. కానీ రాజ్యాంగాన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత మన పైన ఉంది. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోండి. రాజ్యాంగాన్ని పర్యవేక్షించేటప్పుడు మీరు ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 356ను తెలుగుదేశం పార్టీ పైన ఉపయోగించి ఎన్‌టి రామారావు గారిని ముఖ్యమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేస్తే, ఢిల్లీ మెడలు వంచి ఎన్‌టి రామారావు గారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేపించిన ఘనత తెలుగు జాతిదని తెలియజేస్తున్నాను. మీలో కూడా అటువంటి కర్తవ్యం రావాలి. ఎమ్మెల్యేలేదో ఆ ప్రక్క ఈ ప్రక్క మాట్లాడటం కాదు. మనమందరం ఎవరైనా సరే రాజ్యాంగాన్ని అతిక్రమించినా, ధిక్కరించినా, ఇష్టానుసారంగా చేసినా దాని పైన పోరాడాల్సిన బాధ్యత, మన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ శాసనసభకు ఉంది. ఈ శాసనసభ ఎవరి క్రిందనో పని చేయడం లేదు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పంపించినా కూడా మీరు పంపించినది లోపభూయిష్టంగా ఉందని తిరిగి పంపించే సర్వహక్కులు ఈ శాసనసభకు ఉన్నాయి. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ గుండా మల్లేష్(బెల్లంపల్లి)ః అధ్యక్షా ఇద్దరు ఉద్ధండులైన నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి గారు, మాజీ ముఖ్యమంత్రి గారు, రాజ్యాంగానికి సంబంధించిన అంశాల మీద డిబేట్‌కు దిగుతున్నారు. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన శాసనసభ ఇది. రాజ్యాంగం ప్రకారం ఇక్కడ మనం చర్చలు జరుపుతున్నాము. రాజ్యాంగ రీత్యా మనకు ఈ బిల్లు వచ్చింది. కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. ఇక్కడ నుండి లెటర్ పోయిన తర్వాతనే వచ్చింది. మరి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన మాట పైన నాకు ఒక విషయం అర్థమైంది. అదేమంటే కేంద్రంలో ఇంత పనికిమాలిన ప్రభుత్వం ఉంటుందని నేను అనుకోలేదు అనే భావన ఆయన మాటల్లో వచ్చింది. ఇక్కడ కూడా ఇంత పనికి మాలిన మాటలు మాట్లాడతారని నేను అనుకోలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడే ఏమనుకున్నాం? వ్యవస్థలను గౌరవిద్దాం అనుకున్నాం అటువంటి వ్యాఖ్యలను చేయకండి. వ్యవస్థలను గౌరవించండి.

శ్రీ గుండా మల్లేష్ : ముఖ్యమంత్రి గారు మాట్లాడిన మాటల వల్ల నాలుగున్నర కోట్ల తెలంగాణా ప్రజల గుండెలకు గాయం తగిలింది. సీమాంధ్రలో ఉండే సామాన్య ప్రజలకు మార్గదర్శకంగా ఏమి లేరు. వీళ్లు ఎంత మంది ముఖ్యమంత్రులుగా ఉన్నా రాయలసీమకు ఒరగబెట్టింది ఏమిటి? రాయలసీమ ఎడారిగా మారితే చేసిందేమిటి? ఒక కరుడుగట్టిన సమైక్యవాదిగా, క్రిమినల్ లాయర్‌గా ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఇక తెలంగాణా మీద మాట్లాడుతూ లక్ష కోట్లు ఇవ్వమని కేంద్రానికి చెప్పాను అన్నారు, తెలంగాణాను ఏర్పాటు చేసిన తర్వాత కూడా ఇప్పించొచ్చు కదా! కేంద్రంలో వాళ్లే కదా అధికారంలో ఉంది. వారికి ఇంకా బుద్ధి రాలేదు, ఇంకా క్రికెట్ ఆడుతున్న వారే, తెలంగాణా అయిన తర్వాత కూడా ఆయన లక్ష కోట్లు ఇప్పించవచ్చు ఆయనకు అంత పలుకుబడి ఉంది. ఆయన రక్తంలో కాంగ్రెస్ రక్తమే ఎక్కువగా ఉంది. అటువంటప్పుడు ఆయన ఇప్పించవచ్చు. ఈరోజు ఆయన చేసిన ప్రసంగం బడ్జెట్ ప్రసంగం మాదిరిగా ఉంది. ఈ మాటలన్నీ బడ్జెట్ ప్రసంగం సందర్భంలో విన్నవే, బడ్జెట్ అంకెల గారడీ కాదు.

తెలంగాణాకు సంబంధించిన విషయంలో ఏదేమైనా మనం కేవలం సూచనలు సలహాలే ఇవ్వాలి తప్ప దీనికి అనుకూలంగా, వ్యతిరేకంగా, తీర్మానమని, ఓటింగ్ అని ఇలాంటి మాటలు ముఖ్యమంత్రి గారి నోటి నుండి రాకూడదు. తెలంగాణా పట్ల మాట్లాడిన భాష బాగుంది గానీ తెలంగాణా ప్రజల మనోభావాలకు విరుద్ధంగా మాట్లాడిన పద్ధతి బాగోలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణ(నిజామాబాద్ అర్బన్)ః అధ్యక్షా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ నక్సలిజం అంశాన్ని తీసుకొచ్చారు. ఆ విషయంలో వారికి సంపూర్ణంగా అవగాహన ఉంది. నక్సలిజాన్ని అరికట్టే విషయంలో ఫెడరల్ సిస్టంలో కేంద్రం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుంది. అపోహలు సృష్టించే ప్రయత్నం సరికాదని మనవిచేస్తున్నాను. అదే విధంగా మత కలహాల విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చారు. మతకలహాలకు సంబంధించి, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఒక ముఖ్యమంత్రిని మార్చడానికి మత కలహాలను సృష్టించిన చరిత్ర ఉన్నది. అదేవిధంగా భారతీయ జనతాపార్టీ పాలిత రాష్ట్రాల్లో మత కలహాలు మచ్చుకు కూడా లేవనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. చిన్న రాష్ట్రాలైతే మత కలహాలు ఉంటాయి పెద్ద రాష్ట్రాలైతే మతకలహాలు ఉండవు అనేది కరెక్టు కాదు. పాలకులు, చిత్తశుద్ధితో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తే మత కలహాలు ఉండవు. ఉత్తరప్రదేశ్‌లో ముజఫర్ నగర్‌లో జరుగుతున్నది ఏమిటి? ఉత్తరప్రదేశ్ చిన్న రాష్ట్రమా? అక్కడ జరిగిన పరిస్థితి ఏమిటి? చిత్తశుద్ధి లోపం ఎక్కడ ఉంటుందో పాలకుల్లో లోపాలు ఎక్కడ ఉంటాయో అక్కడ మత కలహాలు జరుగుతాయి.

అదే విధంగా రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపిణీ విషయంలో.. మరి దేశాల మధ్య నదీ జలాల పంపిణీ జరుగుతున్నది, రాష్ట్రాల మధ్యన నదీ జలాల పంపిణీ జరుగుతున్నది. ఎక్కడా కూడా వివాదాలు లేవు. వివాదాలు ఉన్న సందర్భంలో కేంద్రం జోక్యం చేసుకుంటుందనే అవగాహన వారికి ఉండాల్సిన అవసరం ఉంది. అదే విధంగా విద్యుత్..

MR.SPEAKER: This is not point by point clarification.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణ ః తెలంగాణాలో 61 లక్షల ఎకరాలు సాగుకు వచ్చిందని చెప్పారు. వ్యవసాయానికి సంబంధించి తెలంగాణాలో 56 శాతం పంపు సెట్లు ఉన్నాయి సార్.

MR.SPEAKER: This is not point by point clarification.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణ ః సాగులోకి వచ్చిన భూమి అనేది కాలవల ద్వారా సాగులోకి వచ్చినది కాదు. అది బోర్లు వేసుకొని కరెంటు ఫిట్ చేసుకొని అప్పులు చేసుకొని ఆ డబ్బు తిరిగి రాకపోవడం వలన గల్ఫ్‌కు పోయి అక్కడ గల్ఫ్ బాధల్లో చనిపోతే వారి శవాలను తీసుకురావడానికి కూడా మనం నిధులను కేటాయించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది.

మిస్టర్ స్పీకర్: మీరు ఉపన్యాసం ఇవ్వొద్దు. దయచేసి కూర్చోండి. Yes Rangareddy Garu. I am repeatedly advising you. If you want to add one or two points, you can add.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారిని రెండు, మూడు విషయాలు అడగదల్చుకున్నాను.

MR.SPEAKER: Rangareddy Garu just add one or two points, it is not a clarification.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు సంబంధించిన ముసాయిదా బిల్లు తప్పులతడకగా ఉన్నది, బిల్లులో అనేక విషయాలు లేవు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పంపించారనే అభిప్రాయం ముఖ్యమంత్రి గారికి ఉన్నప్పుడు ఆ బిల్లు కాపీ వచ్చిన వెంటనే వారు స్టడీ చేసి రాష్ట్రపతి గారికి తిప్పి పంపించకుండా వారు శాసనసభలో చర్చకు ఎందుకు పెట్టారు? సభ్యుల సమయం వృథా చేస్తున్నారు. పైగా బిల్లుపై చర్చకు సమయం సరిపోవడం లేదు కాబట్టి శాసనసభ సమావేశాలను పొడించాలని రెండవసారి కూడా లేఖ రాసి అదనపు సమయం కేటాయించుకున్నారు. అటువంటి పరిస్థితుల్లో మళ్లీ సమయం ఎందుకు తీసుకున్నారనేది మాకు అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రి గారు ఏదైనా వారికి నచ్చినది పట్టుదలతో చేస్తారని మనకు తెలుసు. వారు మాట్లాడేటప్పుడు కూడా..............

డా.నాగం జనార్ధన్ రెడ్డి (మైకు లేకుండా): అధ్యక్షా, ఒక నిమిషం నాకు అవకాశమివ్వండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: జనార్ధన్ రెడ్డి గారూ మీరు కూర్చోండి. ఎవరైనా సభ్యులు మాట్లాడుతుంటే వేరేవాళ్లు కామెంట్ చేయడం, అభ్యంతరం పెట్టడం ఇదొక చెడు సంప్రదాయమైంది. సీనియర్ సభ్యులు కూడా అదే విధంగా ప్రవర్తిస్తారు.

డా. నాగం జనార్ధన్ రెడ్డి (మైకు లేకుండా): అధ్యక్షా, నేను ఎప్పుడూ మధ్యలో లేచి అంతరాయం కలిగించను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: మీరు లేవలేదంటే ఈ ప్రపంచంలో ఎవరైనా నమ్ముతారా? మీరు లేవనిది ఎప్పుడు?

MR.SPEAKER: Yes please show some restraint.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన బిల్లు శాసనసభలో చర్చకు వచ్చిన సమయంలో నేను ముఖ్యమంత్రిగా ఉండటం దురదృష్టకరమన్నారు.

మూడు సంవత్సరాలలో సమన్యాయం చేసేవారు కానీ చెయ్యలేకపోయారనే భ్రమలు ఎవ్వరికీ లేవు. కేవలం గడచిన మూడు సంవత్సరాలలో జరిగిన వైఫల్యం కాదు. 45 సంవత్సరాల నుంచి జరుగుతున్న వైఫల్యాలు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో ఎక్కువ కాలం అధికారంలో ఉండి అనేక వైఫల్యాలు, తప్పులు చేసినందువల్లనే ఈ పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎక్కువ కాలం అధికారంలో ఉండటమే దురదృష్టకరం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోతే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేది. ఇంకొక విషయమేమిటంటే ముఖ్యమంత్రి గారు.......... (ఈ దశలో మైకు కట్ అయింది)

MR.SPEAKER: Ranga Reddy Garu, please take your seat. That is enough. I am not allowing all that.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మైకు లేకుండా)ః అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

MR.SPEAKER: Yes, Rangareddy Garu.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ నియమించిన ముఖ్యమంత్రి గారు వారి పార్టీ అధిష్టానాన్ని ఎదిరించి విభజనను వ్యతిరేకిస్తున్నానని గట్టిగా చెబుతున్నారు. నిజంగా కాంగ్రెస్ పార్టీ సీమాంధ్రకు అన్యాయం చేస్తున్నదనే భావన బలంగా ఉన్నప్పుడు మీరు మీ ముఖ్యమంత్రి పదవికి, పార్టీకి రాజీనామా చేసి ఈ రాష్ట్ర సమైక్యత కోసం కృషి చేయాలి.

MR.SPEAKER: Yes, Dr.Nagam Janardhan Reddy Garu.

డా. నాగం జనార్ధన్ రెడ్డి(నాగర్ కర్నూలు)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు కృష్ణానది గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వారికి పూర్తి నష్టం కలుగుతుందని చెప్పారు. కృష్ణా నది క్యాచ్‌మెంట్ ఏరియా తీసుకున్నా, వర్షపాతం ప్రకారం చూసినా 68.5 శాతం తెలంగాణ ప్రాంతానికి రావాలి. ఈ 811 టి.ఎం.సిలలో కూడా 546 టి.ఎం.సిలు మాకు రావాలి. కానీ ఇప్పటివరకు కూడా 130, 140 టి.ఎం.సి.లు కూడా మాకు రావడం లేదు. మైనర్ ఇరిగేషన్‌లో 90 టి.ఎం.సిలన్నారు. అందులో 30, 40 టి.ఎం.సిలు కూడా వాడుకోవడం లేదు. 1956 నుంచి తెలంగాణను చాలా అభివృద్ధి చేశామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణలో ముప్పై, నలభై లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చింది కానీ సొంత డబ్బులు పెట్టి బోర్లు వేయించుకొని సాగుభూమిగా మార్చుకున్నారు.

ఆర్డీఎస్ పథకం 1937లో నిజాం పరిపాలనలో వాడుకలోకి వచ్చింది. 1944లో ఆర్డీఎస్‌కు కె..సి కెనాల్‌కు సమానంగా నీరివ్వాలని ఏర్పాటు చేశారు. (ఈ దశలో మైకు కట్ అయింది)

MR.SPEAKER: Yes, Jana Reddy Garu.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః (మైకు లేకుండా): అధ్యక్షా, ఒక్క నిమిషం ...........

MR.SPEAKER: I have given you an opportunity. That is enough. మీరు సుదీర్ఘంగా రెండున్నర గంటలు మాట్లాడారు.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః (మైకు లేకుండా): అధ్యక్షా, ఒక్క నిమిషం ...........

MR.SPEAKER: Yes, Janardhan Reddy Garu.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, బచావత్ ట్రైబ్యునల్ చెప్పిన ప్రకారం రాష్ట్ర విభజన జరగకుండా ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలని చెప్పారు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ చెప్పిన ప్రకారం ఇది వెహిమెంట్లీ 43 శాతం అవుట్‌సైడ్ ఇచ్చినప్పటికీ మళ్లీ మీరు అడుగుతున్నందుకు 25 టి.ఎం.సీలు ఇస్తున్నామన్నారు. మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, ఎస్.ఎల్.బి.సి. ఎత్తిపోతల పథకాలకు నదీ జలాలు రావని చెప్పారు. కృష్ణా బేసిన్‌లో 25 టి.ఎం.సిలు ఇవ్వడానికి కోర్టులో వాదనలు వినిపిస్తారు. కానీ మా ప్రాజెక్టుల గురించి మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని నేను ప్రశ్నిస్తున్నాను. (ఈ దశలో మైకు కట్ అయింది).

MR.SPEAKER: Yes, Jana Reddy Garu.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, అతి ముఖ్యమైన అంశమేమిటంటే వ్యవస్థలను, కాన్‌స్టిట్యూషన్‌తోబాటు వాటిని నిర్వహించే వారు ఏ విధంగా ఉండాల్సిన అవసరాన్ని గురించి కూడా ఇక్కడ ప్రస్తావించారు. ప్రత్యేకంగా ప్రతిపక్ష నాయకులు గారు ఒక విషయాన్ని చెప్పారు. వెంటనే రంగారెడ్డి గారు కూడా అదే విషయాన్ని ప్రస్తావించారు. అదే విషయాన్ని సభలోని సభ్యులందరు ఫాలో అవుతారేమోనని నా అనుమానం.

ముఖ్యంగా భారత రాష్ట్రపతి గారి నుంచి 2013 ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ బిల్లు శాసనసభకు వచ్చిన తరువాత అది లోపభూయిష్టంగా ఉన్నదని ముఖ్యమంత్రి గారు భావిస్తే బిల్లును తిప్పి పంపించడానికి వారికి అధికారాలున్నాయా అనే దాని మీద మీరు రూలింగ్ ఇవ్వాలి. ప్రధాన ప్రతిపక్ష నాయకులు బిల్లును వెనక్కి పంపించవలసి ఉండాల్సిందంటే అది వ్యవస్థకు, రాజ్యాంగానికి విరుద్ధం కాదా? నిజంగా వెనక్కి పంపించే హక్కు ఉన్నదని ప్రతిపక్ష నాయకులు చెప్పారు. నిజంగా అటువంటి హక్కు ఉంటే ............

(టి.డి.పి సభ్యులు బిల్లు వెనక్కి పంపించే హక్కు ఉన్నదని అన్నారు)

నిజంగా అటువంటి హక్కు ఉంటే అభ్యంతరమేమీ లేదు దాని మీద మీరు రూలింగ్ ఇచ్చి ఆ విధంగానే చేయండి. ఇప్పటికే వచ్చిన బిల్లు మీద చర్చించి మన అభిప్రాయాలను చెప్పడంతోబాటు లోపాలున్న దానిని కూడా ఎత్తిచూపితే అది తిరిగి అవే లోపభూయిష్టాల మీద పార్లమెంటులో చర్చించి వారు నిర్ణయం చేయాలి. వ్యవస్థలో సక్రమంగా పనిచేయాలని చెప్పేవారే భంగం కలిగిస్తున్నారు.

భారత రాష్ట్రపతి గారు పంపిన 2013 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు శాసనసభకు వచ్చిన తరువాత అది లోపభూయిష్టంగా ఉన్నదని ముఖ్యమంత్రి గారు భావిస్తే అది తిరిగి వెనక్కి పంపించడానికి వారికి అధికారాలున్నాయా అనే విషయంలో సభాపతిగా మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. అందుకనీ కర్టెయిలింగ్ పాయింట్ ఏమిటంటే శాసనసభకు వచ్చిన బిల్లును చర్చించకుండానే, సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోకుండానే తిప్పి పంపమని చెప్పే అధికారం సభా నాయకుడికి ఉన్నదా? అదే విధంగా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చెబుతున్నటువంటి అంశం రాజ్యాంగానికి లోబడే ఉన్నదా అనే విషయమై రూలింగ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

మ.2.20 mms/dvl.

(ట్రెజరీ బెంచ్ వైపు మంత్రి శ్రీ కె. జానారెడ్డి గారు ప్రసంగం ముగిసే సమయంలో తెలుగు దేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ పయ్యావుల కేశవ్, పల్లె రఘునాథ రెడ్డి తదితరులు వారి స్థానాల్లో నిల్చొని ప్రసంగానికి అంతరాయం కల్గించ సాగారు)

MR.SPEAKER: Leave it at that. దయచేసి కూర్చోండి కేశవ్ గారు. Why are you getting agitated? Please all of you sit down. చంద్రబాబు నాయుడు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, జానారెడ్డి గారు ప్రస్తావించిన అంశానికి సంబంధించి నేను చెబుతాను. భారత రాష్ట్రపతి గారు గానీ, ప్రధాన మంత్రి గారు గానీ, లోక్‌సభ గానీ, అసెంబ్లీ గానీ, స్పీకర్ గారు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ, గవర్నర్ గారు గానీ అందరం కూడా రాజ్యాంగ పరిధిలో పనిచేస్తున్నాం. ఎప్పుడైతే భారత రాష్ట్రపతి గారు తప్పుడు బిల్లును అసెంబ్లీకి పంపిస్తే ఆ బిల్లు పైన మనం చర్చించాల్సిన అవసరం లేదు. బీహార్ రాష్ట్రం కూడా భారత రాష్ట్రపతి గారు ఆ రాష్ట్ర విభజనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీకి పంపిస్తే, తిరిగి ఆ బిల్లును పంపించింది. సర్వ హక్కులు ఈ అసెంబ్లీకి ఉన్నాయి. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి జానారెడ్డి గారు. ఈ అసెంబ్లీ ఎవరికీ సర్వెంట్ కాదు. స్వయంప్రతిపత్తి కల్గిన అసెంబ్లీ ఇది. మన నిర్ణయాలు మనం చేసుకునే హక్కు మనం ఉంది. మన నిర్ణయం అవసరం లేకపోతే ఈ బిల్లు మన దగ్గరకు రాదు. ఆ విషయం కూడా మీరు గుర్తుపెట్టుకోవాలి.

అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఈ అంశం పైన డిబేట్ జరగాలి. భారత రాష్ట్రపతి గారు కాబట్టి లోపభూయిష్టమైన బిల్లును అసెంబ్లీకి పంపించినా గానీ లేకుంటే భారత ప్రభుత్వం కాబట్టి పెద్దరికంతో పెద్దన్న పాత్ర పోషిస్తే ఈ అసెంబ్లీలో ఇష్టానుసారంగా అనుసరించడానికి మనం సిద్ధంగా లేము. మన హక్కులను మనం కాపాడుకుందాం. అందుకే ముఖ్యమంత్రి గారిని నేను అడిగాను. ఒక విషయం గురించి చాలా స్పష్టంగా అడిగాను. ముఖ్యమంత్రి గారికి తెలిసి సమాచారం పంపించారు కాబట్టి సరిపోయింది. అదే ముఖ్యమంత్రి గారికి తెలియకుండా సమాచారం పంపించినట్లైతే కేంద్ర ప్రభుత్వం ఈపాటికే చాలా తప్పు

చేసినట్లవుతుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం యాక్షన్ తీసుకోవాల్సివస్తే ఈ ముఖ్యమంత్రి గారిని డిస్మిస్ చేయమనండి. కొత్త ప్రభుత్వాన్ని గానీ, గవర్నర్ రూల్‌ను గానీ పెట్టుకోమనండి. కానీ ఆ పనిచేయడానికి కూడా వీలు లేదు. వివరంగా చెబుతాను. ఎందుకంటే మన మందరం కూడా రాజ్యాంగానికి లోబడే పనిచేస్తున్నాం. డెమాక్రసీ రోజు రోజుకు మెచ్యూర్ అవుతోంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలి. నేను అన్ని విషయాలను సోమవారం నాడు ఈ సభలో ప్రస్తావిస్తాను. మీ అందరి కంటే ఎక్కువ అనుభవమున్న వ్యక్తిని నేను. ఎనిమిది సంవత్సరాల ఎనిమిది నెలల కాలం తెలుగుదేశం పార్టీ తరఫున ముఖ్యమంత్రిగా పనిచేశాను. రెండు పర్యాయాలు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నాను. దేశ రాజకీయాలను కూడా శాసించాను. దేశ రాజకీయాల్లో కూడా మా పార్టీ పార్టిసిపేట్ చేసి కీలక పాత్ర పోషించింది. కాబట్టి ఇష్టానుసారంగా ఎవరికి వాళ్లు రాజ్యాంగ ఉల్లంఘిస్తుంటే , చూసి మన హక్కులను ఈ విధంగా వాళ్లకు ధారాదత్తం చేయడానికి తెలుగు దేశం పార్టీ సిద్ధంగా లేదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, రెండే రెండు అంశాలను నేను క్లుప్తంగా చెబుతాను. మొట్టమొదటిదేమిటంటే, భారత రాష్ట్రపతి గారి నుంచి మనకు వచ్చినటువంటి రెండు ఆదేశాలు లేఖల రూపంలో ఉన్నాయి. అందులో ఒక లేఖ డిసెంబర్ 12వ తేదీ, 2013, మరొక లేఖ 23వ తేది జనవరి, 2014. రెండింటిలోనూ "బిల్లు" అని ప్రస్తావించారు. రాజ్యాంగంలోని 3వ అధికరణ క్రింద ఉన్నది ఏమిటంటే, "బిల్లును రాష్ట్ర చట్ట సభలకు వారి అభిప్రాయం కోసం పంపించాలి" అని ఉంది.

ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో అసాధారణమైన మాటను చెప్పారు. నాకు ఈ సంగతి ఇప్పటిదాకా తెలియదు. సభలో మిగతా సభ్యులకు ఈ విషయం తెలుసో, తెలియదో నాకు తెలియదు. కేంద్ర హోం సెక్రటరీ గారు ఉత్తరం వ్రాస్తూ "ఇది డ్రాఫ్ట్ బల్లు" అని అన్నారని అంటున్నారు.

అధ్యక్షా, నాకు తెలిసి నేను ఇప్పటి వరకూ చూడలేదు. రెండు లేఖలు కేంద్ర హోం సెక్రటరీ నుంచి రాష్ట్రానికి వచ్చాయి. దయచేసి మొదట వచ్చినటువంటి లేఖ, సమాచారాన్ని కోరాక కేంద్ర హోం సెక్రటరీ గారు పంపించిన రెండో లేఖ రెండింటినీ సభలో పెట్టవల్సిందిగా, గౌరవ సభ్యులందరికీ సర్క్యులేట్ చేయవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్: సర్క్యులేట్ చేశారు.

డా.జయప్రకాష్ నారాయణ్: అంటే నేను లేఖలను చూడలేదు. I think it's my mistake.

MR.SPEAKER: Please address the Chair. No side conversations.

డా.జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, భారత రాష్ట్రపతి గారు దీన్ని బిల్లుగా రాజ్యాంగం ప్రకారం స్పష్టంగా చెబితే, ఆ రాష్ట్రపతి క్రింద పనిచేసేటటువంటిది, రాజ్యాంగంలోని 53వ అధికరణ ప్రకారం ఆయన ఆదేశాను ప్రకారం పనిచేయాల్సినటువంటి అధికారులు "ఇది డ్రాఫ్ట్

బిలు" అని అంటే, ఎక్కడో చాలా పెద్ద  పొరపాటు జరిగిందనిపిస్తోంది. దాని గురించి కొంత అవగాహన కావాలి.

రెండవ అంశమేమిటంటే 2014,  జూలై 30వ తేదీన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ రాష్ట్ర విభజనకు సంబంధించిన నిర్ణయం తీసుకుంది. సరే, అది కాంగ్రెస్ పార్టీ ఇష్టం. దేశంలో అధికారంలో ఉన్న పార్టీ అయినప్పటికీ సభలో ఆ వ్యవహారం గురించి ఎక్కువ ప్రస్తావన అవసరం లేదు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే 67 రోజుల తరువాత 2013, అక్టోబర్ 3వ తేదీన ప్రభుత్వంలో చాలా లోతైన పరిశీలన జరిగిందని దేశానికంతా  చెప్పిన తరువాత కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. 67 రోజుల్లో నాకు తెలిసి సి.డబ్ల్యూసి. తీర్మానం తరువాత విభజనకు సంబంధించిన అంశంలో ఒక పదం గానీ, ఒక కామా గానీ మారలేదు. భారత రాష్ట్రపతి గారికి అనివార్యమైనట్లైతే 67 రోజుల్లో అన్ని ప్రాంతాల వారిని అంటే తెలంగాణ, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల వారిని కూర్చోబెట్టి ఏ రకంగా ఈ అంశాన్ని సామరస్యంగా పరిష్కరించాలనే కనీసమైన ప్రక్రియ జరిగినట్టుగా ఒక శాసనసభ్యుడిగా నాకు సమాచారం లేదు. ఈ సభలో ఏ శాసనసభ్యుడికీ సమాచారం లేదు. ఈ రకంగా చేద్దామనుకుంటున్నామనే సమాచారం ఏ ఒక్క ప్రాంతానికి కూడా లేదు. నేను ప్రస్తావిస్తున్నది చాలా కీలకమైన అంశం. సామరస్యంగా ఈ సమస్యను ఎట్లా పరిష్కరించుకుందాం, విభజన అనివార్యమనుకుంటున్నాం, నిర్ణయం మేం రాజకీయంగా తీసుకున్నాం, అధికారికంగా రాజ్యాంగం ప్రకారం చేయాలంటే ఏ ఏర్పాట్లు కావాలనే కించిత్తు పరిశీలన కూడా జరిగినట్టుగా ఆధారం లేదు. ఆ తరువాత 2013, డిసెంబర్ మాసంలో బిల్లును రూపొందించారు. ఈ బిల్లులో ఒక అంశం కూడా స్పష్టంగా లేదు. ఆ ప్రక్రియ జరిగినట్లైతే సమస్య ఎక్కడుంది?

MR.SPEAKER: Jayaprakash Narayan Garu, you have already sent substantial information in writing.

డా. జయప్రకాష్  నారాయణ్:  అధ్యక్షా, ఇందాక గౌరవ సభ్యులు శ్రీ రాజేందర్ గారు చెప్పారు. ఎన్నో కొత్త రాష్ట్రాల విభజన జరిగింది. కొత్త విషయమేమి కాదు. కేంద్ర కేబినెట్ తీర్మానం తరువాత బిల్లు రూపొందించే వరకు ఒక నిమిషం కూడా ఆలస్యం జరగలేదు. తరువాత గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.  గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కూడా అధికారికంగా  ఏ ఒక్క ప్రాంతానికి చెందిన దానిని కూర్చోబెట్టి మీ సమస్యలేమిటి, మీ బాధలేమిటి, మీకు పరిష్కారం ఏం కావాలి అనే కనీస ప్రయత్నం కూడా చేయలేదు. కాంగ్రెస్ పార్టీ పరంగా ఆంథోని కమిటీని వేశారు. ఆ కమిటీ గురించి నేను మాట్లాడటం లేదు.

అధ్యక్షా, ఎందుకింత అసాధారణమైన రీతిలో కనీసం రాష్ట్రంలో విభిన్న ప్రాంతాల్లో ఉన్న ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులను కూర్చోబెట్టే ప్రయత్నమైనా చేయకుండా, ఆయా ప్రాంతాల్లో  ఉన్న ప్రజల మనోభావాలను గుర్తించకుండా, ఆ ఇబ్బందుల్ని అధిగమించే ప్రయత్నం చేస్తామనే విశ్వాసాన్ని ప్రజలకు కల్గించకుండా మళ్లీ చాలా పొడిపొడిగా లోపభూయిష్టంగా ఏ ప్రాంతం వారి సమస్యల పరిష్కారం కొరకు కూడా ఏర్పాట్లు చేస్తామనే విశ్వాసం కల్గించకుండా ఎందుకని ముసాయిదా బిల్లును పంపించారు?  ఈ విషయం తేలాల్సిందే. నేను ప్రస్తావించిన

అంశాలు రెండు చాలా కీలకమైనవి. ఎందుకంటే ఉదాసీనంగా వాళ్లెవరో చెప్పారు కాబట్టి మా ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే సరిపోదు. "తాంబూలాలిచ్చేశాం, తన్నుకు చావండి" అనే పద్ధతిలో చెప్పడం వల్లే రాష్ట్రంలో సామరస్యత కాకుండా వైషమ్యాలు తలెత్తుతున్నాయి. ఈ కారణంగానే ఈ సభలోని చర్చంతా కూడా ప్రజల్లో మనకు ఎడబాటును పెంచే విధంగా ఉంది. కేవలం కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మనోభావాలను గానీ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రయోజనాలను పరిరక్షించకుండా ఇష్టమొచ్చినట్టు నడుచుకోవడం జరిగింది. ఈ పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి అర్థం కావాలి.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Hon'ble Speaker Sir, I would like to say a few words. I have been hearing many Members speaking on this subject. Everybody has spoken about the formation of Telangana. Many Members have criticized the formation of Telangana and they said about the problems which would be faced after Telangana comes into emergence. I have been hearing the Hon'ble Chief Minister also. He said about keeping the State united. He wants the State to be united and he has opposed the formation of Telangana.

Sir, I do not accept the Hon'ble Chief Minister when he says he wants the State to be united. He has mentioned about the power problems that would be faced by Telangana, about the lift irrigation for Telangana and the problems of employment which would be happening after Telangana comes into emergence and so many other problems about Telangana but, I failed to understand when he wants to be the champion of keeping the State united i.e., Samaykyandhra, why did he not mention the problems that the people of Andhra and Rayalaseema will face if the State is bifurcated? How the power sector of Andhra and Rayalseema will be affected? How the irrigation of Andhra and Rayalaseema will be affected? How the people of Andhra and Rayalaseema will be suffering because of Telangana ? That has not been mentioned. That is very important. I was expecting him to say that. That is why I say that if today this situation had arisen it is totally because of the failure of the Andhra and Rayalaseema leaders for keeping the State united. They have failed to keep the State united. They have failed in their responsibility. I really feel very saddened that nobody is addressing the problems that would be faced by people of Andhra if the State is bifurcated. It needs to be addressed.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

I once again through you would like to request all Andhra and Telangana region leaders to please enlighten the people of the State that what would be the problems if the State is bifurcated. As far as the Telangana leaders are concerned, they are very sure that if Telangana comes into emergence, it would be a prosperous State. Our stand has always been very clear. Now we are discussing that the Bill should be returned. I would like to know what was the House doing all these days?

On the very first day I have come on record in the BAC and I want to come on record here also that if the Bill was incomplete, if this Bill was wrong, this House should have moved the motion before the Bill was Tabled. We could have moved a Resolution saying that we are against it or we are for it but, we never did that and now after discussing for so many days, we wake up now and say that this is wrong, this needs to be returned back.

Once again I request the Hon'ble Speaker on behalf of my party that if there are such legal complications, please call Advocate General or panel of legal expert to decide as to how go about. There is confusion whether we are going to have voting or not, whether there is going to be division or not? All these issues are there. Let us call the Advocate General or panel of legal experts so that all political parties can put across

their questions their doubts and that could be answered and the Hon'ble Speaker can take a decision accordingly.

మ.2.30 dvl/kkr

Needless to say, I certainly appreciate some of the views expressed by the Leader of the Opposition and other Members of this august House. This House consists of elected Members by the people of the State of Andhra Pradesh. It is an absolutely independent body having full powers to debate, discussion and arrive at any conclusion that the House thinks fit to take any such decision. We also must respect the Constitution because we all work under the Constitution. The spirit of the Constitution as rightly pointed out by the Leader of the Opposition, the federal spirit of this country, is what binds us all together. I think we must rise above any partisan approaches that we have, stand by and for the people of the State and live proudly that we are representing the people of the State in this august House.

The Constitution has empowered us with certain functions, roles and responsibilities. Every Member should be aware of these roles and functions and should clearly follow the rules and procedure of this House. I have also made several attempts in BAC and in the House that there is due procedure which normally helps us in such difficult times.

Unfortunately, when it comes to Article 3, we have not had such an occasion where we could frame our own Rules and procedures in the business of the House. On how we can take this process forward, several Hon'ble Members have contributed their views in the BAC and in the House. We all will stand by the collective decisions taken. We certainly will try to express the views of the Legislature in the right way. I do not see why there should be any confusion about that at all.

At the same time, I only urge all of you that this is a country that we all represent as proud citizens. The sovereign will of the State should be expressed in a free manner in this august House and as Members of this great House, all of us should rise above and represent the people of the State in the true fashion. At the same time I also urge all of you to please do not name the Constitutional functionaries, because they are discharging their duties, in any manner which we think is not appropriate. Let us all work towards working in a manner in which the whole country is looking forward to the A.P. State legislature today and all of us must stand by the strength that we have that we are all committed to represent the will of the people.

The House is now adjourned to meet again at 9.00 am on Monday.

(The House then adjourned at 2.34 pm to meet again at 9.00 am on Monday, the 27th day of January, 2014)